**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

اِنَّ اللّٰہَ وَمَلٰٓئِکَتَہٗ
یُصَلُّوۡنَ عَلَی النَّبِیِّ ؕ
یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا
صَلُّوۡا عَلَیۡہِ وَسَلِّمُوۡا تَسۡلِیۡمًا

**అనువాదం:** అల్లాహ్, అతని దేవదూతలు, నిశ్చయముగా సందేశహరుని పై దయానుగ్రహములు పంపుదురు. ఓ విశ్వాసులారా! మీరు కూడ అతనిపై దరూద్ తరచుగా, శాంతి పంపుడు.

**(అల్ అహ్జాబ్: 57).**


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ　نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ　وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: **7**

సంచిక : **27-28**

వార్షిక చందా 575/-రూ॥

**07-14 జులై 2022 క్రీ, శ. 07-14 జుల్ హజ్ 1443 హి,ఖ. 07-14 వఫా 1401 హి, శ.**


**అహ్మదియ్యా వార్తలు**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## సీరతున్నబ్బీ సల్లల్లాహు అలైహి వసల్లం.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని ఆకాంక్షలో మరియు ప్రీతిలో లీనమై, అంకితమై దైవ ఏకత్వ ప్రచారం చేయడం వలన ఎలాంటి సమస్యలు తమకు ఎదురవుతాయి?, అన్యారాధుల చేతులో ఎన్ని ఇబ్బందులను, బాధలను, దు:ఖాలను ఎదుర్కొవలసి వస్తుంది? అని ఏ మాత్రం ఆలోచించలేదు. పైగా ఒత్తిడిలను, కఠినత్వాలను, కష్టాలను సంతోషముగా అనుభవిస్తూ తమ దైవపు ఆదేశాలను ఆచరించేవారు.

### సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఘటనలను చూసినచో ఎంతో స్పష్టముగా, ఎంతో ప్రకాశవంతముగా, ఎంతో ప్రత్యేకముగా తెలియు విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యున్నత స్థాయికి చెందిన ఏకస్వభావుడు, మరియు స్వచ్ఛమైన మనస్థత్వం గలవారని, దేవుని కోసం తమ ప్రాణాలను సైతం అర్పించుటకు సిద్ధముగా ఉన్నారని మరియు మానవ జాతి సహాయ, సహకారంల నుండి పూర్తిగా ముఖము త్రిప్పుకొని కేవలం దేవునిపై నమ్మకాన్ని పెంచుకొనువారని తెలుస్తుంది. వారు దేవుని ఆకాంక్షలో మరియు ప్రీతిలో లీనమై, అంకితమై దైవ ఏకత్వ ప్రచారం చేయడం వలన ఎలాంటి సమస్యలు తమకు ఎదురవుతాయి?, అన్యారాధుల చేతులో ఎన్ని ఇబ్బందులను, బాధలను, దు:ఖాలను ఎదుర్కొవలసి వస్తుంది? అని ఏ మాత్రం ఆలోచించలేదు. పైగా ఒత్తిడిలను, కఠినత్వాలను, కష్టాలను సంతోషముగా అనుభవిస్తూ తమ దైవపు ఆదేశాలను ఆచరించేవారు. ఇందుకు గాను ఉన్నటు వంటి నిబంధనలను, చేయవలసిన హితోపదేశాలను, ప్రసంగాలను అన్నింటిని వారు చేసి చూపారు. ఏ భయపెట్టు వానిని లెక్కచేయలేదు. మేముమరల నిజాన్ని తెల్పుచున్నాము. ప్రవక్తలందరి ఘటనలను చూసినచో ఇలాంటి భయంకర ఘటనలు ఎదురైన కూడ ఒకే దేవునిపై విశ్వాసాన్ని పెంచుకొని అన్యారాధనను, మానవ పూజను నిర్భయముగా అడ్డుకొని, అంతమంది శత్రువులు ఉన్నా కూడ ఇంతటి పటిష్టత, నిలకడ గల ప్రవక్త మరెవరు లేరని నిరూపించారు. కావున కొంతైన న్యాయబద్ధముగా ఆలోచించండి. ఈ పరిస్థితులన్ని ఏ విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అంతరంగిక సత్యతకు నిదర్శనమో చూడండి. ఇదియే గాకుండా ఒక వివేక వంతుడు ఈ పరిస్థితులన్నింటిని గమనించినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు అవతరించిన కాలాన్ని చూసినచో వాస్తవానికి ఈ కాలంలో కూడ ఒక మహాత్ముడు, ఒక వైభవోపేతుడైన సంఘ సంస్కర్త, ఒక దైవ మార్గదర్శకుని అవసరం తప్పకుండా ఉన్నదని అర్థం చేసుకోగలరు. బోధించబడిన విద్య కూడ నిజానికి సత్యమైనది, నేటికి కూడ అవసరమైనది. అవసరాలన్నింటిని పూర్తి చేయగల యోగ్యమైన ఆ బోధనలు అన్నింటికి సమాధానం. కావున ఆ బోధనలే ఎంతగా ప్రభావాన్ని చూపయనగా లక్షలాది ప్రజల మనస్సులను సన్మార్గం వైపు ఆకర్శించాయి. లక్షలాది ప్రజల గుండెల్లో లా ఇలాహా ఇల్లల్లాహు రూపాన్ని పదిలపర్చాయి. ప్రవక్తుత్వ ముఖ్యోద్దేశం అనగా మోక్షం పొందడానికి కావలసిన బోధనలు ఎంతటి అగ్రస్థాయికి చేరుకున్నాయనగా, ఇతర కాలములలో మరే ప్రవక్త ద్వారా కూడ అట్టి అగ్రస్థాయికి ఆ బోధనలు చేరుకోలేదు. కావున ఈ సంఘటనలను చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖచ్చితముగా దేవుని నుండి అవతరించిన స్వచ్ఛమైన మార్గదర్శకుడే అని మనస్సు సాక్షాన్నిస్తుంది. కాని ఎవరైతే అసూయతో, మొండితనంతో, తిరస్కరణ స్వభావంతో వ్యవహరిస్తారో వారు ఒకవేళ దేవున్ని కూడ తిరస్కరించిన కూడ వారికి ఎలాంటి వైద్యం పని చేయదు. ఈ సత్య నిదర్శనాలన్నియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిలో పూర్తి స్థాయిలో ఏకమై ఉన్నాయి. మరొక ప్రవక్తలో ఇలాంటి ఏ ఒక్క నిదర్శనాన్ని తీసుకవచ్చి చూపించినచో మేము కూడ అట్టి నిదర్శనంను గూర్చి తెలుసుకుంటాము.

(బరాహీనే అహ్మదియ్య, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 111).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:-

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిజీవిత చరిత్ర:-**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆరాధనలను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " పవిత్ర ఖుర్‌ఆన్ చదువి చూడండి, ఇతరులను వదలి పెట్టండి, మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పరిపూర్ణ ఆదర్శప్రాయమైన జీవితంనకు ఉదాహరణ ఈ ప్రపంచములో ఎక్కడా లబభించదు. ఇకపై ప్రళయ కాలం వరకు కూడ లభించదు. ఆధికారం లభించిన తరువాత కూడ వారు ఆరాధనలలోనే అధిక సమయమును వెచ్చించడం మనకు కనిపిస్తుంది. వారు పదే పదే తమను గూర్చి " **ఇన్నమా అనా బషరున్ మిసులుకుం"** ( అల్ కహఫ్: 111) అని మాత్రమే తెల్పుకునేవారు. చివరికి కలమయే తోహీద్‌లో కూడ వారి భక్తి స్వీకరణను ఒక భాగముగా చేర్చబడినది. దీనిని స్వీకరించకుండా ఒక ముస్లిం స్వచ్ఛమైన ముస్లింగా పేర్కొనబడదు. అందుకే ఆలోచించుము. మరల ఆలోచించుము. సంపూర్ణ మార్గదర్శకుడి ఆదర్శప్రాయమైన జీవనం మనకు ఏ విధమైన గుణపాఠమును నేర్పుచున్నదో ఆలోచించుము. శిఖర స్థాయికి చేరుకున్న కూడ వారు తమ భక్తిలో ఎలాంటి తగ్గదలను రానివ్వలేదు. అట్టి స్థితిలో మరొకరిలో ఇలాంటి లక్షణాలను అన్వేషించడం వ్యర్థ ప్రాయసమే."

( మల్ఫూజాత్ సంపుటి 1,పుట 117-118, ప్రచురణ 1985)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు అందించిన అవగాహన ఇది. ఒక ముస్లిం ఎప్పుడైతే **అష్ హదు అన్ లాహిలాహా ఇల్లల్లాహు** అని ప్రకటణ చేసినప్పుడు, వెంటనే **వ అష్అదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసులుహూ** అని కూడ తప్పక ప్రకటణ చేసుకోవలసి యుండును. సర్వోన్నత ప్రవక్త దేవుని దాసుడైనప్పుడు, పీరులకు, ఫకీరులకు వారి (స) కన్న అధిక ప్రాముఖ్యతనిస్తూ, వారి సమాధులపై మోకరిల్లే వారి కర్మలు ఏ విధముగా స్వీకరించదుతాయి. వాస్తవానికి ఇది చాలా పెద్ద నేరం, అన్యారాధన అనబడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను విశ్వసించు భాగ్యము మనకు లభించదము కూడ అల్లాహ్ తాలా అనుగ్రహముగానే భావించాలి. వారు (అ) ఏకేశ్వరోపాసం యొక్క ప్రాథమిక విధానమును, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భక్తి వాస్తవికతను మనకు తెలియపర్చుతూ అన్ని రకాల అన్యారాధనల నుండి మనలను పవిత్రులుగా తీర్చిదిద్దిరి".

మరొక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్టితో చూస్తూంటాను, ఈ అరబ్బీ ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు చివరి స్థాయి అంతు చిక్కడంలేదు. మరియు వారి సామర్ధ్యముల ప్రభావంను అంచన వేయడం ఏ మానవునికి సాధ్యము కాదు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించలేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచమునకు తెచ్చి దానిని స్థాపించెను. వారు దేవునిని అనంతస్థాయి వరకు పూజించెను. మరియు మానవ శ్రేయస్సు కొరకు అశేషంగా తమ ప్రాణాలను అడ్డుగా వేసిరి. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరిపైన, పూర్వీకులందరిపైన, చివరులందరిపైన వారికే అధిక ప్రాధాన్యత నిచ్చెను. అంతేగాకా వారి ఆశయాలన్నింటిని వారి జీవితంలోనే పూర్తిగావించెను."

( హఖీ ఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ 22, పుట 118-119)

ఏకేశ్వర వాదమునకు శిఖర స్థాయి, ఆరాధనలలో ఉన్నత ప్రామాణికమును పాటించినప్పుడే లభించును. మన ప్రియతమ నాయకుడు అందుకు కూడ ఉదాహరణగా నిలిచిరి. అందుకే అల్లాహ్ తాలా వారి ఉదాహరణకు ఈ విధముగా సాక్ష్యమునిచ్చెను. **అల్లజి యరాక హీన తఖూమూ వతఖల్లుబుక ఫి స్సాజిదీన్** ( అష్షు రా, 219-220) అనగా నీవు నిలబడి నప్పుడు, నీవు సాష్టాంగము చేయునప్పుడు నీలో గల ఆవేదన కనిపించుచున్నది. అందుకే అల్లాహ్ ఈ విధముగా ప్రకటించెను. ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ! సాష్టాంగము చేయు వారందరిలో నీ కన్న అధికముగా సాష్టాంగ స్థితిలో ఆవేదనను వ్యక్త పర్చువారు ఎవ్వరు లేకుండిరి. నీవు ఏకేశ్వరత్వంను స్థాపించుటలో ఎంతటి స్వచ్ఛమైన సమాజంను తయారు చేసినావనగా వారు దైవారాధనలో నిమగ్నమవడం కోసం ఎదురు చూస్తుండేవారు. వారి రాత్రులు కూడ ఆరాధనలలోనే గడిచిపోయేవి.

**విషయ సూచిక**


| | |
|---|---|
| సంపాదకీయం | 2 |
| పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లు | 3 |
| ఉపదేశములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం | 4 |
| హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ జుమా ప్రసంగం. | 5 |
| దేశ పాలకుల కొరకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఆదర్శమూర్తులు. | 11 |
| సహాబాల జీవిత చరిత్ర రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్:- "ఆరంభకాలపు సహాబ హజ్రత్ ఇమాం హసన్ రజియల్లాహు అన్‌హు మరియు నేటి కాలానికి చెందిన ఖమరుల్ అన్బియా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గార్ల" ఆధారముగా | 16 |
| ఆర్థిక త్యాగాల ప్రాధాన్యత:- ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారి అనుచరుల జీవిత చరిత్ర ఆధారముగా | 21 |


కాని వారి ఆరాధనలు, సాష్టాంగములు అన్ని నీ ఆరాధనలను, సాష్టాంగములను పోలినట్లు ఉండుటకు చేయు ప్రయత్నములు మాత్రమే. మనకు ఎక్కడైతే ఏకేశ్వరత్వపు స్థాపనగూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాష్టాంగములో ఆవేదన కల్గునో, అక్కడే వారు (స) తమను అనుసరించే వారిని కూడ వారి హృదయంలో గల అన్యారాధనలతో కూడిన ఆలోచనలను దూరం చేసి స్వచ్ఛమైన మనస్సుతో కేవలం అల్లాహ్ ముందే మోకరిల్లి, ఆరాధనలు చేయువారిగా తీర్చి దిద్దాలనే తపన కూడ మనకు వారి(స) లో కనిపిస్తుంది. ఒక సందర్భములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిట్లు తెల్పిరి: ప్రతి ప్రవక్తకు ఒక ఆకాంక్ష ఉ ంటుంది. కాని రాత్రి వేళలో సల్పు ఆరాధనయే నా ఆంకాక్ష.

(కన్‌జులూల్ ఆమాల్ 7, పుట 223, హదీస్ 21398, ప్రచురణ 2004)

ఒక అనుచరుడు ఈ విధముగా ఉల్లేఖించెను. ఒకసారి హుజూర్ (స) నమాజ్ సల్పుచుండిరి, వారి తీవ్రమైన భక్తితో కూడిన ఆరాధన వలన వారి చాతిలో నుండి విసురురాయి తిరిగినట్లుగా శబ్దం రావడం ప్రారంభించెను.

(సునన్ అబి దావూద్, కితాబు రుకూ, హదీస్ 904)

మరొక హదీసులో కుండలలో మాంసము ఉడుకుతున్న సమయంలో వచ్చు శబ్దం వలే వచ్చినట్లుగా గలదు.

(సునన్ నిసాయీ, హదీస్ 1214)

హజ్రత్ ఉమ్మే సల్మా (ర) ఇట్లు తెల్పిరి: "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత సమయం నిద్రకు ఉపక్రమించేవారు, మరి కొంత సమయం నమాజ్ సల్పుటకు కేటాయించేవారు. మరల నిద్రించే వారు, మరల నమాజ్ సల్పేవారు. మొత్తానికి ఉదయం వరకు ఈ విధముగానే చేసేవారు."

(సునన్ నిసాయీ, హదీస్ సంఖ్య 1628)

హజ్రత్ ఆయిషా (ర) ఇట్లు తెల్పిరి: " అనారోగ్యము లేదా మరే కారణం చేతనైన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తహజ్జుద్ నమాజ్ సల్పనిచో ఉదయం వేళలో వారు (స) 12 రకాతుల నమాజ్ సల్పేవారు."

(సునన్ నిసాయీ, హదీస్ సంఖ్య 1789)

తనను అనుసరించేవారు కూడ ఈ విధముగానే ఆరాధనలు చేయాలని, వాటి హక్కులను సక్రమముగా నెరవేర్చాలనే ఆకాంక్ష ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి ఉండేది.

హజ్రత్ ఆయిషా (ర) ఇట్లు తెల్పిరి: " రాత్రి వేళలో నమాజును వీడకుము, ఎందుకనగా హుజూర్ (స) రాత్రి వేళ నమాజ్‌ను వదిలి పెట్టేవారు కాదు. ఒకవేళ వారు అనారోగ్యమునకు గురి అయినచో కూర్చొని నమాజ్ సల్పేవారు, "

( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 8, పుట 222-223)

ఇప్పుడు నేను చదివి వినిపించిన ఉల్లేఖనం అనగా ఒకవేళ తహజ్జుద్ తప్పిపోయినచో ఉదయం పూట 12 రకాతుల నమాజ్ సల్పేవారు అనే సందర్భము ఎప్పుడో ఒకసారి జరిగి ఉండవచ్చు. (24వ పేజిలో చదవండి)

**అల్లాహ్, అతని దేవదూతలు నిశ్చయముగా సందేశహరుని పై దయానుగ్రహములను పంపుదురు. ఓ విశ్వాసులారా! మీరుకూడ అతనిపై దరూద్, శాంతిని తరుచుగా పంపుడు.**

اِنَّ اللّٰهَ وَمَلٰٓئِكَتَهٗ يُصَلُّوْنَ عَلَى النَّبِيِّ ؕ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا صَلُّوْا عَلَيْهِ وَسَلِّمُوْا تَسْلِيْمًا

అనువాదం: అల్లాహ్, అతని దేవదూతలు నిశ్చయముగా సందేశహరుని పై దయానుగ్రహములను పంపుదురు. ఓ విశ్వాసులారా! మీరుకూడ అతనిపై దరూద్, శాంతిని తరుచుగా పంపుడు. (అల్ అహ్జాబ్: 57)

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఈ సూక్తిని గూర్చి ఇట్లు వివరించారు: రసూలే అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం కర్మల గూర్చి అల్లాహ్ వాటి ప్రశంసలగాని, గుణముల గాని పరిమితిని నిర్ణయించుటకు ప్రత్యేక పదమేదియును పలుకలేదు. అనగా వారి కర్మలటు వంటివి. పదములు లేక కాదు స్వయముగా వాడలేదు. అనగా వారి సత్కర్మల ప్రశంసలు హద్దు దాటినవి. ఈ విధమైన సూక్తి మరే సందేశహరుని కొరకు వాడలేదు. వారి ఆత్మలో సత్యము, నమ్మకముండెను. అందులకే వారి కర్మలు అల్లాహ్ దృష్టిలో ఇంత స్పష్టమైన నందులకే అల్లాహ్ సదా కొరకు ఇట్లు ఆదేశించెను. ఇక ముందు కృతజ్ఞత తెలుపుటకు మానవులు దరూద్ పంపవలెను. (మల్ఫూజాత్ సంపుటి 1,పుట 32, ప్రచురణ ఖాదియాన్ 2018)

وَمَآ اَرْسَلْنٰكَ اِلَّا رَحْمَةً لِّلْعٰلَمِيْنَ ۝

అనువాదం: మేము నిన్ను ప్రపంచం మొత్తానికి దయాసాగరునిగా పంపితిమి (అన్బియా: 108)

وَمَآ اَرْسَلْنٰكَ اِلَّا كَآفَّةً لِّلنَّاسِ بَشِيْرًا وَّنَذِيْرًا وَّلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ۝

అనువాదం: మేము నిన్ను కేవలము సర్వమానవులకు శుభవార్తను అందిచు వానిగా, భయపెట్టువానిగా మాత్రమే చేసి పంపితిమి. కాని పలువురు ఎరుగరు. (సబా: 29)

اَللّٰهُ نُوْرُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ مَثَلُ نُوْرِهٖ كَمِشْكٰوةٍ فِيْهَا مِصْبَاحٌ ؕ اَلْمِصْبَاحُ فِيْ زُجَاجَةٍ ؕ اَلزُّجَاجَةُ كَاَنَّهَا كَوْكَبٌ دُرِّيٌّ يُّوْقَدُ مِنْ شَجَرَةٍ مُّبٰرَكَةٍ زَيْتُوْنَةٍ لَّا شَرْقِيَّةٍ وَّلَا غَرْبِيَّةٍ ۙ يَّكَادُ زَيْتُهَا يُضِيْٓءُ وَلَوْ لَمْ تَمْسَسْهُ نَارٌ ؕ نُوْرٌ عَلٰى نُوْرٍ ؕ يَهْدِى اللّٰهُ لِنُوْرِهٖ مَنْ يَّشَآءُ ؕ وَيَضْرِبُ اللّٰهُ الْاَمْثَالَ لِلنَّاسِ ؕ وَاللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ۝ (نور : 36)

అనువాదం: అల్లాహ్ భూమ్యాకాశములకు జ్యోతి, అతని జ్యోతి ఒక గూటిని పోలియున్నది. దానిలో ఒక దీపము. ఆ దీపము గ్లాజు గ్లోబులో నున్నది. ఆ గాజు గ్లోబు ఒక ప్రకాశించు నక్షత్రము వలే ఉన్నది. అది (దీపము) శుభములు గల జైతూన్ వృక్షముతో వెలుగించబడినది. అది తూర్పునకు గాని, పశ్చిమమునకు గాని సంబంధించినది కాదు. దాని నూనే అగ్ని జ్వాల దానికి తాకనిదే స్వయముగా ప్రకాశించుటకు సిద్ధముగా ఉన్నది. ఈ జ్యోతి పలు జ్యోతులకు మిశ్రమము. తమ జ్యోతి వైపునకు అల్లాహ్ కోరిన వానికి మార్గదర్శనము చూపును. లోకుల కొరకు అల్లాహ్ ఉదాహరణములను వివరించును. అల్లాహ్ సర్వము శాశ్వతముగా ఎరుగువాడు. (అన్నూర్:36)

ఈ ఉపమానంలో జైతూన్ నూనె చర్చించదగినది. జైతూన్ నూనెను కాల్చినచో వెలుతురు పుట్టును. కాని పొగరాదు. లా షర్కియ్యతిన్ వలా ఘర్బియ్యతిన్ యొక్క తాత్పర్యమేమనగా, అల్లాహ్ జ్యోతి తూర్పునకు గాని, పశ్చిమమునకు గాని ప్రత్యేకించి ఉండదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఈ ఉపమానం వలే తూర్పు, పశ్చిమముల రెండింటికి ఏకైక ప్రవక్తగా ఉన్నారు. వారి ద్వారనే ఈ జ్యోతి సహాబాలకు కూడ ప్రసాదించబడినది. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ జ్యోతిని కేవలము తమ వరకు పరిమితము చేసుకోకుండా అందరికి అందించారు. కనుక తరువాత సూక్తిలో ఈ జ్యోతి సహాబా గృహములలో కూడ ప్రకాశించినదను చర్చగలదు.

నక్షత్రముల కాంతి దూరదూరము నుండి కనిపించును. అందు కొరకే వాటి ఉపమానము వాడబడినది. ఇదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, సహాబాల కాంతి కూడ దూరదూరము నుండి కనబడును.

మిష్కాత్ అనగా దీపము పెట్టు భద్రత గల గూడు. ఈ దీపము వెలుతురు అద్దములో నుండి ప్రతిబింబించి గూడునే గాకుండా బయటకూడ పడును. దీపము చుట్టూ ఉన్న అద్దపు ఉద్దేశములు రెండు. మొదటిది. అద్దమున్నచో దీపము నుండి బయటికి పొగ వెళ్ళదు. రెండవది: వెలుతురు దేదీప్యమానముగా బయటికి వెళ్ళి వ్యాపించును.

హజ్రత్ హసన్ బిన్ అలీ రజియల్లాహ్ తాలా అనుహుమా ఇలా ఉల్లేఖించిరి: నేను మా మామ హింద్ బిన్ అబీ హాలను ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లంను రూపురేఖలను గూర్చి తెలుపమని కోరినాను. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రూపు రేఖలను వర్ణించుటలో చాలా నేర్పు గలవారు. అందుకే నేను ఆ వర్ణనను గుర్తుంచుకొనుటకు వారిని తెలుపమని కోరినాను. కావున హింద్ ఇలా వర్ణించసాగిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా ప్రభావశీలురు, గాంభీరమైన రూపు రేఖలను కల్గి ఉండేవారు. వారి శుభప్రదమైన ముఖము నిండు చంద్రుని వలే వెలుగొందేది. సరిపడునంత ఎత్తు కల్గి ఉండేవారు. అనగా చిన్నగా గాకుండా మరియు మిక్కిలి పొడువుగా గాకుండా మధ్యాంతర ఎత్తులో ఉండేవారు. తల పెద్దదిగా, వెంట్రుకలు మందముగా, పొడువుగా చెవులకు తాకునట్లుగా, పాపడకు తీయుటకు అనుకూలముగా ఉండేవి. తెజస్సును వెదజల్లునట్టి తెలుపు రంగులో ఉండేవారు. విశాలమైన నుదటిని కల్గి ఉండేవారు. కనుబొమ్మలు సన్నగా, దిట్టముగా వేరు వేరుగా ఉండేవి. ఆ రెండింటి మధ్యలో తెలుపుదనం కూడ కనిపించేది. కోపంలో చాలా స్పష్టముగా కనిపించేది. ముక్కు సన్నగా దూరము నుండి చూచువారికి పైకి లేచినట్లుగా దానిపై నుండి వెలుగులు విరజిల్లు చున్నట్లుగా కనిపిస్తుంది. చాతిపై గల వెంట్రుకలు దిట్టముగా ఉండేవి. చెంపలు మృదువుగా, సమాంతరముగా ఉండేవి. దవడలు వెడల్పుగా, దంతాలు పదునైనవిగా, తళతళలాడునట్లుగా, కను రెప్పలు సన్నగా ఉండేవి. మెడ నిటారుగా, చంద్రుని వలే స్వచ్ఛముగా, దానిపై ఎరుపుదనం మిరుమిట్లు గొల్పేది. సుందరమైన సృష్టి, శరీరం కొద్దిగా మందముగా, అనువుగా ఉండేది. చాతి, ఉదరం (పొట్ట) రెండు సమానంగా ఉండేవి. చాతి విశాలముగా, వెడల్పుగా ఉండేది. అవయములు నిండుగా, పటిష్టముగా ఉండేవి. చర్మము తళతళలాడుచు, మృదువుగా ఉండేది. చాతి నుండి బొడ్డు వరకు కేవలం ఒక సన్నని వెంట్రుకుల ధార తప్ప వారి చాతిపై గాని, వారి ఉదరంపై గాని ఎలాంటి వెంట్రుకలు ఉండేవి కాదు. మోచేయి నుండి భుజాల వరకు అక్కడక్కడ వెంట్రుకలు ఉండేవి. అరచేతులు వెడల్పుగా, మోచేతులు పొడువుగా మాంసంతో నిండి ఉండేవి. వ్రేల్లు పొడువుగా మందముగా ఉండేవి. కాళ్ళ క్రింది భాగం నిండుగా ఉండేది. పాదములు సుతిమెత్తగా, జాలువారుగా ఉండేవి. అడుగు తీసి అడుగు వేసినప్పుడు పూర్తిగా ఎత్తేవారు. పద్ధతిగా నడిచేవారు. ఎత్తునుండి క్రింది దిగుతున్నట్లుగా వడివడిగా నడిచేవారు. ఎవరినైన చూడదలచినచో వారి పూర్తిగా ముఖమును త్రిప్పేవారు. చూపును ఎల్లప్పుడు క్రిందికే మరల్చేవారు. ఆకాశం కన్న అధికముగా నేలపైనే వారి చూపు అధికముగా పడేది. వారు (స) ఎల్లప్పుడు క్రింది చూపుతోనే చూసేవారు. తమ అనుచరుల వెనుకాల నడుచేవారు. వారిని గూర్చి ప్రత్యేక శ్రద్ధ కనబర్చేవారు. కనిపించిన వారందరికి వారికన్న ముందే సలాంలు తెల్పేవారు. (షమాఇల్ తిర్మిజీ బాబ్ ఫి ఖుల్కి రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం)

హజ్రత్ హసన్ బిన్ అలీ రజియల్లాహ్ తాలా అనుహుమా ఇలా ఉల్లేఖించిరి: నేను మా మామ హింద్ బిన్ అబీ హాలను ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లంను సంభాషించు విధానంను గూర్చి తెలుపమని కోరినాను. అందుకు వారు ఇలా తెల్పిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు ఏదో ఒక తీవ్రమైన ఆలోచనలో ఉండేవారు. వారి తీవ్రమైన ఆలోచనల వలన వారు ప్రశాంతముగా కనిపించేవారు కాదు. వారు (స) అధికముగా మౌనంగానే ఉండేవారు. అనవసరముగా ఎలాంటి సంభాషణలు చేసేవారు కాదు. ఏదేని విషయమును గూర్చి మాట్లాడినచో పూర్తిగా వివరించి మాట్లాడేవారు. వారు సంక్షిప్తముగా మాట్లాడినను పూర్తి భావంతో, అర్థవంతముగా, ఎలాంటి అనవసరపు పదాలను ఉపయోగించకుండా మాట్లాడేవారు. అయినా కూడా ఆ సంభాషణలలో ఎలాంటి లోటుగాని, సంశయం గాని గోచరించేది కాదు. ఎవరిని కూడ అవమానించేవారు కాని, హేళన చేసేవారు కాని కాదు. చిన్న చిన్న అనుగ్రహాలకు కూడ పదే పదే కృతజ్ఞతలు తెలుపేవారు. కృతజ్ఞతభావం అధికముగా కనిపించేది. ఏ వస్తువును కూడ వృధా అని భావించేవారు కాదు. అధిక ప్రశంసలను ఇష్టపడేవారు కాదు. ఆహార పదార్థాలలో రుచికరమైనవి గాని చెదురకమైనవి గాని వచ్చినచో రుచికరమైనవాటిని అతిగా పొగిడేవారు కాదు, (10వ పేజీలో చదువుము)

ప్రవక్తలందరిలో సంపూర్ణ బోధనలను నేర్పువారు, అత్యంత పావనమైన వారు, ఎంతో వివేకవంతమైన పాఠాలు నేర్పేవారు, తమ జీవిన విధానం ద్వారా సంపూర్ణ మానవుని ఉన్నత స్థానమును ఉదాహరణగా చూపిన వారు కేవలం మన ప్రియతమ నాయకుడు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే.

భూమండలంపై జీవించు ఓ ప్రజలారా! తూర్పు మరియు పశ్చిమ దేశాలలో నివసించున్న ప్రాణులరా! పూర్తి శక్తి సామర్థ్యలతో నేను మిమ్ములను ఇటువైపు ఆహ్వానించుతున్నాను. నేడు భూమండలంపై స్వచ్ఛమైన ధర్మము కేవలం ఇస్లాం ఒక్కటే. మరియు శక్తివంతుడైనా దేవుడు కూడ కేవలం ఖుర్‌ఆన్ తెల్పిన వాడే. శాశ్వత ఆధ్యాత్మిక జీవనం గల ప్రవక్త, వైభవోపేతమైన, పవిత్రమైన సింహాసనంపై అధిష్టించే ప్రవక్త కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే. వారి ఆధ్యాత్మిక జీవితమునకు, వారి పావనమైన ప్రతాపంనకు మనకు లభించిన ఆధారమేమనగా, వారి అనుసరించడం వలన, వారిని అభిమానించడం వలన, మనము దైవదూతలు మరియు దేవుని సంభాషణలతో కూడిన దైవ చిహ్నాముల బహుమానంను పొందగల్గుచున్నాము.

( తర్యాకు ఖులూబ్, రూహానీ ఖజాయిన్ 15, పుట 11)

నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్టితో చూస్తూంటాను, ఈ అరబ్బీ ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు చివరి స్థాయి అంతు చిక్కడంలేదు. మరియు వారి సామర్థ్యముల ప్రభావంను అంచన వేయడం ఏ మానవునికి సాధ్యము కాదు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించలేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచమునకు తెచ్చి దానిని స్థాపించెను. వారు దేవునిని అనంతస్థాయి వరకు పూజించెను. మరియు మానవ శ్రేయస్సు కొరకు అశేషంగా తమ ప్రాణాలను అడ్డుగా వేసిరి. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరిపైన, పూర్వీకులందరిపైన, చివరులందరిపైన వారికే అధిక ప్రాధాన్యత నిచ్చెను. అంతేగాకా వారి ఆశయాలన్నింటిని వారి జీవితంలోనే పూర్తిగావించెను. అనుగ్రహాములన్నింటికి వారు ఒక్కరే మూలాధారము, వారి ఘనతను స్వీకరించకుండానే ఏవరైన ఏదైన ఘనతను గూర్చి వాగ్దానం చేసినచో అట్టి వ్యక్తి మానవుడు కాకుండ షైతాన్ సంతానమగును. ఎందుకనగా అన్ని రకాల ఘనతలు వారికి మాత్రమే ప్రత్యేకించబడినాయి. మరియు అన్ని రకాల వివేకముల సంపధంతయు వారికే సమర్పించ బడినది. వారి నుండి ఆ సంపధను పొందనివారు సదా దురదృష్టవంతులు, వారి ఎదుట మనము ఎంతటి వారము, వారి స్థాయి ముందు మన స్థాయి ఎంతటిది. ఆ ప్రవక్త నుండే మనము స్వచ్ఛమైన దైవారాధనను పొందినామని ఒకవేళ అంగీకరించనిచో మనము ఆ అదృష్ణమును తిరస్కరించినవారము అగుదుము. అంతర్యామి అయిన పరమాత్ముని ఆనవాళ్ళను కూడ మనము ఈ సందేశహరుని ద్వారానే, వారి తెజస్సు ద్వారానే తెలుసుకొంటిమి. మరియు దేవుని సంభాషణలను, సత్యస్వప్నాలను వేటిద్వార మనకు అతని రూపం కనిపించునో వాటిని కూడ మనము ఈ పూజ్యునీయులైన ప్రవక్త ద్వారనే పొందినాము. ఆ విశిష్టమార్గదర్శకుడి వెలుగులు సూర్యకిరణాల వలే మనపై విరజిమ్మును. ఆ వెలుగులకు భిన్నముగా నిలిచి ఉన్నంత వరకు మనము కూడ ప్రకాశించగలము.

(హఖీ ఖతుల్ వహీ, రూహానీ ఖజాయిన్, సంపుటి 22, పుట 118)

"అల్లాహ్ ఆజ్ఞలు, వివేకములు రెండు రకాలలో గలవు. కొన్ని శాశ్వతమైనవి, అవి సదా వుండును. కొన్ని సాధారణ, కొంత కాలము వరకు అవతరించును. వాస్తవానికి వీటిలో కొంత స్థిరత్వ స్వభావము వుండును. కనుక అవి అవతరించవలసిన అవసరముండును. ఉదాహరణకు ప్రయాణములో ప్రార్థన. ఉపవాసము గురించి ఆదేశములు. స్త్రీ బయటికి వెళ్ళినప్పుడు ముసుగు ధరించి వెళ్ళును. కాని ఇంట్లో ముసుగు ధరించి తిరగవలసిన అవసరముండదు. ఇదే విధముగా బైబిల్ పాత, క్రొత్త నిబంధన ఆదేశములు పరిమిత కాలమునకు, ఆ కాలపు అవసరాలకు చెందినవి. ఆహజ్రత్ సల్లం పరిచయం చేసిన గ్రంథము శాశ్వత, సదా కాలమునకు చెందిన శాసనము. అందుకే ఇందులో ప్రస్తావించబడిన విషయములు సంపూర్ణ, పరిపూర్ణమైనవి. పవిత్ర ఖుర్‌ఆన్ శాశ్వత చట్టము. శాశ్వతమైన సదా చట్టములు కానందున పవిత్ర ఖుర్‌ఆన్ రాకున్నను బైబిల్ పాత, క్రొత్త నిబంధన రద్దు చేయబడేవి."

(అల్ హకమ్ 30 ఏప్రిల్ 1903)

అల్లాహ్ తాలా ఎవరినైన ప్రేమించ దలుచుకున్నచో అందుకు ఆ వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించాలని ఒక నిబంధనను ఏర్పాటు చేశాడు. కావున నా అనుభవం తెల్పునదేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిష్కల్మశమైన హృదయంతో అనుసరించుతూ, వారిని అభిమానించినచో ఫలితముగా అట్టి మానవుడు దేవుని ప్రీతిపాత్రులకు అర్హుడగును. అంతేగాకా వారి హృదయాలలో దైవభక్తిని తానే స్వయముగా పుట్టించును. అప్పుడు ఆ వ్యక్తి కోరికలన్నింటి వదులుకోని దేవుని సన్నిధిలో మోకరిల్లును. ఈ విధముగా అతని ప్రేమ, అభిమానాలు కేవలం దేవునికే పరిమితమవుతాయి. అప్పుడు దేవుని ప్రీతి కిరణం అతని హృదయంపై పడుతుంది. ఆ కిరణం ప్రేమాభిమానాలకు కావలసిన పూర్తి స్థాయి శక్తి, సామర్థ్యలతో తన వైపు ఆకర్శించుకొంటుంది. అప్పుడు అతడు తన మనోవాంచలపై ఆధిక్యమును సాధించును. అతని సహాయ, సహకారముల కోసం అల్లాహ్ తాలా అన్ని కోణాల నుండి దైవ మహాత్యములను చిహ్నాలుగా బహిర్గతమొనర్చును. (హఖీ ఖతుల్ వహీ, పుట 66)

ఈ ప్రపంచములో మానవ జాతికి మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్‌ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు. ఆదమ్ సంతానమంతటికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరే ప్రవక్త, ఏ సిఫారిస్సు చేయువాడు లేడు. కావున నీవు ఆ గౌరవ నీయుడైన, ప్రఖ్యాతిగాంచిన ప్రవక్తతో స్వచ్ఛమైన ప్రేమాభిమానాలను కల్గి యుండుము. అతనిపై మరేవరికి ప్రాముఖ్యత నివ్వకుము. ఫలితముగా ఆకాశముపై మోక్షపరుడిగా వ్రాయబడుదువు. మోక్షమునది మరణించిన తరువాత లభించునది కాదని గుర్తుంచుకొనుము. స్వచ్ఛమైన మోక్షం ఈ ప్రపంచములోనే తన వెలుగును ప్రదర్శించును. మోక్షపరుడు ఎవరు?. దేవుడు ఉన్నాడని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని మరియు మానవుల మధ్య మధ్యవర్తి, సిఫారిస్సు చేయువాడని, అంతేగాకా ఆకాశం క్రింద వారికి సమానులైన మరే ప్రవక్త లేదని, పవిత్ర ఖుర్‌ఆన్‌కు ప్రతీకగా నిలుచు మరే గ్రంథము ఈ నేలపై లేదని విశ్వసించువాడు. ఎవరిని కూడ శాశ్వతముగా అల్లాహ్ తాల సజీవముగా ఉండాలని కోరుకోలేదు. కాని ఈ గౌరవ ప్రధమైన ప్రవక్తను శాశ్వతముగా సజీవముగా ఉంచాలని కోరుకున్నాడు.

**( కిస్తియే నూహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 19, పుట 13-14)**

ధర్మములన్నింటిలో ఇస్లాం ధర్మమే సత్యమైనదని నాకు తెలుపడం జరిగినది. అన్ని మార్గదర్శకాలలో కేవలం పవిత్ర ఖుర్‌ఆన్ చూపు మార్గదర్శకమే శ్రేష్టమైనదని, ఉత్తమమైనదని మానవ కల్పితాల నుండి పవిత్రముగా యున్నదని నాకు తెలియజేయడం జరిగినది. ప్రవక్తలందరిలో సంపూర్ణ బోధనలను నేర్పువారు, అత్యంత పావనమైన వారు, ఎంతో వివేకవంతమైన పాఠాలు నేర్పేవారు, తమ జీవిన విధానం ద్వారా సంపూర్ణ మానవుని ఉన్నత స్థానమును ఉదాహరణగా చూపిన వారు కేవలం మన ప్రియతమ నాయకుడు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే. ( అర్బయీన్, భాగం 1, పుట 7-8)

అల్లాహ్ తాలా ఎవరినైన ప్రేమించ దలుచుకున్నచో అందుకు ఆ వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించాలని ఒక నిబంధనను ఏర్పాటు చేశాడు. కావున నా అనుభవం తెల్పునదేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిష్కల్మశమైన హృదయంతో అనుసరించుతూ, వారిని అభిమానించినచో ఫలితముగా అట్టి మానవుడు దేవుని ప్రీతిపాత్రులకు అర్హుడగును. అంతేగాకా వారి హృదయాలలో దైవభక్తిని తానే స్వయముగా పుట్టించును. అప్పుడు ఆ వ్యక్తి కోరికలన్నింటి వదులుకోని దేవుని సన్నిధిలో మోకరిల్లును. ఈ విధముగా అతని ప్రేమ, అభిమానాలు కేవలం దేవునికే పరిమితమవుతాయి. అప్పుడు దేవుని ప్రీతి కిరణం అతని హృదయంపై పడుతుంది. ఆ కిరణం ప్రేమాభిమానాలకు కావలసిన పూర్తి స్థాయి శక్తి, సామర్థ్యలతో తన వైపు ఆకర్శించుకొంటుంది. అప్పుడు అతడు తన మనోవాంచలపై ఆధిక్యమును సాధించును. అతని సహాయ, సహకారముల కోసం అల్లాహ్ తాలా అన్ని కోణాల నుండి దైవ మహాత్యములను చిహ్నాలుగా బహిర్గతమొనర్చును. (హఖీ ఖతుల్ వహీ, పుట 66)

# జుమా ప్రసంగము

**సహబాలు (రజి) ఈ యుద్ధంలో మరెక్కడ కనిపించని విధముగా ఎంతో సహనానికి, స్థిరత్వానికి ఉదాహరణను ప్రదర్శించారు. నిరంతరం శత్రువుల వైపు దూసుకేళ్తూనే ఉన్నారు. ఫలితముగా అల్లాహ్ తాలా చివరికి శత్రువులపై విజయాన్ని ప్రసాదించాడు. అవిశ్వాసులు వెన్ను చూపి పారిపోయారు.**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన ఖలీఫాయే రాషీద్ సిద్దీఖే అక్బర్ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు గారి ప్రావీణ్యతలు మరియు ఘనవిజయాల ప్రస్తావన.**

**యమామ యుద్ధంను గూర్చిన పరిస్థితులు మరియు యుద్ధ ఘటనల పూర్తి వివరాల ప్రస్తావన.**

**ముసైల్మా కజ్జాబ్ అంతమైన విధానం మరియు ఘట్టాలు.**

**వ్యతిరేక పరిస్థితుల కారణంగా పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్ మరియు ఇతన దీవులలో ఉన్నటు వంటి అహ్మదీయుల క్షేమము కోసం దుఆల ప్రస్తావన.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 03 జూన్ 2022, (03 ఎహ్సాన్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన వెంటనే దాంబికులు మరియు వ్యతిరేకులతో జరిగిన యుద్ధాలను గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ పరంపరలోనే హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ముసైల్మా కజ్జాబ్‌తో చేసిన యుద్ధంను వివరించడం జరుగుతుంది. ఆ సమయంలో ముసల్మానులు కొన్ని సైన్యాలుగా ఏర్పడినారు. వారిలో పతాకంను చేతపట్టిన ధైర్యవంతులను గూర్చి కూడ తెలియజేయడం జరిగింది. ముందుగా తెల్పినట్లుగా అన్సార్‌ల పతాకమును హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ రజికు అప్పగించబడింది. అదే విధముగా ముహాజిర్ల పతాకము హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ రజికు అప్పగించబడింది. హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ రజి ప్రజలతో ఇలా అన్నారు: ఓ ప్రజలారా! పటిష్టముగా పోరాడుము. శత్రువులపై విరుచకపడుము. ముందుకు సాగిపొమ్ము. మరల ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! అల్లాహ్ వారికి అపజయాన్ని చేకూర్చనంత వరకు , మరియు నేను అల్లాహ్ సన్నిధికి చేరుటకు సిద్ధము కానంత వరకు నేను మీతో మాట్లాడను. అప్పుడు నేను ఆధారాలతో మాట్లాడుతాను. ఆ తరువాత వారు రజి అమరులైనారు. (అల్ బిదాయత్ వ న్నిహాయత్, సంపుటి 3, భాగం 6, పుట 320, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)

హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహ్ అన్హును గూర్చి ఈ విధముగా కూడ తెల్పడం జరుగుతుంది. వీరు రజి హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి సవితి తల్లి కుమారుడు. ఆరంభకాలంలోనే ఇస్లాంను స్వీకరించారు. కావున ప్రారంభకాలపు ముసల్మానుడు. బదర్ మరియు తరువాత జరిగిన యుద్ధాలలో కూడ పాల్గొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసి వచ్చిన తరువాత హుజూర్ (స) వీరికి మరియు మఅన్ బిన్ అద్ది అన్సారీ రజియల్లాహ్ తాలా అన్హుల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. ఇరువురు యమామ యుద్ధంలోనే అమరులైనారు. యమామ యుద్ధంలలో హజ్రత్ ఖాలిద్ రజి సైన్యాన్ని క్రమబద్ధీకరిస్తున్నప్పుడు ఒక భాగపు సైన్యానికి హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ రజిను సేనాధిపతిగా నియమించారు. అదే విధముగా ఆ యుద్ధంలో ముహాజిర్ల పతాకంను వారు రజిహజ్రత్ జైద్ రజి చేతికే అప్పగించారు. వారు రజి పతాకంను తీసుకొని ముందుకు వెళ్ళుచున్నారు. ఎంతో విరోచితముగా పోరాటం సాగించారు. ఆ క్రమంలోనే వారు అమరులైనారు. వారి చేతిలో ఉన్న పాతకం క్రింద పడి పోసాగింది. వెంటనే సాలం మౌలా అబీ హుజైఫా రజియల్లాహ్ తాలా అన్హుమా ఆ పతాకంను చేతపట్టుకున్నారు. ఈ యుద్ధంలో హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహ్ అన్హు ముసైల్మా కజ్జాబ్ యొక్క కుడి భుజం లాంటి సహాయకుడిని, మరియు ఒక పరాక్రమవంతుడైన గుర్రపు స్వారి సైనికుడైన రజ్జాల్ బిన్ ఉన్ఫువాను హత్య చేశారు. కాని వారి రజి అమరుడిని చేసిన శత్రువు పేరు అబూ మరియం హన్ఫీగా పేర్కొనబడింది. ఆ తరువాత అతడు ఇస్లాంను కూడ స్వీకరించాడు. ఒకసారి హజ్రత్ ఉమర్ రజి అతనితో నీవు నా సోదరుడిని హత్య చేశావు కదా! అని అడుగగా అందుకు అతడు ఓ అమీరుల్ మోమినీన్! అల్లాహ్ తాలా నా చేతుల మీదుగా జైద్ రజియల్లాహ్ అన్హు కు గారికి ఉన్నతిని అనుగ్రహించాడు. అదే విధముగా వారి చేతిలో నన్ను అవమాన పర్చలేదు. అనగా వారు అమరులైనారు. ఒకవేళ నేను వారి చేతిలో ఆ సమయంలో హత్య చేయబడినచో నేను నీచమైన మరణాన్ని పొందేవాడిని. ఇప్పుడు నాకు ఇస్లాంను స్వీకరించు భాగ్యాన్ని ప్రసాదించాడు.

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి కుమారుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ కూడ రజికు యమామ యుద్ధంలో పాల్గొన్నారు. వారు ఆ యుద్ధం నుండి మదీనాకు తిరిగి వచ్చినప్పుడు హజ్రత్ ఉమర్ రజి తన అమరుడైన సోదరుని దు:ఖంలోనీ పిన్నానా జైద్ అమరుడైన తరువాత నీవు ఎందుకు తిరిగి వచ్చావు? నీవు ఎందుకు నీ ముఖాన్ని నాకు చూపించకుండా దాచుకోలేదు? అని అడిగారు. జైద్ రజి అమరుడైన విషయం హజ్రత్ ఉమర్ రజికు తెలిసినప్పుడు వారు ఇలా అన్నారు. జైద్ రెండు పుణ్యకార్యములలో నా కంటే ముందుకు వెళ్ళిపోయారు. ఈ విషయాన్ని నేను గతంలోకూడ వినిపించారు. వారు నా కంటే ముందు ఇస్లాంను స్వీకరించారు. నా కంటే ముందుగానే అమరులైనారు. మాలిక్ బిన్ నువైరహ్‌ను హజ్రత్ ఖాలిద్ రజి హతమార్చినప్పుడు నువైరహ్ సోదరుడు ముత్తమిమ్ బిన్ నువైరహ్ తన సోదరుడైన మలిక్ మరణాన్ని గూర్చి కొన్ని పంక్తుల కవిత్వాన్ని వ్రాసాడు. అతనికి అతడి సోదరుడి పట్ల చాలా అభిమానం ఉండేది. అతడు అతని మరణాన్ని గుర్తుచేసుకొని అప్పుడప్పుడు ఏడుస్తూ ఆ కవిత్వాన్ని పఠించేవాడు. ఒకసారి హజ్రత్ ఉమర్‌రజిను అతడు కలిసాడు. అతడు తన సోదరుడి మరణపు బాధను కవిత్వంలో వినిపించాడు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఒకవేళ నాకు కూడ కవితలు వ్రాయడం వచ్చినచో నేను కూడ నా సోదరుడు జైద్ రజిను గూర్చి కవిత్వాన్ని వ్రాసేవాడిని అని అన్నారు. అప్పుడు ముత్తమిమ్ ఇలా విన్నవించుకున్నాడు. ఒకవేళ నా సోదరుడు నీ సోదరుడి వంటి మరణాన్ని పొందినచో అనగా అమరుడైనచో నేను ఎన్నడు కూడ నా సోదరుడి మరణాన్ని గుర్చుచేసుకొని ఏడ్చేవాడిని కాదు అని సమాధానం ఇచ్చారు. ఉమర్ రజియల్లాహ్ తాలా ఇలా తెలిపారు: ఎంత గొప్పగా ముత్తమిమ్ నా సోదరుడి పట్ల సంతాపాన్ని తెలిపారో అంత గొప్పగా మరెవరు కూడ సంతాపాన్ని తెలుపలేదు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఉదయపు చల్లటి గాలి వీచిన ప్రతి సారి నాకు జైద్ రజి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చేవి.

(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి,

పుట 362-363, అలీ ముహమ్మద్ సేలాబీ అల్ ఫుర్ఖాన్ (ట్రస్ట్ ఖాన్ ఫుడ్, పాకిస్తాన్) (తారీఖే తిబ్రి సంపుటి 2, పుట 280, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1987) (అల్ ఇక్తిఫా భాగం 2, పుట111, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ హి 1420)

మొత్తానికి యుద్ధాన్ని గూర్చి ప్రస్తావన కొనసాగుతుంది. ముసైల్మా కజ్జాబ్ ఇంకా స్థిరముగానే ఉన్నాడు. పైగా అవిశ్వాసులకు కేంద్ర బింధువుగా నిలబడి యున్నాడు. కావున ఎప్పటి వరకైతే ముసైల్మా అంతమొందడో అప్పటి వరకు ఈ యుద్ధం ముగియదని హజ్రత్ ఖాలిద్ రజి అర్థం చేసుకున్నాడు. ఎందుకనగా బనూ హునైఫా లో ఎవరి హతమైన కూడ దాని ప్రభావం వారిపై అనగా ముసైల్మా అనుచరులపై ఏ మాత్రం పడదు. కావున హజ్రత్ ఖాలిద్ రజి ఒంటిరిగానే అతని ముందుకు వచ్చి వ్యక్తిగత పోరాటానికి ఆహ్వానించారు. ఆపై తన నినాదంను నినాదించారు. ముసల్మానుల నినాదం ఓ ముహమ్మద్! అని నిర్ణయించడం జరిగింది. ఈ క్రమంలో ఎవరు పోటికి వచ్చిన కూడ హజ్రత్ ఖాలిద్ రజి వారిని హతమార్చేవాడు. ఆ తరువాత ముసల్మానులు చాలా ఉత్సాహంతో యుద్ధం చేశారు. హజ్రత్ ఖాలిద్ రజి ముసైల్మాను వ్యక్తిగత పోరాటం కోసం ఆహ్వానించాడు. అతడు కూడ అంగీకరించాడు. హజ్రత్ ఖాలిద్ రజి అతని కోరిక మేరకు కొన్ని అంశాలను అతని ముందు ప్రస్తావించాడు. ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి అతనిపై దాడి చేశాడు. ఫలితముగా అతడు మరియు అతని సైన్యం పారిపోయింది. హజ్రత్ ఖాలిద్ రజి ప్రజలను, ముసల్మానులను పిలుస్తూ ఇప్పుడు పొరపాటు చేయవద్దు, ముందుకు దూసుక వెళ్ళండి, ఎవరిని కూడ ప్రాణాలతో పారిపోకుండా చూడండి అని హెచ్చరించాడు. అప్పుడు ముసల్మానులు వేగంగా వారిని వెంబడించసాగారు.

(అల్ కామిల్ ఫిత్తారీఖ్ లి ఇబ్నే అసీర్ జికర్ ముసైల్మా వ అహ్లుల్ యమామ సంపుటి 2, పుట 221, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

అనుచరులు ఈ యుద్ధంలో ఎంతగొప్ప సహనంను ఓర్పును నిలకడను చూపారనగా అందుకు ఉదాహరణ మరెక్కడ కూడ కనిపించదు. నిరంతరం శత్రువులను వెంటాడుతూనే ముందుకు కదిలారు. చివరికి అల్లాహ్ తాలా శత్రువులపై ములాస్మనులకు విజయాన్ని ప్రసాదించాడు. శత్రువులు వెనుకకు తిరిగి చూడకుండా పారిపోయారు. ముసల్మానులు వారిని వెంబడించి దొరికిన వారిని దొరికినట్లుగా హతమార్చినారు. వారి మెడలపై ఖడ్గాలతో దాడులు చేశారు. దిక్కుతోచని స్థితిలో వారు ఒక తోటలోకి చేరుకొని తలదాచుకున్నారు. బనూ హునైఫాకు చెందిన ఒక నాయకుడు ముహ్కిమ్ బిన్ తుఫైల్ పారిపోతూ పారిపోతూ ఓ ప్రజలారా! ఆ తోటలో తలదాచుకోండి అని అరిచాడు. అది చాలా పెద్ద తోట. దాని నలువైపు ప్రహరి గోడలు ఉన్నాయి. ముహక్కిమ్ బిన్ తుఫైల్ బనూ హునైఫా ప్రజలను వెంబడించేవారిని అడ్డుకోవడానికి ప్రయత్నించాడు. ఆ తోట యుద్ధ మైదానం సమీపంలోనే ఉన్నది. పైగా అది ముసైల్మాకు చెందినది. ఆ తోటను హదీఖతు ర్రహ్మాన్ అని పిలుచుకునేవారు. ముసైల్మా కజ్జాబ్‌ను ర్రహ్మానుల్ యమామ అని పిలుచుకునేవారు. కాని ఈ యుద్ధంలో ఆ తోటలనే చాలా మంది మరణించడం వలన ఆ తోటను హదీఖతుల్ మౌత్ అని అనగా మృతుల తోట అని పేరు పడింది. ముసైల్మా కజ్జాబ్ కూడ తన సన్నిహితులతో కలసి ఆ తోటలోకి పారిపోయాడు. బనూ హునైఫాకు చెందిన ఒక నాయకుడు ముహక్కిమ్ ప్రసంగించడాన్ని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ రజి చూశారు. వారు రజి అతనిపై బాణం వేసి అతనిని హతమార్చినాడు. బనూ హునైఫా తోట ద్వారాలను మూసివేసింది. అనుచరులు నలువైపుల నుండి ఆ తోటను ముట్టడి చేశారు. ముసల్మానులు ఆ తోటలోకి ప్రవేశించడానికి ఎన్నో మార్గాలను వెతికారు. కాని అది కోటగోడల ఉ ండడం వలన ఎంత వెతికినా తోటలోకి వెళ్ళ మార్గం కనిపించలేదు. చివరికి హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి సోదరుడు మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ఉహద్ మరియు ఖందఖ్ యుద్ధాలలో పాల్గొన్న హజ్రత్ బరాఅ బిన్ మాలిక్ రజి ఎంతో ధైర్యవంతులు. వారు రజి ఇలా అన్నారు. ఓ ముసల్మానులారా! ఇప్పుడు ఇక ఒకటే మార్గం మిగిలిపోయింది. మీరు నన్ను పైకి ఎత్తి తోటలోకి విసిరి వేయండి!. నేను లోనికి వెళ్ళి కోట ద్వారాలను తెరుస్తాను అని అన్నారు. కాని ముసల్మానులు ఒక గొప్ప ఉన్నతమైన స్థానం కల్గిన అనుచరుడు మరియు తమ మిత్రుడిని ఒంటరిగా శత్రువుల మధ్య ఎరవేసి ప్రాణాలకు అపాయం తెచ్చిపెట్టడానికి ఏ అనచరుడు కూడ అంగీకరించలేదు. అందుకే వారు రజి చెప్పినట్లుగా చేయలేదు. కాని హజ్రత్ బరాఅ బిన్ మాలిక్ రజి పదే పదే కోరినారు. ఆపై ఇలా అన్నారు. నేను మీకు అల్లాహ్ ప్రమాణ సాక్షిగా తెల్పుచున్నాను మీరు నన్ను ఆ కోట గోడపైకి విసిరి వేయండి. చివరికి ముసల్మానులు కూడ తప్పని పరిస్థితులలో వారిని తోట గోడలపైకి విసిరి వేశారు. గోడను ఎక్కిన తరువాత హజ్రత్ బరాఅ బిన్ మాలిక్ రజి శత్రువుల సంఖ్యను చూసి ఒక్కక్షణం స్థభించిపోయారు. కాని ఆ తరువాత అల్లాహ్ పేరును ఉచ్చరిస్తూ తోట గుమ్మం ముందు క్రిందికి దూకారు. శత్రువులతో పోరాడుతూనే గుమ్మం వైపు వస్తూ చివరికి కోట ద్వారము వద్దకు చేరుకొని విజయవంతముగా కోట తలుపులు తెరిచారు. తలుపులు తెరవబడడం కోసమే ఎదురు చూస్తున్న ముసల్మానులు తలుపులు తెరుచుకోవడంతోనే తోటలోకి ప్రవేశించారు. శత్రువులను హతమార్చినారు. బనూ హునైఫా వారు ముసల్మానుల నుండి పారిపోదలిచారు. కాని వారి నుండి తప్పించుకోలేక పోయారు. ఫలితముగా వేలాది మంది ముసల్మానుల చేతిలో మరణించారు. మరొక కథనము ప్రకారం కేవలం హజ్రత్ బరాఅ బిన్ మాలిక్ రజి ఒక్కరే గాకుండా మరికొందరు ముసల్మానులు కూడ తోట గోడలను ఎక్కి లోనికి ప్రవేశించినట్లు గలదు.

(హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి, ముహమ్మద్ హుస్సైన్ హైకల్, పుట 200-201)(అల్ బిదాయతు వన్నిహాయతు సంపుటి 3, పుట 321, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)( అల్ బిదాయతు వన్నిహాయతు సంపుటి 7, పుట 256, దారుల్ హిజర్ 1998)(ముఅజముల్ బల్దాన్, సంపుటి 2, పుట 268, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) ( ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 363-364, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2016)

ముసల్మానులు ధర్మభ్రష్టులతో యుద్ధం చేస్తూ ముసైల్మా కజ్జాబ్ వరకు చేరుకున్నారు. అతడు ఒక గోడ ప్రక్కకు దాక్కొని ఉన్నాడు. మట్టి రంగు గల ఒంటె నిలబడినట్లుగా నిలబడ్డాడు. అతడు తనను తాను కాపాడుకోవడం కోసం ఆ గోడను ఎక్కడానికి ప్రయత్నస్తున్నాడు. కాని అప్పటికే కోపంతో పిచ్చివాడైపోయాడు. వహిషి బిన్ హర్బ్ అనే ముసల్మానుడు వీరు ఉహద్ యుద్ధంలో హజ్రత్ హంజా రజిను అమరుడిని చేశారు. ఈ హర్బ్‌యే ముసైల్మా కజ్జాబ్‌కు వైపు దూసుకవచ్చి హజ్రత్ హంజా రజి వైపు విసిరిన భర్చినే వారు ముసైల్మా కజ్జాబ్ వైపు విసిరినాడు. అది అతనికి తగలడంతోనే ముందు నుండి వెనుకవైపుకు దూసుకెళ్ళింది. వెంటనే అబూ దుజానా సిమాక్ బిన్ హర్షా కూడ ముసైల్మా వైపు పరుగెత్తికొచ్చి తన ఖడ్గముతో దాడి చేశారు. ఫలితముగా అతడు నేలపై కుప్పకూలిపోయాడు. కోట గోడలో నుండి ఒక మహిళ హాయ్ అందెగత్తల నాయకుడిని ఒక నల్లజాతి బానిస హత్యచేశాడని అరిచింది. (అల్ బిదాయతు వన్నిహాయతు సంపుటి 3, భాగం 6, పుట 321, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ పుట 528, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001)

ముసైల్మా కజ్జాబ్‌ను ఎవరు నరకానికి పంపారు? అనే విషయంను గూర్చి బిలాజరి ఇలా ఉల్లేఖించారు. బనూ ఆమిర్ తెగవారి ప్రకారం వారి తెగకు చెందిన ఒక వ్యక్తి ఖిజాష్ బిన్ బిషర్ హత్య చేశాడని గలదు. మరొక కథనము ప్రకారం అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ తెగకు చెందిన అబ్దుల్లాహ్ బిన్ జైద్ అనే వ్యక్తి హత్య చేశాడు. మరి కొందరు హజ్రత్ అబూ దుజాన రజి హత్య చేశారని పేర్కొన్నారు. ముఆవియా బిన్ అబూసుఫ్యాన్ తానే అతనిని హత్య చేశానని చెప్పుకున్నారు. కొందరి దృష్టిలో వీరందరు అతనిని తమ తమ ఖడ్గాలతో దాడి చేసి ఉండవచ్చునని చెప్పుకొచ్చారు. కొన్ని గ్రంథాలలో ఉదా॥ తిబ్రిలో మాత్రం ముసైల్మాను ఒక అన్సారీ వ్యక్తి మరియు వహిషి అనే వ్యక్తి ఇద్దరు కలిసి హత్యచేసినట్లు గలదు.

(అస్సిద్దీఖ్, ప్రొఫెసర్ అలీ ముహసిన్ సిద్దీఖీ పుట 102-103)

వహషి బిన్ హర్బ్ రజి ముసైల్మాను హత్య చేయు ఘటనను గూర్చి స్వయముగా ఇలా తెలిపారు: ఉహద్ యుద్ధంలో హజ్రత్ హంజా రజిను అమరుడిని చేసిన తరువాత ప్రజలతో పాటు నేను కూడ వెనుదిరిగి పోయాను. ఆపై మక్కాలోనే స్థిరనివాసం ఏర్పర్చుకున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాను జయించిన తరువాత ఇస్లాం నలువైపు వేగంగా వ్యాపిస్తున్న తరుణంలో నేను తాయిఫ్ నగరానికి పారిపోయాను. అక్కడి ప్రజలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రాయబారులను పంపించారు. వారిలో నన్ను కూడ రాయబారిగా పంపిస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రాయబారులను ఏమి అనరు అని నాకు నచ్చజెప్పారు. మరల వారు అనగా వహిషి ఇలా అన్నారు. నేను కూడ ఇతర రాయబారులతో కలసి బయలుదేరినారు. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను చూడగానే నీవు వహిషియేనా అని అడిగారు. అందుకు నేను అవును అని సమాధానం ఇచ్చాను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను కుర్చొమన్నారు. ఆపై నీవు హజ్రత్ హంజా రజిను ఎలా హత్య చేశావో వివరించుము అని అడిగారు. అందుకు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు

అలైహి వసల్లంకు జరిగిన వృత్తాంతాన్ని వివరించాను. నేను ఆ ఘటనను పూర్తిగా వివరించిన తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో నీవు నా ముందుకు రాకుండా ఉండగలవా? అని అడిగారు. వహషి అన్నాడు. అప్పుడు నేను అక్కడి నుండి వెళ్ళిపోయాను. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించిన తరువాత ముసైల్మా కజ్జాబ్ తిరుగుబాటుకు పాల్పడ్డాడు. అప్పుడు నేను తప్పకుండా ముసైల్మా కజ్జాబ్ వైపు వెళ్ళాలి, అతన్ని తప్పకుండా హత్య చేయాలి, అప్పుడే హజ్రత్ హంజా రజిను హత్య చేసిన పరిహారం తీరినట్లు అవుతుందని నిశ్చయించుకున్నాను. మొత్తానికి మరల వారు ఇలా తెలిపారు. నేను ఆ యుద్ధానికి అనుచరులతో పాటు బయలుదేరినాను. ఆ తరువాత అతనికి జరుగవలసిన శాస్తి జరిగింది. మరల వివరముగా తెల్పుతూ వారు ఇలా అన్నారు. ఒక వ్యక్తి గోడకు అనుకొని నిలబడి ఉండడాన్ని నేను చూశాను. చూడడానికి అక్కడ గోదమ రంగు గల ఒంటె నిలబడినట్లు కనిపించసాగింది. తల వెంట్రుకలు చెల్లాచెదురై ఉన్నాయి. నేను అతనివైపు నా భర్చిని విసిరివేశాను. దానిని నేను అతని యదలోకి దిగినట్లుగా విసిరాను. కాని అది అతని రెండు భుజాల మధ్యలో నుండి బయటికి చేరుకున్నది. మొత్తానికి వీరు తెల్పినదేమనగా ఆ తరువాత ఒక అన్సార్ వ్యక్తి అతని వైపు దూకి అతని తలపై ఖడ్గంతో బలమైన దాడి చేశాడు. కథకుడైన సులైమాన్ బిన్ యసార్ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజితో ఇలా విన్నాడు. వారు ఇలా తెలిపారు. ముసైల్మా హత్య చేయబడినప్పుడు అతని ఇంట్లో పని చేస్తున్న ఒక పనిమనిషి అమీరుల్ మోమినీన్‌ను అనగా ముసైల్మాను ఒక నల్లజాతి వ్యక్తి హత్య చేశాడు అని అరిచింది. ఇది బుఖారికి చెందిన కథనము.

వహషి ఇలా తెలిపాడు. మా ఇరువురిలో అనగా ఒక అన్సారీ వ్యక్తి మరియు హజ్రత్ వహషిలలో ఎవరి దాడి వలన ముసైల్మా చనిపోయాడన్న విషయం అల్లాహ్ బాగుగా ఎరుగును. కాని ఒకవేళ నేను హత్య చేసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అందరి కంటే గొప్పవారైన హజ్రత్ హంజా రజి ను నేను హత్య చేసినందున ఆ తరువాత అందరి కంటే దుష్టుడైన వ్యక్తిని కూడ నేనే హత్య చేశాను. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 528, తహరీజ్ హిందు వన్నిస్వతు మఅహా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఖతల హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ కథనము సంఖ్య 4072)

సహి బుఖారికి చెందిన ఒక కథనములో ఈ విధముగా గలదు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వహషితో ఇలా అడిగిన విషయం అనగా నీవు నా ముందుకు రాకుండా ఉండగలవా? అనే విషయాన్ని గూర్చి విశ్లేషిస్తూ హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలీ ఉల్లాహ్ షా గారు ఇలా వ్రాసారు: " వహహి రజిలో ఏర్పడిన మార్పు వారి స్వచ్ఛతకు నిదర్శనం. వారితో జరిగిన తప్పుకు ఏ విధముగానైన పరిహారం చెల్లించుకోవాలని ప్రయత్నించారు. ఈ క్రమంలోనే వారు యమామకు చెందిన భయంకరమైన యుద్ధంలో పాల్గొన్నారు. ఆపై తమ ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి అవకాశం కోసం పూర్తి ఏకాగ్రతతో సిద్ధముగా ఉన్నారు. " షా గారు మరల ఇలా వ్రాసారు. " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పదాలు ఫహల్ తస్‌తతీఉ అన్ తుఘయ్యిబ వజ్‌హక అన్ని అనగా నీవు నా ముందుకు రాకుండా చూసుకోగలవా? అనే పదాలు ఎంతో గొప్ప వైభవాన్ని చాటునట్టి సుగుణాలకు దర్పణంగా ఉన్నాయి. ఒకవేళ నీ సాధ్యమైనచో నా ముందుకు రాకుము అని వహషితో తమ కోరికను వ్యక్తపరిచారు. ఇది ఆదేశపూర్వకత నిండిన పదాలు కావు, కేవలం విన్నపంతో కూడిన పదాలు అని అర్థమవుతుంది. దీని ద్వారా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ హంజా రజితో ఉన్నటువంటి ప్రేమాభిమానాలు మనకు తెలుస్తున్నాయి. ఒక ప్రతీకారమే తీర్చుకోదల్చుకున్నచో ప్రతీకారం తీర్చుకొని మనస్సును శాంతింప జేసుకోవచ్చును. కాని హుజూర్ (స) క్షమా గుణంతో వ్యవహరించారు. కేవలం మీరు నా ముందుకు రాకండి అని విన్నవించుకున్నారు. ఎందుకనగా హజ్రత్ హంజా రజి బాధపడుతూ అమరుడైన ఘటన నా మదిలో పదే పదే కదలాడుతుంది తద్వారా నా మనస్సుకు బాధ కల్గుతుంది. " (సహి బుఖారి, అనువాదం, జైనులాబిద్దీన్ గారు సంపుటి 8, పుట 198-199)

ఈ యమామ యుద్ధంను గూర్చి వివరణ మరొక చోట ఈ విధముగా గలదు. అందులో ముసల్మానుల వీరత్వం, ధీరత్వం ఎంతో గొప్పగా వర్ణించబడింది. ఇరు పక్షాల మధ్య ఎంత భీకరముగా యుద్ధం జరిగిందనగా ఇరుపక్షాల సైన్యంలో చాలా మంది సైనికులు హతులైనారు, గాయపడినారు. ముసల్మానులలో అందరి కంటే ముందుగా మాలిక్ బిన్ ఔస్ రజి అమరుడైనారు. ముసల్మానులలో ఖుర్ఆన్ కంఠస్థకులు కూడ చాలా మంది మృతి చెందారు. ఇరు పక్షాల సైన్యంలో భీకర యుద్ధం జరిగింది. ఆ క్రమంలో ముసల్మాను సైనికులు ముసైల్మా కజ్జాబ్ సైన్యంలో ముసైల్మా కజ్జాబ్ సైనికులు ముసల్మాను సైనికులలో కలిసిపోయారు. ముసల్మానులు కొద్దిగా ప్రక్కకు తప్పుకున్న కూడ వారు ముందుకు వెళ్ళడానికి ప్రయత్నించేవారు. తద్వారా వారు ముజ్జాఅ వరకు చేరుకోవచ్చని చూసేవారు. సాలిం మౌలా, అబూ హుజైఫాలు తమ మోకాళ్ళ లోతు వరకు గోతులు త్రవ్వుకొని అందులో నిలబడి యుద్ధం చేశారు. వారి వద్దనే ముహాజిర్ల పతాకము ఉన్నది. వారిని చూసి సాబిత్ రజి కూడ తమ కోసం గోతిని త్రవ్వుకున్నారు. ఆ తరువాత వారు ఇరువురు తమ పతాకములను తమతో అంటిపెట్టుకున్నారు. ప్రజలు నలువైపుల చెల్లాచెదురైనారు. అనగా వారు గోతులు త్రవ్వుకొని అందులో నిలబడి పతాకములను తమకు అంటిపెట్టుకున్నారు. కాని సాలిమ్ రజి మరియు సాబిత్ రజిలు తమ పతాకములతో స్థిరముగా ఉన్నారు. ఆ తరుణంలో సాలిం రజి అమరుడైనారు. ఆ తరువాత అబూ హుజైఫా రజి కూడ అమరుడైనారు. హజ్రత్ అబూహుజైఫా రజి గారి తల హజ్రత్ సాలిం రజి పాదాల వద్ద పడి ఉన్నది. హజ్రత్ సాలిం రజి గారి తల హజ్రత్ అబూ హుజైఫా రజి పాదాల వద్ద పడి ఉన్నది. హజ్రత్ సాలిం రజి అమరుడైన తరువాత కొంత సమయం వరకు పతాకం అక్కడే పడి ఉన్నది. దానిని ఎవరు కూడ ఎత్తుకోలేదు. ఆ తరువాత బద్రీ అనుచరుడైన యజీద్ బిన్ ఖౌస్ రజి ముందుకు వచ్చి పతాకమును ఎత్తుకున్నారు. చివరికి వారు కూడ అమరులైనారు. ఆ తరువాత హాకం బిన్ సయీద్ బిన్ ఆస్ రజి పతాకంను ఎత్తుకున్నారు. ఆపై ఆ పతాకంను కాపాడాతూ ఆ రోజంతయు పోరాడుతూనే ఉండిపోయారు. ఆ క్రమంలో వారు కూడ అమరుడైనారు. వహషి రజి ఇలా తెలిపారు. చాలా భీకరమైన యుద్ధం జరిగింది. మూడు సార్లు ముసల్మానుల పాదాలు కదిలిపోయాయి. నాలుగవ సారి ముసల్మానులు తిరుగు దాడి చేశారు. వారు పాదాలను స్థిరపర్చుకున్నారు. ఆపై వారు ఖడ్గాలకు ఎదురు నిలిచారు. బనూ హునైఫా మరియు ముసల్మానుల ఖడ్గాలు ఒకరివి మరొకరిపై పడసాగాయి. వాటి మధ్యలో నిప్పు రవ్వలు రావడంను నేను చూశాను. గంటలు మ్రోగిన శబ్దాలు వినిపించసాగాయి. అల్లాహ్ తాలా మాపై తన అనుగ్రహాన్ని కురిపించాడు. బనూ హునైఫా వారికి అల్లాహ్ తాలా అపజయాన్ని కల్గించాడు. అల్లాహ్ తాలా ముసైల్మాను అంతమొందించాడు. మరల వారు ఇలా తెలిపారు. నేను ఆరోజున నా ఖడ్గంతో చాలా వేగంగా యుద్ధం చేశాను. ఫలితముగా ఆ ఖడ్గపు చేతి పట్టు వరకు రక్తం పారుతూ వచ్చింది. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి మరల ఇలా తెలిపారు: హజ్రత్ అమ్మార్ రజి ఒక మట్టి దిబ్బపైకి ఎక్కడాన్ని నేను చూశాను. ఆపై వారు ఇలా పిలిచారు. ఓ ముసల్మానులారా! మీరు స్వర్గమును వీడి పారిపోతున్నారా?. నేను అమ్మార్ బిన్ యాసిర్‌ను . నా వైపు తరలిరండి. కథకుడు మరల ఇలా తెలిపాడు: వారి చెవి తెగిపోయి వ్రేలాడుతూ కనిపించింది. అబూ ఖైసమా నజ్జారి ఇలా తెలిపారు. ముసల్మానులు యమామ యుద్ధం రోజున చెల్లాచెదురైన సమయంలో నేను ప్రక్కకు జరిగిపోయాను. నా కన్నుల ముందు ఒక దృశ్యం కనిపించింది. నేను ఆ రోజు అబూ దుజానాను చూస్తున్నాను. వారి అసలు పేరు సిమాక్ బిన్ ఖరషా. కాని వారిని అబూ దుజాన అని పిలుస్తారు. ఆ పేరుతోనే ప్రముఖులైనారు. వీరు ఎంత ప్రముఖులైన అనుచరులనగా వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తో పాటు అన్ని యుద్ధాలలో పాల్గొన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ రోజున తమ ఖడ్గాన్ని పైకి ఎత్తి ఈ ఖడ్గపు హక్కును ఎవరు చెల్లిస్తారు? అని అడిగారు. అబూ దుజాన నేను చెల్లిస్తాను అని సమాధానం ఇచ్చారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖడ్గాన్ని వారికి అప్పగించారు. మరి కొన్ని కథనాలలో ఈ విధముగా గలదు. అబూ దుజానా ఆ హక్కులు ఏమిటి? అని అడిగారు. అందుకు హుజూర్ (స) ముసల్మానులు ఈ ఖడ్గపు దాటికి రాకుండ చూసుకోవడం, అవిశ్వాసులను చూసి వెన్ను చూపి పారిపోకుండా ఉండడం అని తెలిపారు. హజ్రత్ అబూ దుజాన తమ అలవాటు ప్రకారం తలపై ఎరుపు రంగు తలపాగను చుట్టుకున్నారు. గర్వముగా సైనికుల వరుసల క్రమంలో నిలబడ్డారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చూసి ఇలా అన్నారు: ఈ నడక దేవునికి ఇష్టము లేక పోయినప్పటికి ఇలాంటి సందర్భాలలో తప్పులేదు. యుద్ధంలో ఎంతో వీరత్వమును ప్రదర్శిస్తూ పోరాడినారు. చాలా మంది అవిశ్వాసులు హత్య చేయబడ్డారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడు ప్రయత్నంలో అనేక మంది అనుచరులు గాయాలపాలైనారు. అంతేగాని యుద్ధ మైదానాన్ని వీడలేదు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నాటి ఘటనను గూర్చి ప్రస్తావించడం జరిగింది. మొత్తానికి యమామ యుద్ధ ఘటనలో పేర్కొనబడినట్లుగా అబూ దుజానపై బనూ హునైఫా తెగకు చెందిన కొందరు దాడి చేశారు. ఇప్పుడు

యమామా యుద్ధంను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. వారిని గూర్చి పేర్కొనబడింది. వారిపై ఒక వర్గం వారు దాడి చేశారు. అప్పుడు వారు తమ ముందు భాగంలో కుడి భాగంలో ఎడమ భాగంలో మూడువైపుల నుండి ఖడ్గాన్ని త్రిప్పసాగారు. వారు రజి ఒక వ్యక్తిపై దాడి చేయగా అతడు నేలపై కుప్పకూలి పోయాడు. వారు రజి యుద్ధం మధ్యలో మాట్లాడేవారు కాదు. ఆ వర్గీయులు అక్కడి నుండి పారిపోయారు, తిరిగి వెళ్ళిపోయారు. ముసల్మానులు సమీపంనకు చేరుకున్నారు. బనూ హునైఫా పరాయజంతో తోటలోకి పారిపోయారు. ముసల్మానులు కూడ వారి వెనకాలే వెంబడించారు. చివరికి వారు తోటలో శరణు పొందారు. వారు ఆ తోట ద్వారాలను మూసివేసుకున్నారు. అప్పుడు హజ్రత్ అబూ దుజాన ముసల్మానులతో మీరు నన్ను ఢాలులో వేసి విసిరివేయండి, నేను లోనికి వెళ్ళి తోట ద్వారములను తెరుస్తాను అని అన్నారు. కావున ముసల్మానులు అలాగే విసిరినారు. వారు రజి కూడ తోటలోకి చేరుకున్నారు. ఆ వర్గీయులతో వారు రజి ఇలా అన్నారు. మీరు పారిపోయినా కూడ మీ పరుగు మా నుండి మిమ్ములను కాపాడలేక పోయింది. వారు రజి ఆ వర్గీయులతో భీకరముగా యుద్ధం చేస్తూనే తోట ద్వారాలను తెరిచినారు. కథకుడు ఇలా తెలిపారు. మేము తోటలోకి ప్రవేశించే సరికి వారు రజి అమరులై ఉన్నారు. మరొక కథనము మేరకు హజ్రత్ బరాఅ బిన్ మాలిక్‌ను ఆ తోటలోకి విసిరినట్లు గలదు. కాని ముందు తెల్పిన కథనము బరాఅ బిన్ మాలిక్‌ను గూర్చి ప్రస్తావించినది చాలా సరైనదిగా అనిపిస్తుంది.

(అల్ ఇక్తిఫా, భాగం 2, పుట 121-126, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ హి 1420) (సహి ముస్లిం కితాబుల్ ఫజాయిలుస్సహాబతు, బాబ్ మిన్ ఫజాయిలు అబూ దజాన... హదీస్ 6353)(కంజూలుల్ ఆమాల్ భాగం 4, పుట 339, హదీస్ 10792, మోఅస్ససతు రిసాలతు బెహ్‌రూత్ 1985)

ఈ ఘటనకు చెందిన వివరములు ఇంకా గలవు. మొత్తానికి తరువాత మీ ముందు ప్రస్తావించుతాను. ఇన్షా అల్లాహ్.

ఇప్పుడు నేను పాకిస్తానీయుల కొరకు దుఆ చేయమని కోరుతున్నాను. అహ్మదీయుల కొరకు ప్రత్యేకించి దుఆలు చేయండి. సాధారణముగా పాకిస్తాన్ పరిస్థితులు అదుపు తప్పాయి. ఇలాంటి పరిస్థితులలోనే వారి దృష్టి అహ్మదీయులపై పడుతుంది. వ్యతిరేకత పెరుగుతుంది. పాత సమాధులను వెలికి తీయడానికి కూడ వారు వెనుకాడడం లేదు. అత్యంత దుష్టస్వభావం గల ప్రజలు . అల్లాహ్ తాలా వారిని శిక్షించుగాకా!. అదే విధముగా అల్ జజాయిర్‌కు చెందిన అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయండి. వారు కూడ నేడు కొన్ని సమస్యలలో చిక్కున్నారు. అఫ్ఘానిస్తాన్ అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా అందరిని అనుగ్రహించుగాకా!.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించెదను. ఆ తరువాత జుమా నమాజ్ తరువాత వారి జనాజ నమాజ్‌ను చదివిస్తాను. ఈ క్రమంలో మొదటి ప్రస్తావన గౌ॥ నసీం మహ్ది ముబల్లిఘ్ సిల్‌సిలా గారిది. వీరు ముకర్రం మౌలాన అహ్మద్ ఖాన్ నసీం గారి కుమారులు. కొన్ని రోజుల క్రితం వీరు 69 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. వీరు రెండు వివాహాలు చేసుకున్నారు. మొదటి భార్య మృతి చెందినది. వీరి జ్ఞాపకార్థం వీరి రెండవ భార్య మరియు ఇద్దరు భార్యలతో ఇద్దరు ఇద్దరు కుమారులు, ఒక్కొక్క కుమార్తెలు గలరు. వీరు 1976వ సంవత్సరంలో జామిఅ అహ్మదియ్యా రబ్వా నుండి విద్యాభ్యాసంను పూర్తి చేశారు. ఆ తరువాత స్థానిక ఇస్లహ్ వ ఇర్షాద్ కార్యాలయంలో సేవలందించారు. ఆ తరువాత 77లో వీరిని ముబల్లిఘ్‌గా స్విజర్లాండ్‌కు పంపించారు. అక్కడ వారికి సేవలందించు భాగ్యము లభించినది. 1984లో వీరిని నాయబ్ వకీలుల్ తబ్షీర్‌గా నియమించడం జరిగింది. కొన్ని మాసాల వరకు వీరు తాత్కాలిక వకీలుత్తబ్షీర్‌గా కూడ కొనసాగారు. 1984లో డిసెంబర్‌లో వీరు ఇక్కడికి లండన్‌కు వచ్చారు. ఇక్కడ ప్రైవేట్ సెక్రటరిగా కూడ సేవలందించారు. కొన్ని నెలల తరువాత 85లో మరల లండన్ నుండి కెనడాకు ప్రయాణించారు. 85 నుండి 2008 వరకు అక్కడ ముబల్లిఘ్‌గా మరియు ముబల్లిఘ్ ఇంచార్జ్ కెనడాగా కూడ సేవలందించు భాగ్యమును పొందారు. ఈ మధ్య కాలంలో కెనడాకు అమీర్‌గా కూడ కొనసాగారు. 2009 నుండి 2016 వరకు ముబల్లిఘ్ ఇంచార్జ్ అమెరికాగా కూడ సేవలందించారు. ఆ తరువాత వీరు అనారోగ్యానికి గురైనారు. అందువలన మరల వీరిని స్విజర్లాండ్‌లోనే కొనసాగించారు. ఆ తరువాత వారు అక్కడి నుండి ఇలా ఒక లేఖ వ్రాసారు. నా ఆరోగ్యం సరిగా లేనందున డాక్టర్ గారు నన్ను ఒత్తిడికి గురిచేసే పనులను చేయకూడదని నివారించారు. కావున వారు కొన్ని రోజుల వరకు సెలవులు తీసుకున్నారు. అందుకు నేను కూడ వారికి ఈ విధముగా సమాధానం ఇచ్చాను. మంచిది. ఒకవేళ డాక్టర్ గారు తెల్పినచో, మీ ఆరోగ్యం సరిగా లేనిచో సెలవు తీసుకోండి, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి. ఆరోగ్యం కుదుటపడిన తరువాత తెలియజేయండి. ఇన్షా అల్లాహ్ మీతో మరల సేవతీసుకోవడానికి ప్రయత్నిస్తాము. కాని రోజు రోజుకు వారి ఆరోగ్యం క్షీణించిపోయింది.

నేను ముందుగా తెల్పినట్లుగా 1985లో వీరు కెనడాకు వెళ్ళారు. 1985లో అక్కడ వీరు మిషన్ హౌజ్ బైతుల్ ఇస్లాం కొరకు 24 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఆపై అక్కడ దానిని నివాసయోగ్యంగా తీర్చిదిద్దారు. వారి కాలంలోనే చాలా మంది అహ్మదీయులు కెనడాకు వలస వచ్చి నివాసాలు ఏర్పర్చుకున్నారు. వారందరికి వారు చాలా సహాయాన్ని అందించారు. అనేక మంది ఇతరులు కూడ వారికి ఉపకారాలకు కృతజ్ఞతలు తెల్పుచున్నారు. చందా మరియు తజ్‌నీద్ వ్యవస్థను వారు కంప్యూటరైజ్ చేశారు. టొరాంటో మరియు కాలిగిరిలో రెండు పెద్ద పెద్ద మస్జిద్‌లను నిర్మించారు. చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి జమాఅత్ లలోసెంటర్‌లను ఏర్పాటు చేశారు. బహుశా నా అంచాన ప్రకారం వెకినీర్ మస్జిద్‌కూడ వారి కాలంలోనే నిర్మించబడింది. మొత్తానికి ఇవి రెండు పెద్ద మస్జిద్‌లు. 2003లో వారి కాలంలోనే అల్లాహ్ తాలా అనుగ్రహం వలన కెనడాలో జామిఅ అహ్మదియ్యను ప్రారంభించడం జరిగింది. ఎం.టి.ఏ నార్త్ అమెరికా స్టేషన్‌ను ఏర్పాటు చేయడంలోకూడ వారు చాలా గొప్ప సేవలందించారు. అల్లాహ్ తాలా వారి సేవలన్నింటిని స్వీకరించుగాకా!

వారి శ్రీమతి అమతుల్ నసీర్ సాహెబా గారు ఇలా వ్రాసారు: నసీం మహ్ది గారితో 26 సంవత్సరాలుగా వైవాహిక జీవితాన్ని కొనసాగించాను. ప్రతి కష్ట సు:ఖంలో నేను వారిని నాకు తోడుగానే పొందాను. చాలా ప్రేమించేవారు, గౌరవించేవారు, కరుణా తత్వం గల తండ్రిగా, త్యాగస్ఫూర్తిగల సోదరుడిగా, మానవ జాతి పట్ల బాధను కల్గియున్న వ్యక్తిగా, ఖిలాఫత్ వ్యవస్థ పట్ల పూర్తి విధేయతను కల్గియున్న వారిలా ఉండేవారు. అల్లాహ్ తాలాపై పూర్తి నమ్మకాన్ని కల్గియున్నారు. పుణ్య స్వభావం గలవారు. వారి శ్రీమతి మరల ఇలా వ్రాసారు: ప్రజలకు నిస్వార్థముగా సేవ చేసేవారు. ఇతరులను ప్రేమించేవారు, జమాఅత్‌కు వ్యతిరేకముగా ఎలాంటి మాటను వినేవారు కాదు. మరొకరిని విననించేవారు కాదు. వారి ముందు ఎవరు కూడ అలా మాట్లాడుటకు సహసించేవారు కాదు. చాలా ఎక్కువ ఆతిథ్యం చేయువారు, ఎక్కువగా దరూద్ షరీఫ్ పఠించేవారు, మరల ఇలా తెలిపారు. వారు ఉమ్రాకు వెళ్ళినప్పుడు మీరు ఏ ఏ దుఆలు చేశారు అని అడిగినప్పుడు వారు ఇలా సమాధానం ఇచ్చారు. అక్కడ నేను ఎక్కువగా దరూద్ షరీఫ్‌నే చదివాను.

వారి కుమార్తె సఅదియ్యా మహ్ది గారు ఇలా వ్రాసారు: మా తండ్రి గారు చాలా దుఆలు చేసేవారు, మరల ఇలా తెలిపారు. నేను ఎప్పుడైనా దుఆలు చేయమని వారిని కోరినచో ఎక్కువగా దరూద్ షరీఫ్ చదవమని వారు నచ్చజెప్పేవారు. ఏ సమస్య వచ్చిన కూడ పరిష్కారం కోసం దుఆ చేయమని కోరగా కేవలం ఎక్కువగా దరూద్ షరీఫ్ చదవమనే వారు సూచించేవారు. నేను ఒక రోజు వారిని మీరు ప్రతి దానికి దరూద్ షరీఫ్ చదవమని సూచిస్తున్నారు. దరూద్ షరీఫ్ చదవమని ప్రోత్సహిస్తున్నారు ఎందుకు అని అడుగగా, అందుకు వారు దరూద్ షరీఫ్‌ను చదువుము, అర్థంచేసుకుంటూ చదువుము . ఎందుకంటే అన్నిటికంటే పెద్ద దుఆ దరూద్ షరీఫ్‌యే, కావున ఈ దుఆ ఆఎమోదించబడినచో ఇతర దుఆలన్నియు ఆమోదించబడుతాయి అని తెలిపారు.

మరల అస్మత్ సాహిబా గారు ఇలా తెలిపారు: మహ్దిగారు మా బావాగారు. నేను వారిని 22 సంవత్సరాల పాటు చాలా దగ్గరిగా చూశాను. ఎంతో కరుణా తత్వం గలవారు, ఎంతో శ్రద్ధ చూపేవారు, ఎంతో ఆప్యాయతను పంచుకునేవారు, ఖలీఫాయే గారి పట్ల కూడ చాలా అభిమానంను కల్గియుండేవారు. వారి సోదరి ఇలా తెలిపారు. వారు స్విజర్లాండ్‌లో మురబ్బిగా ఉన్న సమయంలో స్విస్ దేశస్తురాలు ఒకరు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు, వారు కూడ జల్సా సాలాన రబ్వాకు వచ్చారు. రబ్వాకు వచ్చిన తరువాత నసీం మహ్ది గారి తల్లిగారిని కలువాలి అనే ఉద్దేశంతో వారు మా ఇంటికి వచ్చారు. అనతి కాలంలోనే ఎక్కువ భాషలను నేర్చుకున్న వారు, ఎలాంటి తడబాటు లేకుండానే ప్రచారం చేయువ్యక్తి, ఆధ్యాత్మికతతో కూడిన అన్ని అంశాలపై సంభాషించు నట్టి ఇంత మేధోశక్తి ఉన్నటు వంటి వ్యక్తి గారి తల్లిని కలవాలనే ఆకాంక్షను తెలిపారు.

మరల వారి సోదరి ఇలా తెలిపారు. మమ్ములను కూడ ఎల్లప్పుడు దరూద్ షరీఫ్ పఠించమని సూచించేవారు, దాని ఆధారంగానే దుఆలు స్వీకరించబడుతాయని దాని ప్రాధాన్యతను గూర్చి తెలియజేశారు. ఒకసారి వారు ఇలా మాకు తెలిపారు. వారు ఒకసారి ఏయిర్‌పోర్ట్ లైన్‌లో నిలబడి యున్నారు. వారి పాస్‌పోర్ట్ వ్యవధి

అయిపోయిందనే విషయం గుర్తుకు వచ్చింది. వెంటనే వారు దరూద్ షరీఫ్ చదవసాగారు. అదే విధముగా లైన్‌లోనే ఉన్నారు. కౌంటర్‌లో ఉన్న వ్యక్తి పాస్‌పోర్ట్‌ను చూడకుండానే వారిని లోనికి అనుమతించారు.

వారి అల్లుడు ఒకరు ఇలా వ్రాసారు: నా వివాహం జరిగిన నాటు నుండి చూశాను వారు చాలా ప్రేమానురాగాలతో, అభిమానంతో వ్యవహరించేవారు, తానుగా వారు టీ తీసుకవచ్చి ఇచ్చేవారు, ఫజర్ నమాజ్ తరువాత వారు నాతో పాటు కూర్చునేవారు. ఆ సమయంలో ఏదేని సూక్తి లేదా ఘటనను గూర్చినాకు వినిపించేవారు. ఆ తరువాత ఆ సూక్తిని గూర్చి విశ్లేషించేవారు. అలా వారు ఎంతో ఆప్యాయముగా మాకు క్రమశిక్షణను నేర్పించేవారు.

వారి మరొక కుమార్తె నవాల్ మహ్దీ గారు ఇలా వ్రాసారు. నేను ఎప్పుడు చూసిన వారు పవిత్ర ఖుర్‌ఆన్ పారయణం వైపు ఎక్కువ శ్రద్ధను చూపేవారు, అభిమానించేవారు, ఖుర్‌ఆన్ కరీంకు నిజమైన అభిమాని. శ్రద్ధతో ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయాలని సూచించేవారు, ఆయా సూక్తుల అర్థాన్ని, భావాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి అనేవారు. అప్పుడే మీకు అల్లాహ్ తాలా యొక్క సృష్టి యొక్క అద్భుతాలు కనిపిస్తాయి, ఖుర్‌ఆన్ కరీంను పారాయణం చేయు మాధుర్యం కూడ లభిస్తుంది అని అనేవారు. మరల ఇలా తెలిపారు. క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్‌ను పఠించేవారు. ఖయామ్ మరియు రుకూ మరియు సజ్దాలను పొడిగించేవారు, వారి నమాజ్‌లలో చాలా భక్తిశ్రద్ధలు కనిపించేవి. రమజాన్ మాసంలో ఖుర్‌ఆన్ కరీం పాఠాలను బోధించేవారు. చాలా శ్రద్ధతో బోధించేవారు. ఈ విషయాన్ని అన్యులు కూడ వ్రాసారు. ఖుర్‌ఆన్ కరీం యొక్క పదాల అర్థాలను, కఠిన పదాల భావాలను తెలిపేవారు. వాటిని పోలిన పదాలను గూర్చి కూడ తెలిపేవారు తద్వారా సులువుగా అర్థం చేసుకోవచ్చని భావించేవారు.

కెనడా అమీర్ జమాఅత్ లాల్ ఖాన్ సాహెబ్ గారు ఇలా వ్రాసారు: మాజి అమీర్ గారు మరియు ముబల్లిఘ్ ఇంచార్జ్ గారితో 1987 నుండి చాలా కాలం వరకు కలిసి పని చేసే అవకాశం లభించింది. అల్లాహ్ తాలా వారిలో అనేక సుగుణాలను అలవర్చినాడు. వారిలో ఉన్నటు వంటి ప్రత్యేకతలను వారు జమాఅత్ సేవకు ఉపయోగించారు. మిత్రులను చేసుకోవడం, మిత్రుత్వాన్ని నిలుపుకోవడం, వారితో సంప్రదింపులు జరుపుతూ జమాఅత్ ప్రయోజనాలను నెరవేర్చడం వంటి భాగ్యమును అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించాడు. , కెనడియన్ సోసైటికి చెందిన అనేక వర్గాల వారితో వారు వ్యక్తిగతమైన అనుబంధాన్ని పెంచుకున్నారు. వారందరికి జమాఅత్‌ను గూర్చి పరిచయం చేశారు. మాషా అల్లాహ్ ఈ ప్రత్యేకత కూడ వారిలో ఉన్నది. ఎవరితో అనుబంధాన్ని ఏర్పర్చుకున్నా కూడ వారితో చాలా మంచి అనుబంధాన్ని ఏర్పర్చుకునేవారు. అన్యులు కూడ వారితో ఈ అనుబంధాన్ని కొనసాగించారు. వారి మృతి పట్ల అన్యులు కూడ సంతాపంను తెలియజేశారు. మరల ఈ లాల్ ఖాన్ గారు ఇలా వ్రాసారు: పాకిస్తాన్ మరియు ఇతర దేశాల నుండి వచ్చునట్టి అహ్మదీయులకు , వారి కుటుంబ సభ్యులకు వారు మార్గదర్శకాలు చేసేవారు. వారికి సహాయ సహకారాలు అందించు బాధ్యతలను కూడ అల్లాహ్ వారికి అనుగ్రహించాడు. మరల ఇలా తెలిపారు. మజ్లిస్ ఆమిలా సభ్యులతో వారు మిత్రులతో వ్యవహరించిన విధముగానే వ్యవహరించేవారు. మరల ఇలా వ్రాసారు. వారి అమారత్‌లో సుమారు 20 సంవత్సరాల పాటుగా సేవ చేయు భాగ్యం నాకు లభించినది. ఆ మధ్య కాలంలో ఎన్నడు కూడ వారు తాను అమీర్‌ను అని నేను వారికి అనుసంధానంగా సేవ చేయుచున్నాననే భావనను కల్గనీయలేదు. వారు ఎల్లప్పుడు ఒక మిత్రుని వలే నాతో వ్యవహరించేవారు.

మరల డాక్టర్ అస్లం దావూద్ గారు ఇలా వ్రాసారు: నసీం మహ్దీ గారు ఆర్డర్ ఆఫ్ ఒంటారీయోకు చెందిన అవార్డు 2009లో లభించినది. ఈ అవార్డు ఆ రాష్ట్రంలోనే అత్యున్నత పురస్కారంగా చెప్పుకోవడం జరుగుతుంది. దీనిని అక్కడ నాగరికత గలవారికే అందజేస్తారు. ఈ అవార్డును ఏ శాఖలోనైన ఉన్నతకార్యాచరణను నిర్వహించినప్పుడు అందజేస్తారు. మరల ఇలా తెలిపారు. వారి నియామకం అమెరికాలో జరిగినప్పుడు ఒకసారి జల్సా సాలానలో వారిని నేను కలిసాను. అప్పుడు వారు నాకు ఈ విధముగా హితోపదేశం చేశారు. నీవు ఇప్పుడు ఉన్నటు వంటి స్థానంలో నీకు అవకాశం ఉన్నంత మేరకు ప్రజలకు సేవచేసుకోవడానికి ప్రయత్నించుము. ఏ జమాఅత్ సభ్యుడైన మీ వద్దకు వచ్చినప్పుడు అతనికి తప్పకుండా సహాయంను అందించుము, గాని అతనిని తిరస్కరించకుము. అతని కొరకు సాధ్యమైనంత వరకు సహాయం అందించుము. మరల ఇలా కూడనచ్చు జెప్పారు. కొన్ని సార్లు కొందరు ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడరు. కావున నీవు స్వయముగా గోప్యముగా వారి పరిస్థితులను తెలుసుకొని వారికి సహాయంను అందించుము. మరల వారు ఇలా తెలిపారు. సహాయాన్ని ఆశించిన వారికి ఎల్లప్పుడు చేయుతను అందించడాన్నే నేను వారిలో చూశాను. సహాయాన్ని పొందువారు ఏ మాత్రం సిగ్గు పడకూడని పరిస్థితి రాకూడదనే భావనతో చాలా గోప్యముగా వారికి సహాయాన్ని అందించేవారు.

మురబ్బి సిల్‌సిలా షకూర్ గారు ఇలా తెలిపారు: వారు చేసిన హితబోధలలో నా మనస్సును ఆకట్టుకున్న హితబోధ ఏమిటనగా, నేను జామియా యొక్క ప్రారంభ తరగతులలో బహుశా దర్జా సానియాలో చదువుకుంటున్న సమయంలో ఒకసారి అసర్ నమాజ్‌కు చెప్పులు ధరించి మస్జిద్‌కు వచ్చాను. ఆ స్థితిని చూసి వారు నాతో ఇలా అన్నారు. జీవిత సమర్పితులు అన్ని రకాలుగా సిద్ధమై ఇంట్లో నుండి బయటికి రావాలి. వారికి ఎప్పుడు, ఎక్కడ ఎలాంటి ఆదేశం ఇవ్వబడుతుందో తెలియదు, తద్వారా వారు అక్కడి నుండే ఆ ఆదేశాన్ని అమలు పర్చుటకు బయలుదేరవచ్చును. అంతేగాని నేను ఇంటికి వెళ్ళి వస్తాను అనే సమాధానం ఇచ్చే అవసరం కూడ రాకూడదు. ఆలోచన పరంగానే కాకుండా వేషాధారణ పరంగా కూడ ఎల్లప్పుడు సిద్ధముగా ఉండాలి.

అదే విధముగా ఫారాసత్ ఉమర్ మురబ్బి సిల్‌సిలా అమెరికా గారు కూడ ఈ విధముగా వ్రాసారు. జామిఅలో నాకు ఇంటర్వ్యూ జరుగుతున్న సమయంలో మహ్దిగారు నన్ను ఒక ప్రశ్న అడిగారు. ఒకవేళ మిమ్ములను మిష్నరీగా ఆఫ్రీకా దేశానికి పంపించినప్పుడు, అక్కడ వ్యతిరేకత ఎదురైనచో అక్కడ స్థానిక ప్రజల ద్వారా నీవు ముందుగా ఎవరికి సమాచారాన్ని అందిస్తావు? మీ తల్లి దండ్రులకా? లేదా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌కా? అని అడిగారు. నేను కొంత సమయం ఆలోచించి ఖలీఫతుల్ మసీహ్ కి అని సమాధానం ఇచ్చాను. అందుకు మహ్దీ గారు ఈ సమాధానంను ఆధారం చేసుకొనియే నీకు జామిఆలో అడ్మిషన్ ఇవ్వమని సిఫారిస్సు చేస్తున్నాను. నిజానికి ఈ విధముగానే సమాధానం ఉండాలి.

అదే విధముగా కర్నల్ దిల్‌దార్ సాహెబ్ మిషన్ హౌజ్ సెక్రటరి గారు ఇలా వ్రాసారు: నసీం మహ్దీ గారిలో ఖలీఫాల పట్ల చూపు విధేయత ఎంతో స్పష్టముగా కనిపించేది. వారి కార్యశీలతలో ఒక ప్రాధాన్యమైన కార్యం పీస్ విలేజ్‌ను ఏర్పాటు చేయడం. ఇది ఏ విధముగా అమలులోకి వచ్చిందనగా, మస్జిద్ బైతుల్ ఇస్లాం ప్రక్కన ఉన్నటు వంటి మైదానంలో జల్సాను నిర్వహిస్తున్న రోజులలో ఆ మైదానం ప్రక్కన ఉన్నటు వంటి వ్యవసాయ మహిళా రైతు మీ జల్సా కార్యక్రమాల వలన నాకు ఆందోళన కల్గుతుంది, పైగా మీ లంగర్ నుండి వెలువడే వంటల వాసనను నేను భరించలేక పోతున్నాను అని ఫిర్యాదు చేసింది. మొత్తానికి కొంత కాలం తరువాత అక్కడి ప్రభుత్వం ఆ వ్యవసాయ భూమిని తీసుకొని నివాసయోగ్యముగా ప్లాట్స్‌గా మార్చుతున్న తరుణంలో నసీం మహ్దీ గారికి చింతన కల్గింది. ఆ భూమి యజమానురాలు మనవలనే సమస్య అని ఆందోళ చెందుతుండేది. ఇప్పుడు ఈ ప్లాట్స్‌కు అన్యులు యజమానులైనచో వారికి ఇంకా ఎక్కువ ఇబ్బంది కల్గుతుందని భావించి, పండుగ రోజున వారు అహ్మదీయులందరితో మీరు ఇక్కడే ఎందుకు ఇళ్ళ స్థలాలు కొనుగోలు చేయకూడదు? ఈ ప్లాట్స్‌ను అహ్మదీయులు కొనుగోలు చేసినచో బాగుటుందని అందరికి సూచించారు. ఈ క్రమంలో అహ్మదీయులందరు ఈ స్కీంను అంగీకరించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అక్కడ ఒక గ్రామమే పీస్ విలేజ్ పేరుతో ఏర్పడింది.

జీషాన్ గోరాఇయా మురబ్బి సిల్‌సిలా గారు ఇలా వ్రాసారు: వారి నుండి చాలా మంది యువకులు శిక్షణను పొందారు. వారి శిక్షణ వలనే నేడు మేము ప్రపంచంలోని అనేక దేశాలలో మురబ్బీలుగా జమాఅత్‌కు సేవలందించు భాగ్యమును పొందుచున్నాము. వారి శిక్షణ వలనే మాలో ఖిలాఫత్‌ను అభిమానించడం నేర్చుకున్నాము. మాలో విధేయత స్ఫూర్తి మొగ్గతొడిగి పెరిగి పెద్దది అయ్యింది.

అదే విధముగా కెనడాకు చెందిన సెక్రటరీ ఉమూరే ఖారిజా గారైన ఆసిఫ్ ఖాన్ గారు ఈ విధముగా వ్రాసారు: నేను 13 సంవత్సరాల వయస్సులో వాన్ నగరంలో ఉన్నాను. ఆ కాలంలో మిషన్ హౌజ్ సమీపంలో డజన్ సంఖ్యలో అహ్మదీయులు ఉండేవారు. ఆ సమయంలో నాకు జమాఅత్‌ను గూర్చి పరిజ్ఞానం చాలా తక్కువగా ఉండేది. మహ్దీ గారు నాతో తన కుమారుడితో వ్యవహరించిన విధముగా వ్యవహరించారు. నాకు గురువుగా నిలిచారు. బాస్కెట్ బాల్ ఆడేవారు, మాకు జమాఅత్‌ను గూర్చిన విద్యను నేర్పుతుండేవారు. నేను యుక్త వయస్సుకు చేరుకున్న తరువాత అనేక మంది రాజకీయ నాయకులను సంప్రదించు బాధ్యతలను నాకు అప్పగించారు. ఆ శిక్షణ వలనే నేడు కూడ నేను ఆ బాధ్యతలను అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నెరవేర్చుతున్నాను. మరల ఇలా తెలిపారు. నేను వారి నుండే ఇందుకు కావలసిన శిక్షణలను నేర్చుకున్నాను.

మిర్జా మఘ్ఫూర్ అహ్మద్ గారు అమీరే జమాఅత్ అమెరికా గారు ఇలా తెలిపారు. వారికి 2016లో మిష్నరీ ఇంచార్జ్ మరియు నాయబ్ అమీర్ జమాఅత్ అమెరికా సేవలందించు భాగ్యము లభించింది. అమెరికాలో వారు చాలా గొప్పగా సేవలందించారు. పర్యటనలు చేశారు. అనేక స్థాయిలలో పర్యటనలు చేశారు. ప్రచార కార్యక్రమాలను ఎంతో ప్రభావ వంతముగా నిర్వహించుటకు ప్రయత్నించారు. తద్వారా క్రీ॥శే॥ వారికి మీడియా మరియు క్యాంపస్‌ల ద్వారా ఇస్లాం అహ్మదియ్య సందేశాన్ని అమెరికాలో విస్తరింపజేయు భాగ్యమును పొందారు. ఆ తరువాత మెక్సికోలో జమాఅత్‌ను ఏర్పాటు చేయడం, మర్కజీ మార్గదర్శకాలను అనుసరించి అక్కడ మిషన్ హౌజ్‌ను ఏర్పాటు చేయు క్రమంలో కూడ వారికి సేవలందించు భాగ్యము దక్కింది. సెక్రటరీ తబ్లీఘ్ అమెరికా గారైన వసీం సయ్యద్ గారు ఇలా తెలిపారు. ప్రతి ఒక్కరితో వారు ప్రేమానురాగాలతో, అప్యాయతలు, అనుబంధాలతో వ్యవహరించేవారు. అందులో వారు ముందు ఉండేవారు. ఇస్లాంకు సేవ చేయు క్రమంలో అందరిని వెంటతీసుకొని సేవలు అందించేవారు. అమెరికాకు వచ్చిన తరువాత మృతులు సెప్టెంబర్ 11వ తేదిన నిర్వహించబడే కార్యక్రమాలన్నింటిని ఇస్లామీయ బోధనలు విస్తరింపజేయుటకు అనువైన ప్లాట్‌ఫాంగా మల్చుకునేవారు. ముస్లిం ఫర్ లైఫ్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంను గుర్చి ముహమ్మద్ (స) మరియు శాంతి దూత వంటి కార్యక్రమాల ద్వారా తెలియజేసేవారు. అమెరికాలోని 56 విశ్వవిద్యాలయాలలో ఈ అంశాలపై లెక్చర్‌లు ఇచ్చారు. లైఫ్ ఆఫ్ ముహమ్మద్ (స) పుస్తకాన్ని ఆయా లెక్చర్ కార్యక్రమాలలో పాల్గొనే ప్రజలకు బహుమతిగా అందించేవారు. ముస్లిం ఫర్ లాయెలిటి అనే కార్యక్రమాన్ని కూడ చేపట్టారు. వివిధ యునివర్సిటీలలో లెక్చర్‌లు ఇచ్చారు. ప్రాంతీయ ప్రభుత్వ అధికారులతో సమావేశాలు నిర్వహించేవారు. వారికి కూడ ఇస్లామీయ బోధనల పట్ల అవగాహనను కల్పించేవారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు జల్సా సాలాన సందర్భములో తమ ఉపన్యాసంలో స్విజర్లాండ్ మిష్నరీ కార్యక్రమాలను జమాఅత్ సభ్యులకు పరిచయం చేస్తూ రూపొందించిన ఒక ఫోల్డర్‌పై మహ్ది గారు అందించిన సేవలను కొనియాడుతూ వారు ఇలా తెలిపారు. స్విజర్లాండ్ దేశంలోని పర్వతాలపై నివాసం ఉండే వారు జంతువులను పోషించుకునే మూడు తెగలకు చెందినవారు. ఆ మూడు తెగలవారి భాషలో విభిన్నత కనిపిస్తుంది. వారు 28వేల మంది ఉంటారు. అంతకు తక్కువగా కూడ ఉండవచ్చును. మొత్తానికి వారు ఇలా తెలిపారు. దైవికముగా మహ్ది గారు 28వేల ఫోల్డర్‌లను ప్రచురింపజేశారు. ( అల్లాహ్ తాలా వారికి ఉత్తమ ప్రతి ఫలమును అందించుగాకా) నా సలహాలు తీసుకొని మరో 8వేల ఫోల్డర్స్‌ను ఆ ప్రాంతంలోని ప్రతి ఒక్కరి ఇళ్ళకు చేరవేశారు. అక్కడ ఉన్నటు వంటి ప్రతి ఇంటికి ఈ ఫోల్డర్‌ను అందజేశారు. ఫలితముగా అక్కడి ప్రజలు వ్యతిరేకించసాగారు. రెండు పత్రికలు కూడ ఈ పనిని చాల తీవ్రముగా ఖండించాయి.

(సబీలుర్రిషాద్ సంపుటి 2, పుట 426-427)

అప్పుడు నేను ఇలా అన్నాను. వారి పక్షంలో మంచి దుఆ చేయడం జరిగింది. ఫలితముగా లక్షల సంఖ్యలో ఫోల్డర్స్‌ను పంచిపెట్టారు.

(ఖుత్బాతే నాసిర్, సంపుటి 2, పుట 543-544)

మొత్తానికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు జల్సాలో ప్రవేశ పెట్టిన నివేదికలో ఇది సంక్షిప్త నివేదిక. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, వారికి ఉన్నత స్థాయిని చేకూర్చును గాకా!. వారికి తన ప్రియమైన వారి సన్నిధిలో చోటును కల్పించుగాకా! వారి భార్య పిల్లలకు, ఓర్పును, సహనాన్ని ప్రసాదించుగాకా! వారు ఏ విధముగానైతే పూర్తి విధేయతతో జీవించారో అదే విధముగా వారి పిల్లలు కూడ జీవించు భాగ్యము పొందుదురు గాకా!.

రెండవ ప్రస్తావన చిరంజీవి ముహమ్మద్ అహ్మద్ షారమ్ రబ్వా గారిది. ఈ బాలుగు 16 సంవత్సరాల వయస్సులోనే మృతి చెందాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహిరాజీవూన్. ఖిలాఫత్ పట్ల అంకిత భావం, చిరునవ్వుతో కూడిన ముఖము, అందరి ప్రియమైన నేస్తం. ఆర్థిక ప్రోత్సహాకాలలో ఉత్సాహంతో పాల్గొనేవారు. జమాఅత్ మరియు ఉపశాఖల కార్యక్రమాలలో నిరవదికంగా పాల్గొనేతత్వం. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశాడు. ఇంత చిన్న వయస్సులోనే ఈ బాలుడు వసియ్యత్ చేశాడు.ఈ బాలుడి జ్ఞాపకార్థంగా తల్లిదండ్రులతో పాటు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. అల్లాహ్ తాలా అందరికి ఓర్పు, సహనంను అనుగ్రహించుగాకా!.

మూడవ ప్రస్తావన గౌ॥ సలీమా ఖమర్ భర్త రషీద్ అహ్మద్ గారిది. వీరు మే 16వ తేదినా మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. వీరి కుటుంబంలో అహ్మదియ్యత్ వీరి తండ్రి గారైన చౌద్రీ ముహమ్మద్ సద్దీఖ్ గారి తాతగారైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ మౌల్వీ వజీరొద్దీన్ మిస్త్రియా గారి ద్వారా చేరుకున్నది. వీరు కాంగ్డాలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసేవారు. వీరి తండ్రి గారైన చౌద్రీ ముహమ్మద్ సిద్దీఖ్ గారు మౌల్వీ ఫాజిల్ చదివారు. జమాఅత్ మహాత్ములలో వీరు కూడ ఒకరు. చాలా కాలం వరకు ఖిలాఫత్ గ్రంథాలయానికి ఇంచార్జ్‌గా సేవలందించారు. రబ్వాకు సదర్ ఉమీమి గా కూడ చాలా కాలం సేవలందించు భాగ్యం వీరికి దక్కింది. మౌల్వీ గారికి అనగా సలీమ ఖమర్ గారి తండ్రి గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్‌హు గారి ఆదేశం మేరకు రబ్వాలో నివాసాలు వేస్తున్న తరుణంలో గుడారాలు వేయు భాగ్యం మరియు రబ్వాలో మొదటి రాత్రి నివాసం ఉండే భాగ్యం కూడ లభించింది. మృతురాలు తమ ప్రాథమిక విద్యను రబ్వాలోనే అభ్యసించారు. తాలిముల్ ఇస్లాం కాలెజ్ నుండి ఎం.ఏ అరబిక్ డిగ్రీని కూడ పొందారు. చాలా కాలం పాటు అనేక శాఖలలో సేవలందించారు. స్థానిక లజ్నా ఇమా అల్లాహ్‌లో 1987 నుండి 82 వరకు జనరల్ సెక్రటరిగా, 82 నుండి 87 వరకు అమతుల్ హయ్యి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిగా, 1987 నుండి 2018 వరకు 41 సంత్సరాల పాటు మిస్బాహ్ పత్రికకు సంపాదకురాలిగా సేవలందించు భాగ్యాన్ని పొందారు. ఈ మధ్య కాలంలో ఎన్నో వ్యతిరేక పరిస్థితులు ఎదురైనా కూడ వారు ఎంతో గొప్పగా ఆ పత్రికను కొనసాగించారు. మృతురాలు చాలా పుణ్యాత్మురాలు, మంచి వ్యక్తిత్వం గలవారు, ప్రార్థనలు, దుఆలు చేయువారు, సాధారణ జీవితాన్ని గడిపేవారు, క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్‌ను సల్పేవారు, ఇతర నవాఫిల్ నమాజ్‌లను, చాస్త్ మరియు ఇస్తారాఖ్ నమాజ్‌లను క్రమం తప్పకుండా చదువేవారు. ఖిలాఫతే అహ్మదియ్య పట్ల చాలా స్వచ్ఛతను, విధేయతను కల్గి ఉండేవారు. వారి జీవితంలోని అన్ని కోణాలలో, అన్ని రంగాలో దుఆ యొక్క ప్రభావం ప్రత్యేకముగా స్పష్టముగా కనిపించేది. ఒక దైవదూతను పోలిన వ్యక్తిత్వం. ప్రతి ఒక్కరితో ఎంతో ప్రేమగా, ఆప్యాయతగా వ్యవహరించేవారు, ఎన్నడు కూడ ఎవరి పట్ల కోపాన్ని చూపలేదు. అల్లాహ్ తాలా మృతురాలిని కరుణించుగాకా!, మన్నించు గాకా!, వారి స్థాయిని అంతస్థులను పెంచుగాకా!, వారి సంతానానికి కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!.

---

(3వ పేజీ తరువాత చదువుము) చెదువాటిని అతిగా తిరస్కరించే వారు కాదు. ఎల్లప్పుడు మధ్యమమును ఇష్టపడేవారు. ఏదేని ప్రాపంచిక విషయము వలన ఏనాడు కోపగించుకునే వారు కాదు, ఏనాడు చెడుగా భావించుకునే వారు కాదు. కాని ఒకవేళ సత్యమును అవమానించినచో, ఇతరుల హక్కును దొచుకున్నచో వారికి వచ్చే కోపంను ఎవరు కూడ తట్టుకునే వారు కాదు. వారికి వారి హక్కును చెల్లించనంత వరకు హుజూర్ (స) ప్రశాంతముగా ఉండేవారు కాదు. తమ కోసం ఏనాడు కోపగించుకునే వారు కాదు. తమకు జరిగిన అన్యాయంకు ఎవరి నుండి ప్రతికారం తీసుకోవాలని చూసేవారు కాదు. సంజ్ఞ చేసినచో పూర్తి చేతితో చేసేవారు, కేవలం వ్రేళ్ళతో చేసేవారు కాదు. వారు ఆశ్చర్యమును వ్యక్తపర్చు సమయంలో చేతిని త్రిపి ఉంచేవారు. ఏదేని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోంటున్నప్పుడు వారి కుడిచేతి అరచేయి ఎడమ చేతి బోటనవ్రేలును గట్టిగా అదిమి పట్టుకునే వారు. అయిష్టమైన విషయమును చూసినచో ముఖము త్రిప్పుకునేవారు. సంతోష సమయంలో కన్నులను కొద్దిగా మూసేవారు. వారు అధికముగా నవ్వినను అది చిరునవ్వుగానే ఉండేది. అనగా గట్టిగా ఇతరులకు వినిపించే విధముగా నవ్వేవారు కాదు. వారు నవ్వుచున్నప్పుడు వారి (స) దంతాలు వర్షము కురుస్తున్న సమయంలో మేఘాలలో నుండి మంచు రాళ్ళు పడుచున్నట్లు కనిపించేవి. (షమాఇల్ తిర్మిజీ బాబ్ కైఫ కాన కలాము రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం)

హజ్రత్ జాబిర్ బిన్ సమ్రా రజి యల్లాహు తాలా అనుహుమా ఇలా ఉల్లేఖించిరి: ఒక రాత్రి చంద్రుడు నిండుగా ప్రకాశించుచుండెను. అటు నుండి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం విచ్చేయుచుండిరి. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎరుపు రంగు వస్త్రమును ధరించిరి. ఆ రాత్రి నేను కొంత సమయం ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం యొక్క అందమును తిలకించేవాడిని, మరి కొంత సమయం ఆ నిండు చంద్రుని వెన్నల అందాన్ని తిలకించేవాడిని. నిండు చంద్రుడు కురిపిస్తున్న వెన్నల కన్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా దృష్టిలో సౌందర్యవంతముగా కనిపించసాగిరి.

(తిర్మజీ, అబువాబుల్ అదబ్).

## దేశ పాలకుల కొరకు
## హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఆదర్శమూర్తులు

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

اِنَّ اللّٰہَ یَاۡمُرُکُمۡ اَنۡ تُؤَدُّوا الۡاَمٰنٰتِ اِلٰۤی اَہۡلِہَا ۙ وَ اِذَا حَکَمۡتُمۡ بَیۡنَ النَّاسِ اَنۡ تَحۡکُمُوۡا بِالۡعَدۡلِ ؕ اِنَّ اللّٰہَ نِعِمَّا یَعِظُکُمۡ بِہٖ ؕ اِنَّ اللّٰہَ کَانَ سَمِیۡعًۢا بَصِیۡرًا ﴿۵۹﴾

అనువాదము: న్యాసములను అర్హులైన వారికి అందజేయమని అల్లాహ్ ఆజ్ఞ. ప్రజలలో న్యాయము చేయవలసి వచ్చినప్పుడు న్యాయ సమ్మతముగనే నిర్ణయించుము. అల్లాహ్ నీకు బోధించినదే నిశ్చయముగా ఉత్తమమైనది. అల్లాహ్ నిశ్చయముగా సర్వశ్రవణ సమర్థుడు. సర్వసాక్షి. (అన్నిసా:59)

اَلَّذِیۡنَ اِنۡ مَّکَّنّٰہُمۡ فِی الۡاَرۡضِ اَقَامُوا الصَّلٰوۃَ وَ اٰتَوُا الزَّکٰوۃَ وَ اَمَرُوۡا بِالۡمَعۡرُوۡفِ وَ نَہَوۡا عَنِ الۡمُنۡکَرِ ؕ وَ لِلّٰہِ عَاقِبَۃُ الۡاُمُوۡرِ ﴿۴۲﴾

అనువాదము: మేము వారికి ప్రపంచములో బలము ప్రసాదించినచో వారు ప్రార్థనలు (నమాజ్) సలుపుదురు. దానములు (జకాత్) చేయుదురు. సత్కర్మలకై ఆదేశింతురు. పాపపు కార్యముల నుండి నివారించువారే (శరణార్థులైన విశ్వాసులు) వీరు. మొత్తము కార్యముల అంతము అల్లాహ్ చేతిలో నున్నది. (అల్ హాజ్:42)

اِنَّ لَکَ اَلَّا تَجُوۡعَ فِیۡہَا وَ لَا تَعۡرٰی ﴿۱۱۹﴾ۙ وَ اَنَّکَ لَا تَظۡمَؤُا فِیۡہَا وَ لَا تَضۡحٰی ﴿۱۲۰﴾

అనువాదము: నిశ్చయముగా దీనిలో (స్వర్గములో) నీవు గాని (నీ సహచరులు గాని) ఆకలితో నుండరని, నీవు నగ్నముగా నుండవని (నిర్ణయించబడినది). నీకు దాహముండదు. ఎండలో బాధ పడవు.

(తాహా:119,120)

గౌరవనీయులైన సభాధ్యక్షులు, మరియు గౌ॥ సభికులారా!. నేను మూడు సూక్తులను పఠించి, వాటి అనువాదమును వినిపించినాను. వీటిలో ఒక దేశము లేదా ఎటువంటి ప్రభుత్వమును పాలించు పాలకులకు లేదా పౌరులకు అయినను ఇరువురికి స్పష్టమైన సందేశము, ప్రణాళిక ఇవ్వనైనది.

ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో నీతి, నిజాయితితో జరగవలెనని పౌరులకు ఉపదేశించబడెను. నీతిమంతులు, జాతీయ బాధ్యతలను నెరవేర్చు ప్రతిభావంతులైన పాలకులను ఎన్నుకొనుట లేదా నియమించుటకు నిజాయితితో ప్రయత్నించవలెను. ప్రభుత్వము ఏర్పడిన తర్వాత దేశ పాలకులు సంపూర్ణ న్యాయము, నిజాయితితో కులమతాలకతీతంగా, నిస్పక్షపాతంగా పౌరుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించవలెను.

ప్రజల హక్కులలో భాగంగా ప్రాథమిక అవసరాలను తీర్చుట, కనీసం ఏ ఒక్కరు ఆకలితో అలమటించకుండా, ప్రతి ఒక్కరికి త్రాగుటకు శుభ్రమైన మంచి నీరు అందించుటకు ప్రయత్నించవలెను. శరీరమును కప్పుకొనుటకు వస్త్రములు, ప్రభుత్వ వనరులను బట్టి తలదాచుకొనుటకు గృహము అందించవలెను. ఇందు కొరకు ఇస్లాం జకాత్ (విధి దానము), పన్నుల వ్యవస్థను జారీ చేసెను.

అనంతరం ప్రజల విశ్వాసము, నమ్మకమును బట్టి ప్రార్థన చేయుటకు స్వేచ్ఛ కల్పించుట, మస్జిదులు, చర్చిలు, సీంగాగ్, మందిరముల గౌరవము, రక్షణకు తగిన ఏర్పాట్లు చేయుట ప్రభుత్వ కర్తవ్యము.

ప్రజలు తమతో పాటు ఇతరులకు కూడ సత్ప్రవర్తన, సద్గుణములు, న్యాయమును ఉపదేశించు టకు అలవాటు పడే విధంగా ఒక సమాజమును నిర్మించుటకు కృషి చేయవలెను. ప్రజలు తమతో పాటు ఇతరులను కూడ ప్రాపంచిక లేదా ధార్మిక పనులైనను సామాజిక లేదా ఆర్థిక చెడు పనుల నుండి నివారించుటకు ప్రయత్నము చేస్తుండవలెను.

ఈ సంక్షిప్త పరిచయ పదాల తర్వాత ఇప్పుడు మనము ఒక దేశ పాలకునిగా సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఆదర్శము ఎలా వుండెనో పరిశీలించుటకు పవిత్ర మదీనా నగర పాలనను వేగంగా చుట్టేద్దాం.

ప్రవక్తుత్వ ప్రకటన అనంతరం పవిత్ర మక్కాలో అత్యంత కఠిన కష్టములు, బాధలతో కూడిన 13 సంవత్సరములు గడిపి అల్లాహ్ తఆలా ఆదేశముతో యస్రబ్ వైపు వలస వెళ్ళు సంఘటన జరిగినది. మదీనా చేరుకున్న తర్వాత సామూహికంగా నమాజులను సలుపుటకు మస్జిద్ నిర్మాణము గురించి వారికి అన్నిటికంటే ముందు ఆందోళన కలిగినది. కావున మొదట 'ఖుబా' ప్రాంతములో వారు కొన్ని రోజులు విడిది చేసినందున అక్కడ ప్రథమ మస్జిద్ నిర్మించారు. తర్వాత మదీనాకు చేరుకొని వెంటనే ఇద్దరు అనాథ బాలల భూమి కొనుగోలు చేసి మస్జిద్ నబ్వీకి శంకుస్థాపన చేశారు. చాలా సాదా అయినను ఎంతో విశాలైన మస్జిద్ నిర్మించి, ఖర్జూరపు కొమ్మలతో కప్పు వేసిరి. ఈ విధంగా

اَلَّذِیۡنَ اِنۡ مَّکَّنّٰہُمۡ فِی الۡاَرۡضِ اَقَامُوا الصَّلٰوۃَ

దైవ ఆదేశము మేరకు సామూహిక నమాజ్ కొరకు ఏర్పాట్లు చేశారు. అనంతరం మదీనా నగర పరిపాలన వ్యవస్థను చక్కదిద్దుటకు దృష్టి సారించిరి.

మదీనా ప్రభుత్వము కూడ పుష్పములతో అలంకరించి లేకుండెనని గుర్తుంచుకోవలెను. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి ప్రజల అధిక ఓట్లతో గెలుపొంది మదీనా ప్రభుత్వమునకు అధినేత కాలేదు. గణించదగ్గ కొందరు విశ్వసనీయులు ఇస్లాం సందేశము, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప సద్గుణములతో ప్రభావితులై యస్రబ్ రావాలని మనవి చేస్తుండిరి. మరొక వైపు అల్లాహ్ అభీష్టము ఈ నగరమును అవతార పురుషుని నగరముగా తీర్చిదిద్దాలని సంకల్పించెను. కనుక దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిస్సహాయ స్థితిలో రహస్యముగా తమ ఒక సహచరుడు హజ్రత్ అబూబకర్ (రజి)తో కలిసి అక్కడికి చేరుకొంటుండిరి.

కాని అల్లాహ్ తఆలా యస్రబ్‌లోని కొందరు అన్సార్‌ల హృదయములో ఎంతటి అభిమాన, విశ్వాస మనోభావాలను పుట్టించెననగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మా గృహములో నివసించాలని ప్రతి ఒక్కరు ఆశిస్తుండిరి. మరికొంత కాలము తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబీకులు, ఇతర అనుచరులు సైతం మదీనా చేరుకున్నారు. అన్నిటికంటే ముందు తమ ఇల్లు, వాకిలి వదిలిపెట్టి వస్తున్న ముహాజిర్ల (వలసదారుల) నివాస ఏర్పాట్ల సమస్య తలెత్తెను. స్వయంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఒక పరదేసిగా అక్కడికి చేరుకొనిరి. ఎలాంటి ప్రభుత్వము గాని నిధి లేదా ఆర్థిక వ్యవస్థ లేకుండెను. తప్పని పరిస్థితులలో మక్కా నుండి వచ్చిన ఒక్కొక్క వలసదారునికి మదీనాలోని ఒక్కొక్క అన్సార్‌కు మధ్య సోదర బంధుత్వమును దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పాటు చేసిరి. ఈ సోదర బంధుత్వము ఎంతటి గొప్ప ఆదర్శముగా నిలిచెననగా కొందరు అన్సార్ వ్యక్తులు తమ సోదరులైన వలసదారులతో ఇట్లనిరి. ఇవి నా ఆస్తి పాస్తులు. వీటిలో సగ భాగము నీది. ఉత్తమ ప్రేమానురాగాలను ప్రదర్శిస్తు చివరికి ఇట్లనిరి. నాకు ఇద్దరు భార్యలున్నారు. ఒకరికి నేను విడాకులు ఇచ్చెదను. నిర్ణీత గడువు పూర్తి అయిన తర్వాత ఆమెతో నువ్వు వివాహము చేసుకోవచ్చును. కాని ఆ

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

వలసదారుడు కూడ ఇట్లు బదులిచ్చెను. నీ ఆస్తి పాస్తులు నీకే చెందునుగాక! నాకు కేవలం దుకాణాల వీధి చూపెట్టి కొంత నగదు రుణంగా అందించుము. అనంతరం వారు త్వరలోనే తమ కాళ్లపై నిలబడడమే కాక ఇతరులకు ఆశ్రయము ఇచ్చే స్థాయికి చేరుకున్నారు. వీరు మదీనాలోని ముస్లిములు. మక్కా నుండి వలస వచ్చిన ముస్లిం అనుచరులు ముహాజిర్లు అనబడేవారు. వీరి ఐక్యత, సోదరభావము గురించి వివేకవంతమైన చర్యలను సంక్షిప్తంగా వివరించాను.

ఈ నగరములో ఇంకా ఏ ఏ జాతులు, వర్గములు నివసిస్తుండెనో, వాటిని తమ వెంట కలుపు కొనుటకు, ఐక్యత ఏర్పాటు చేయుటకు, ఒక వ్యవస్థలో చేర్చుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి ప్రణాళికలు రచించారు. మదీనాలో అప్పుడు యూదులు మూడు వర్గములలో ఖైన్‌ఖా వంశీయులు, నజీర్ వంశీయులు, ఖురైజ వంశీయులు నివాసముండేవారు. అన్యారాధకుల రెండు వర్గములు ఔస్, ఖజ్రజ్ ఉండెను.

ఈ ఐదు వర్గములలో ఎలాంటి వ్యవస్థ లేకుండెను. ప్రత్యేకంగా యూదుల మూడు వర్గములు స్వతంత్రంగా, స్వపరిపాలన రూపంలో విడి విడిగా వున్న కోటలలో నివాసముండేవారు.

రెండవ వైపు మక్కా ఖురైషీలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు మదీనాకు వలస పోయినందుకు, మదీనాలో బలపడుతున్నందుకు అవకాశము లభించినప్పుడు మదీనాపై దాడి చేసి ముస్లిములను అక్కడి నుండి తరిమి వేయుటలో సఫలము కావాలనని తహతహలాడుతుండిరి.

మదీనా లోపల, బయట ఇటువంటి పరిస్థితులు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులకు అనగా అన్సార్ అయినను, వలసదారులైనను కలత కలిగిస్తుండెను. ఎంతగా అనగా స్వయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు ప్రశాంతంగా నిద్రపోలేక పోయేవారు. కావున కనీసం నగరములోని ముస్లిములు, ఇతర ముస్లిమేతర తెగలు ప్రత్యేకంగా యూదుల తెగలతో శాంతియుత వాతావరణంలో నివసించుటకు ఒక లిఖిత పూర్వక ఒప్పందము తప్పనిసరిగా కుదుర్చు కోవాలని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దూరదృష్టితో ఆలోచించిరి. దాని నియమ నిబంధనలు ఇట్లుండెను.

(1) ముస్లిములు, యూదులు పరస్పరం సానుభూతి, వినయముతో వుందురు, ఒకరు మరొకరిపై దౌర్జన్యము లేదా హింసకు పాల్పడరు.

(2) ప్రతి జాతికి ధార్మిక స్వేచ్ఛ వుండును.

(3) పౌరులందరి ప్రాణము, ధనము సురక్షితముగా వుండును.

(4) అన్ని రకాల విభేదములు, వివాదముల పరిష్కారము కొరకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆశ్రయించెదరు. ప్రతి ఒక్కరి తీర్పు వారి జాతి శాసనము ప్రకారము చేయబడును.

(5) యూదులపై లేదా ముస్లిములపై ఏదేని జాతి యుద్ధమునకు దిగినచో యూదులు, ముస్లిములు పరస్పరం సహకరించుకొందురు.

(6) మదీనాపై ఎవరైనా దాడి చేసినచో అందరు కలిసి ఆ దాడిని ఎదుర్కొందురు.

(7) మక్కా ఖురైషీలకు లేదా వారి అనుయాయులకు యూదుల తరపున ఎలాంటి సహాయము లేదా ఆశ్రయము ఇవ్వకూడదు.

(8) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి లేనిదే ఏ ఒక్కరు యుద్ధము కొరకు వెల్లరాదు.

(9) ఈ ఒప్పందము ప్రకారము ఏ క్రూరుడు లేదా అశాంతి కారకుడు శిక్ష నుండి తప్పించుకోలేడు.

పైన ప్రస్తావించబడిన యూదుల తెగలు కొన్ని ఒప్పందములను భంగపర్చినాయి, ఔస్, ఖజ్రజ్ లోని కొందరు అన్యారాధకులు ముస్లిములతోనే కలిసి వుండుట క్షేమమని భావించి భాహ్యాముగా ఇస్లాం స్వీకరించారు. కాని వారి హృదయములలో విశ్వాసము తొంగి చూడలేదని తర్వాతి సంఘటనలు నిరూపించాయి. ఎందుకనగా ప్రతి ఆపద సందర్భములో వారు తమ దాంబిక మనస్తత్వమును ప్రదర్శించిరి. ఏది ఏమైనప్పటికి ఈ ఒప్పందము వలన ముస్లిములు, యూదుల మధ్య సంబంధములు దృఢమైనవి. మదీనాలో ఒక రకమైన గట్టి క్రమ శిక్షణ, వ్యవస్థ గల ప్రభుత్వము కొలువు దీరినది. దీనికి నాయకునిగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నియమితులైరి.

ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో చాకచక్యంగా మదీనా ప్రభుత్వ పరిపాలన బాధ్యతలను స్వీకరించుట, అనంతరం గొప్ప ప్రవర్తనలు, సామరస్యము, సమానతలు, సంపూర్ణ న్యాయము, నిజాయితి ద్వారా పవిత్ర మదీనాను ఒక ఆదర్శవంతమైన ప్రభుత్వముగా తీర్చిదిద్దుట తమ దేశములోనే ప్రజల అధిక శాతం ఓట్ల ద్వారా ఎన్నికయ్యే లేదా నియమించబడిన ప్రతి నాయకునికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుత ఆదర్శముగా నిలిచిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆధ్యాత్మిక స్థాయి, అంతస్తును అటుంచితే ఏ ఏ ప్రత్యేక కార్యముల వలన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సఫలమైన, అందరి మన్ననలు పొందిన ప్రభుత్వ నాయకునిగా కనిపించిరో ఆయా విషయముల ఆధారంగా ఇప్పుడు నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను ప్రస్తావించదలచితిని. కొందరు తిరుగాబాటుదారులు మినహా ఈ రాష్ట్రములోని ప్రజలు వారి సల్లం కొరకు తమ ప్రాణాలను త్యాగము చేయుటలో తమకు గర్వకారణముగా భావించేవారు.

అన్నిటికంటే ప్రత్యేకంగా కనిపించే మొదటి ప్రాముఖ్యత మత స్వతంత్రము, స్వేచ్ఛ. ఎందుకనగా విభిన్న మతములు, ఆచారములను విశ్వసించే ప్రజలు నివసిస్తున్న రాష్ట్రములో ప్రతి ఒక్కరికి తమ విశ్వాసము, అభిప్రాయమును వెల్లడించు, శాంతియుతంగా ప్రచారము చేయు, ఆచరించుటకు స్వతంత్రము వుండవలెను. మరొకరి మనసును గాయపర్చుటకు అనుమతి వుండకూడదు. ఇంతకు ముందు ప్రస్తావించినట్లు ఏకైక దేవుణ్ణి, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించే, పవిత్ర ఖుర్‌ఆన్ శాసనమును ఆచరించు ముస్లిములతో పాటు మూసా (అ) శాసనమును అచరించే యూదులు, ఈసా అలైహిస్సలాంను విశ్వసించే కొందరు క్రైస్తవులు, విగ్రహారాధకుల తెగలు మదీనాలో వుండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుదుర్చుకున్న ఒప్పందము మేరకు నియమములను పాటిస్తు వారు సల్లం ప్రతి ఒక్కరికి మత స్వేచ్ఛ కల్పించిరి. అందరికి నాయకులైనందుకు ప్రజల వివాదములు వారి సమక్షములో ప్రవేశపెట్టబడినప్పుడు వారి వారి మతము, శాసనము, విశ్వాసము ప్రకారము తీర్పులు వెల్లడించేవారు.

చివరికి పవిత్ర ఖుర్‌ఆన్ ఇట్లు ప్రకటించెను. అల్లాహ్‌ను తప్ప వారు (ప్రార్థనలలో) పిలుచువారిని మీరు తిట్టకుడు. లేనిచో వారు శత్రువులై మూఢత్వము వలన అల్లాహ్‌ను తిట్టెదరు. (అల్ అన్‌ఆమ్-109)

అన్యారాధకులు ఉహద్ యుద్ధము సందర్భమున ముస్లిం అమరవీరుల శవాలను అవమానపర్చిరి. హజ్రత్ హంజ కాలేయమును నోటితో కొరికిరి. కాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నడు వారితో ప్రతీకారము తీర్చుకొనుటకు ఆలోచించక ఎల్లప్పుడు వారితో మంచిగానే ప్రవర్తించిరి.

హజ్రత్ హసన్ బిన్ అస్వద్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఒక యుద్ధము సందర్భమున హతులలో కొందరు పిల్లల శవాలు కూడ లభించెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వాకబు చేయగా ఒక వ్యక్తి ఇట్లు వేడుకొనెను. ఓ దైవ ప్రవక్త సల్లం! వీరు అన్యారాధకుల పిల్లలే కదా! బదులుగా మహా ప్రవక్త

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. గుర్తుంచుకోండి! నేడు మీలో ఉత్తములైన వారు సైతం నిన్న అన్యారాధకుల పిల్లలుగానే వుండిరి. మంచిగా గుర్తు పెట్టుకోండి! ఒక పిల్లవాడు జన్మించినప్పుడు సత్యస్వభావముతోనే జన్మించును. తర్వాత అతని తల్లిదండ్రులు అతణ్ణి యూదునిగా లేక క్రైస్తవునిగా మారుస్తారు.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 6 పుట 24 బేరూత్)

ఒక ప్రభుత్వ అధికారిగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖ్యమైన రెండవ ప్రాముఖ్యత ఉత్తమ న్యాయమైన పద్ధతి. న్యాయము ప్రపంచ శాంతికి మూలము. నేడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న అందోళన, అశాంతికి అతిపెద్ద కారణము న్యాయము లేకపోవడమే. తమవారితోనే కాక ఇతరులతో, శత్రువులతో సైతం న్యాయము, నిజాయితిగా వ్యవహరించాలని ఇస్లాం బోధిస్తుంది. దీని గురించి మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవిత చరిత్ర అనేక గొప్ప ఉదాహరణలతో అలంకరించబడి వున్నది. సమయ భావము వలన కేవలం రెండు సంఘటనలను మాత్రమే ప్రవేశ పెట్టెదను.

ఏ జాతులలో ప్రవర్తనలు దిగజారిపోతాయో వాటిలో పక్షపాతము, అన్యాయము అధికమైపోతుంది. క్రమ క్రమంగా ఈ విషయము పాతుకుపోతుంది. ధనికులు చట్ట వ్యతిరేక పనులకు పాల్పడినను శిక్ష నుండి తప్పించుకుంటారు. నిరుపేదలు, నిస్సహాయ సాధారణ ప్రజలు మాత్రమే శిక్షలు అనుభవిస్తారు. కాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దయాసాగరులు, అనుగ్రహించువారు, కారుణ్య మూర్తులు అయినను శాసన ఆదేశములను అమలు పర్చుటలో చాలా పౌరుషము కలిగివుండిరి. న్యాయము, నిజాయితిని ఎన్నడు విస్మరించేవారు కాదు. బుఖారి షరీఫ్‌లో హజ్రత్ ఆయిషా (రజి) ద్వారా ఒక కథనము ఇట్లు ఉల్లేఖించబడెను.

"మఖ్జూమ్ తెగ వంశస్తురాలైన ఫాతిమా నామము గల ఒక మహిళ దొంగతనానికి పాల్పడెను. కావున మహా ప్రవక్త సల్లం వద్ద ఈ మహిళ విషయములో శిక్ష తగ్గింపు కొరకు సిఫారసు చేయవలెనని ప్రజలు భావించిరి. అందుకే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అత్యంత ప్రియమైన ఉసామా బిన్ జైద్‌ను సిద్ధము చేసిరి. వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లి చాలా వినయముతో మనవి చేసిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయమును చాలా తప్పు బట్టారు. కోపముతో వారి ముఖము ఎర్రబారి పోయెను. వారిట్లనిరి. ఎవరైనా ధనికుడు దొంగతనము చేసినచో వదిలి పెట్టడం నిరుపేద చౌర్యమునకు పాల్పడినచో అతని చేతులను నరికివేయడం ఇస్రాయీల్ సంతతి వారి అలవాటుగా మారిపోయెను. కాని నా పరిస్థితి ఏమనగా ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా ఒక వేళ ముహమ్మద్ కుమార్తె ఫాతిమా కూడ దొంగతనము చేసినచో నేను ఆమె చేతులను కూడ నరికివేస్తాను. అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఆలా ఆలి ముహమ్మదిన్ వాబారిక్ వసల్లిమ్.

రెండవ సంఘటన ఇట్లు గలదు. బదర్ యుద్ధములో మక్కా అన్యారాధకులైన ఖైదీలలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన హజ్రత్ అబ్బాస్ (రజి) కూడ వుండిరి. ఖైదీల పర్యవేక్షణ హజ్రత్ ఉమర్ (రజి)కు అప్పగించబడినప్పుడు వారు హజ్రత్ అబ్బాస్ (రజి)తో అందరి తాళ్లను గట్టిగా కట్టిరి. వీరందరు మస్జిద్ నబ్వీ ఆవరణలోనే వుండిరి. తద్వారా హజ్రత్ అబ్బాస్ (రజి) తీవ్ర నొప్పితో బాధ పడుతుండిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ చిన్నాన మూలుగుతున్నట్లు విని తట్టుకోలేక పోయిరి. కావున వారికి నిద్ర పట్టలేదు. అన్సార్‌కు ఏదో విధంగా ఈ విషయము తెలిసిపోయినది. కనుక వారు హజ్రత్ అబ్బాస్ (రజి) తాళ్ళను వదులు చేసిరి. తద్వారా వారు మూలగడం మానేసిరి. హజ్రత్ అబ్బాస్ (రజి) మూలుగుతున్న శబ్దం ఎందుకు రావడం లేదు? అని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించిరి. అనుచరులు ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లం! మీరు బాధపడుతున్న విషయమును గమనించి మేము వారి తాళ్లను వదులు చేశాము. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇది అన్యాయమగును. ఇతర ఖైదీలందరి తాళ్లను కూడ వదులు చేయండి లేదా అబ్బాస్ తాళ్లను కూడ గట్టిగా బిగించండి. అప్పుడు అనుచరులు మిగతా ఖైదీలందరి తాళ్లను కూడ వదులు చేశారు.

మన విధేయతార్హులు, యజమాని అయిన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవిత చరిత్ర ద్వారా మనకు కనిపించే మరో ప్రత్యేకత ఏమనగా ప్రతి క్లిష్టమైన ఘడియలో తమ జాతికి మార్గదర్శనము చేయుటకు ఎల్లప్పుడు సిద్ధముగా వుండుట ఒక సఫలమైన నాయకునికి, పాలకునికి తప్పనిసరి అని నొక్కి చెప్పిరి. సాధ్యమైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకొని జాతికి దిశానిర్దేశం చేస్తూ జాతికి ధైర్యము చెప్పవలెను. దీని గురించి ఒక్క సంఘటన మాత్రమే ప్రవేశపెట్టుతున్నాను.


కదంకముల యుద్ధము సందర్భమున రక్షణపరంగా, యుద్ధ ఎత్తుగడల దృష్ట్యా మదీనా చుట్టు కందకములు త్రవ్వబడుతుండెను. అనుచరులు ఆకలి బాధను తట్టుకొనుటకు తమ కడుపుకు రాళ్లు కొట్టుకొని వుండిరి. త్రవ్వుతుండగా ఒక రాయి విరగడం లేకుండెను. అనుచరులు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో మార్గదర్శనము పొందాలని ఆశించిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొనిరి. అప్పుడు వారు కూడ ఆకలి బాధను తట్టుకొనుటకు తమ కడుపుకు రెండు రాళ్ళు కట్టుకొని వుండిరి. అదే స్థితిలో వారు సుత్తె తీసుకొని ఆ రాయిపై మూడు సార్లు కొట్టి, ఆ రాయిని ముక్కలు ముక్కలు చేసిరి. అల్లాహ్ మహిమ ఇంతటి బలహీన, అచేతన స్థితిలో వారికి అల్లాహ్ తఆలా ప్రతి దెబ్బకు చుట్టు ప్రక్కల వున్నటువంటి పెద్ద పెద్ద ప్రభుత్వములను ముస్లిములు జయిస్తున్నట్లు దృశ్యములను అల్లాహ్ తఆలా చూపించెను. ప్రతి దెబ్బకు అల్లాహు అక్బర్ నినాదము చేసిరి. అనంతరం సిరియా, ఈరాన్, సన్ఆ, యెమెన్ రాజభవనముల తాళం చెవులు నాకు ఇవ్వబడెనని అనుచరులకు శుభవార్త వినిపించిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములోనే ఇస్లాం అరబ్ ద్వీపమంతా విజయము సాధించెను. వారు స్వర్గస్తులైన తర్వాత తొమ్మిద (9) సంవత్సరముల లోపే అరబ్ అంతటా ముస్లిముల రాజ్యము స్థిరపడినది.

ప్రముఖంగా కనిపించే మరో విశిష్టత ఏమనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ప్రభుత్వాధికారిగా మారక ముందు మరియు తర్వాతి జీవితంలో ఎలాంటి వ్యత్యాసము కనిపించదు. బీద, అచేతన స్థితిలో వారు మక్కాలో ఏ విధంగా జీవితము గడిపిరో అలాగే మదీనాకు రాజుగా మారిన తర్వాత కూడ అదే సాధారణ స్థితిలో తమ జీవితము గడిపిరి. కాని ఒక వైపు ఈరానీ నాయకుల అంగరంగ వైభవము, భయభ్రాంతి మొత్తం ఆసియాలో కనిపిస్తుండెను. మరో వైపు రోమ్ ప్రభుత్వము తమ ఐశ్వర్యములు, వైభవ స్థాయిని పశ్చిమములో చూపిస్తుండెను. ఈ రెండు స్వతంత్ర ప్రభుత్వముల మధ్య నున్న అరబ్ తెగలు సైతం తమ బానిసల సేవకుల సేవలతో తమ స్థాయిని మించి తమ నాయకత్వ గొప్పతనాన్ని బహిర్గతపర్చుటకు ప్రయత్నిస్తుండిరి.

ఇటువంటి వాతావరణంలో ప్రపంచ అధినేత, శాశ్వత గర్వకారణమైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో సాధారణ, సామాన్య జీవితములో ఎలాంటి మార్పులు కనిపించలేదు. ఇంతేకాక మదీనా పౌరుల అభివృద్ధి, వారి పరిస్థితిని మెరుగు పరచుటకు తమపై, తమ కుటుంబ సభ్యులపై మరిన్ని కష్టములను మోపుతుండిరి. ఇంటి పనుల కోసం ఎలాంటి సేవకుడు లేకుండెను. పనులన్ని తాము స్వయముగా చేసుకునేవారు. ఇంట్లో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏమి చేసేవారని హజ్రత్ ఆయిషా (రజి)ను ప్రశ్నించగా వారిట్లు సమాధానమిచ్చిరి. '**యకూను ఫీ మిహ్నతి అహ్లిహి వఇజా**





**హజరతిస్సలాతు ఖరజ ఇలస్సలాతి**' అనగా ఇంట్లో తమ కుటుంబ సభ్యుల పనులలో సహకరించేవారు, నమాజ్ సమయము కాగానే నమాజ్ కొరకు వెళ్ళిపోయేవారు. (బుఖారి కితాబుస్సలాత్)

ఇదెంతటి గొప్ప ఆదర్శము. రాజు అయినను తమ ఇటి పనుల కొరకు ఒక్క జీతగాన్ని పెట్టుకొనని వ్యక్తిని ఎవరినైనా చూపగలరా! అరబ్ రాజుగా వారు లక్షలాది రూపాయలు, పశువుల మందకు మందలను అవసరమున్న ప్రజలకు పంచిపెట్టారు. ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద డెబ్బై (70) వేల దిర్‌హమ్‌లు వచ్చెను. మరొక హదీసు ప్రకారము తొంబై (90) వేల దిర్‌హమ్‌ల ప్రస్తావన గలదు. ఈ దిర్‌హమ్‌లను వారొక చాపపై పెట్టించి వాటిని పంచిపెట్టుటకు నిలబడిరి. మొత్తం పంచి పెట్టేంత వరకు అక్కడి నుండి కదలలేదు.

(అల్ వఫా బిఅహ్వాలిల్ ముస్తఫా ఇబ్నుల్ జౌజి పుట 447. బేరూత్)

ఒకసారి వారి వద్దకు ఒక వ్యక్తి వచ్చెను. వారు అతనికి మేకలతో నిండి వున్న ఒక లోయను బహుకరించిరి. ఓ నూతన ముస్లిం లోయ మధ్యలో వున్న భూమిని కూడ అడిగెను. వారు సల్లం అతనికి ఆ భూమి కంచెలను మేకల మందతో పాటు మొత్తం కానుకగా ఇచ్చి వేసిరి. ఆ వ్యక్తి తమ జాతికి తిరిగి చేరుకున్నప్పుడు ఇట్లనెను. ఓ నా జాతి ప్రజలారా! మీరందరు ఇస్లాంలో చేరండి. ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇంత అధికంగా పంచిపెడ్తారు. బీదరికము, ఆకలితో వారు ఎన్నడు భయపడరు.

(మజ్‌మవుజ్జవాయిద్ హైసమీ సంపుటి 9 పుట 13 బేరూత్)

కాని తమ స్వంతానికి, తమ కుటుంబ సభ్యుల కొరకు జాతీయ నిధి నుండి ఎలాంటి ప్రయోజనము పొందేవారు కాదు. ఎంతగా జాగ్రత్త పడేవారనగా ఒకసారి వారి మనుమడు (కుమార్తె కుమారుడు) హజ్రత్ ఇమామ్ హుసేన్ (రజి) బాల్యములో ఖర్జూరముల కుప్ప నుండి ఒకటి రెండు ఖర్జూరములు తీసుకొని తమ నోట్లో వేసుకొనిరి. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తక్షణమే నోట్లో వ్రేలు పెట్టి ఆ ఖర్జూరములను బయటికి తీసి వేసిరి. మనుమడా! ఇవి దానపు ఖర్జూరములు. మనకు ఇవి ధర్మబద్ధము కావు అని హితవు పలికిరి.

ఇంట్లో వున్న పరిస్థితి గురించి హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించారు. వారు తమ సోదరి కుమారుడైన ఉర్వ (రజి)తో ఇట్లు చెప్పిరి. "ఓ నా సోదరి కుమారుడా! మేము మొదటి రాత్రి చందమామ తర్వాత మరో చందమామను ఒక్కోసారి మూడు సార్లు చందమామను చూసేవారము. అనగా రెండు రెండు నెలలు గడిచినను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంట్లో పొయ్యిలో మంట పెట్టే అవసరము వచ్చేది కాదు. హజ్రత్ ఉర్వ (రజి) ఇట్లనిరి. నేనిట్లంటిని. ఓ చిన్నమ్మా! అలాంటప్పుడు మీరు ఏమి తినేది? హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు సమాధాన మిచ్చిరి. అస్వదాని అనగా రెండు వస్తువులు ఒకటి ఖర్జూరము రెండవది మంచినీళ్లతో పూట గడుపుకునేవారము. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇరుగుపొరుగున అన్సార్ వ్యక్తులు వుండేవారు. వారి వద్ద పాలిచ్చే మేకలు వుండేవి. వారు వాటి పాలను కానుకగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు పంపించేవారు. వారు సల్లం ఆ పాలనే మాకు త్రాగించేవారు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారాల పట్టి, స్త్రీల నాయకురాలు హజ్రత్ ఫాతిమ (రజి) పరిస్థితి ఎట్లుండెననగా ఇంట్లో ఇసుర్రాయి నడుపుతు వారి చేతులలో పొక్కులు వచ్చేవి. కొందరు బానిసలు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినట్లు తెలిసి ఇంటి పనులలో సహకరించుటకు ఒక బానిస కావాలని ఆమె కోరిరి. రాత్రి పొద్దుపోయాక మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తె, అల్లుని వద్దకు వచ్చి వారి మధ్య పరుపులోనే కూర్చొని ఎంతో అప్యాయతతో ఇట్లు నచ్చచెప్పిరి. మీరు అడిగిన దాని కంటే ఉత్తమమైన విషయము నేను మీకు చెప్పనా! అదేమనగా మీరు తమ పరుపులలో పడుకొన్నప్పుడు 33 సార్లు సుబహానల్లాహ్, 33 సార్లు అల్‌హందులిల్లాహ్, 34 సార్లు అల్లాహు అక్బర్ అని చదవండి. ఇది మీకు ఒక సేవకుని కంటే అధిక మేలు కల్గించును.

చెప్పుకోదగ్గ ఇంకొక విషయము ఏమనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద జాతి నిధులు వుండేవి. వాటిలో నుండి తమ కొరకు లేదా తమ కుటుంబ సభ్యుల కొరకు ఖర్చు చేయుటను వారు పాపముగా భావించేవారు. ఇంతే కాక వారి స్వంత ఉపయోగమునకు సైతం చాలా నగదు వచ్చేది. అనుచరులు తమ వినయము, అనురాగము వలన అనేక కానుకలు వారికి సమర్పించుకునేవారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్వంత అవసరాలకు, తమ భార్యాపిల్లల కొరకు వినియోగించుకోవాలని అనుచరులు కోరుకునేవారు. తమ తర్వాత తమ కుటుంబ సభ్యులు ఎలా జీవించగలరనే ఉద్దేశ్యముతో ఒక విలువైన నగదు, ఆస్తులు సమకూర్చుకున్నచో ఎలాంటి విమర్శించదగ్గ విషయము కాకుండెను. కాని వారు తుది శ్వాస విడిచినప్పుడు వారి ఇంటి పరిస్థితి కళ్లకు కట్టినట్టు అమర్ బిన్ హారిస్ (రజి) కథనముతో స్పష్టమగుతుంది. వారిట్లు తెలిపిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించే సమయమున ఇంట్లో ఏమియును వదలలేదు. దిరహమ్, దీనార్, బానిస పురుషులు, స్త్రీలు ఏమియును లేకుండెను. ఒక్క తెల్లటి కంచర గాడిద, తమ ఆయుధములు, దానము చేసిన ఒక స్థలం మాత్రమే వుండెను.

హజ్రత్ సహల్ బిన్ సాద్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏడు దీనార్లు హజ్రత్ ఆయిషా (రజి) వద్ద పెట్టుకొమ్మని ఇచ్చిరి. చివరి వ్యాధిలో ఇట్లడిగిరి. ఓ ఆయిషా! నీ వద్ద వున్నటువంటి బంగారమును ఏమి చేశావు? నా వద్దనే వున్నదని వారు వేడుకొనిరి. దానము చేయమని వారనిరి. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం స్పృహ కోల్పోయిరి. కావున హజ్రత్ ఆయిషా (రజి) వారి పనిలో నిమగ్నమైరి. స్పృహలోకి రాగానే బంగారము దానము చేశావా? అని మరల అగిడిరి. ఇంకా చేయలేదని వేడుకొనిరి. వారు దీనార్లు తెప్పించుకొని తమ చేతిలో పెట్టుకొని లెక్కబెట్టిరి. ఈ ప్రపంచమును వీడుతు అల్లాహ్‌తో భేటి అగుతున్నప్పుడు ఈ దీనార్లు నా దగ్గర వున్నచో ముహమ్మద్‌కు అల్లాహ్‌పై ఎలా నమ్మకము వున్నట్లగును? అనంతరం ఆ దీనార్లను దానము చేశారు. అదే రోజు మృతి చెందారు. (మజ్‌మవుజ్జవాయిద్ హైసమీ సంపుటి 9 పుట 13 బేరూత్)

అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ వబారిక్ వసల్లిమ్.

వారి నిజమైన అభిమాని హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్ వ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం వారి జీవిత చరిత్రను వివరిస్తు ఇట్లనిరి.

"...అల్లాహ్ తఆలా అనేక నిధుల తలుపులను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు తెరిచెను. వారు సల్లం వాటన్నిటిని దైవ మార్గములో ఖర్చు చేశారు. తమ కడుపు నింపుకొనుటకు ఒక్క గింజను కూడ వాడుకోలేదు. ఎలాంటి భవనము నిర్మించలేదు, దర్బారు కట్టించలేదు. పేదల గృహముల కంటే అధిక ప్రాధాన్యత లేని మట్టితో కట్టిన ఒక చిన్న గదిలో జీవితం మొత్తం గడిపిరి. చెడు చేసినవారితో మంచి చేసి చూపారు. దుఃఖము కలిగించిన వారికి వారి ఆపద సమయంలో తమ ధనముతో సుఖ సంతోషాలు కల్పించిరి. నిద్రించుటకు అధికంగా నేలపైనే పరుపు వుండేది. నివసించుటకు చిన్న గుడిసె, భుజించుటకు జొన్నలు లేదా ఆకలితోనే సరిపెట్టుకునేవారు. ప్రాపంచిక ఆస్తి పాస్తులు తరచుగా వారికి ఇవ్వబడినవి. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ పవిత్ర హస్తములకు ప్రాపంచిక ధూళిని అంటనివ్వలేదు. వారు తాము ధనికునిగా కాక బీదవానిగా వుండుటకు ఎల్లప్పుడు ప్రాధాన్యతనిచ్చిరి. తాము అవతరించిన దినము నుండి తమ గొప్ప మిత్రుడైన అల్లాహ్ వద్దకు చేరునంత వరకు తమ దయామయుడైన దేవుణ్ణి తప్ప మరెవరికి ప్రధాన్యతనివ్వలేదు..."(బరాహీనె అహ్మదియ్యహ్-రూహానీ ఖజాయిన్ సంపుటి 1 పుట 289-290, ఫుట్‌నోట్ నం:11)

కనుక ఏదేని ఒక ప్రభుత్వ అధినేత, పాలకులకు వారి సల్లం స్వంత, కుటుంబ జీవితములోని ఈ విజ్ఞానవంతమైన విషయములు ఆదర్శముగా నిలుచును. ఇలా చేయనిదే వారు ప్రజల, పౌరుల హక్కులను సరియైన రీతిలో పర్యవేక్షించలేరు, చెల్లించలేరు.

నేడు ఇతర పాలకుల విషయము అటుంచితే ముస్లిం నాయకులు సైతం జాతీయ నిధులను స్వంత, కుటుంబ అవసరాల కొరకు ఎంత విచ్చలవిడిగా, ప్రస్తావించలేని విధంగా వాడుకుంటున్నారో మనము చదువుతున్నాము, వింటున్నాము, చూస్తున్నాము. అల్లాహ్ తఆలాయే వారికి సద్బుద్ధి ప్రసాదించు గాక! మన ప్రియతమ నాయకులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఆదర్శములో వెయ్యో వంతును ఆచరించు అనుగ్రహము లభించినను పౌరుల స్థితులు మెరుగు పడవచ్చును.

గౌ॥ శ్రోతలారా! ఇస్లాం ఈ శాంతియుత బోధనను, మానవత్వానికి ఉపకారి అయిన హజ్రత్ అఖ్దస్ ముహ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంపవిత్ర ఆదర్శమును మన ప్రియతమ ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్

మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ నేడు ప్రపంచములోని అభివృద్ధి చెందిన పెద్ద పెద్ద దేశముల చట్టసభల్లో నిలబడి తెలుపుతున్నారు. న్యాయము, ప్రపంచ ఆందోళన, అశాంతి, తీవ్రవాదమును నివారించుటకు, వేగంగా ముంచుకొస్తున్న మూడవ ప్రపంచ యుద్ధము నుండి రక్షించుకొనుటకు ప్రపంచ స్థాయి నాయకులను హెచ్చరిస్తున్నారు.

చివరలో వాటిలోని రెండు పంక్తులను మాత్రమే ప్రవేశపెట్టి నేను నా ఉపన్యాసమును ముగించెదను. 27 జూన్ 2012వ తేదీన క్యాపిటల్ హిల్ వాషింగ్టన్ డి.సి.లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా కాంగ్రెస్, సేంట్‌కు చెందిన ముఖ్య సభ్యులు, వైట్ హౌస్ సిబ్బంది, ప్రభుత్వేతర సంస్థల నాయకులు, వివిధ దేశ ప్రతినిధుల సమక్షములో ఉపన్యాసము చేసిరి. ఇందులో వారిట్లు హెచ్చరించిరి.

"మొదటి ప్రపంచ యుద్ధము ముగిసిన తర్వాత భవిష్యత్తులో మంచి, శాంతియుత అంతర్జాతీయ సత్సంబంధములు ఏర్పడాలని కొన్ని దేశముల నాయకులు ఆశించిరి. కావున ప్రపంచ శాంతి స్థాపనకు ఒక ప్రయత్నంగా లీగ్ ఆఫ్ నేషన్స్ ఏర్పాటు చేయనైనది. ప్రపంచములో శాంతిని ఏర్పాటు చేయుట, భవిష్యత్తులో యుద్ధములను నివారించుట దీని ప్రధాన ఉద్దేశముగా నిర్ణయించబడెను. దురదృష్టవశాత్తు ఈ లీగ్ సూత్రములు, దాని తీర్మాణములలో కొన్ని లోపములు, తప్పులు వుండెను. ఫలితముగా అది మొత్తం జాతుల హక్కులను సరియైన రీతిలో, సమానంగా రక్షించలేక పోయెను. ఈ అసమానతల వలన శాశ్వత శాంతి ఏర్పడలేదు. లీగ్ ప్రయత్నములు విఫలమైనవి. దాని ప్రత్యక్ష ఫలితముగా రెండవ ప్రపంచ యుద్ధము సంభవించినది. దాని తర్వాత జరిగిన సాటిలేని వినాశనము, విధ్వంసము మనందరికి తెలుసు. ఇందులో భాగంగా సుమారు 7 కోట్ల 50 లక్షల ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయిరి. వీరిలో అధిక సంఖ్య అమాయక పౌరులదే వుండెను. ప్రపంచమునకు గుణపాఠముగా ఈ యుద్ధము సరిపోవలసి వుండెను. దీని ఫలితముగా న్యాయబద్ధంగా ఇరు పక్షములోని అందరికి సమంజసమైన హక్కులు లభించుటకు ప్రణాళికలు రచించవలసి వుండెను. తద్వారా ఈ సంస్థ ప్రపంచ శాంతికి ఒక కారణముగా రుజువయ్యేది. నిస్సందేహంగా అప్పటి ప్రభుత్వములు కొంత మేర శాంతి స్థాపనకు కృషి చేసినవి. తద్వారా ఐక్య రాజ్య సమితి ఏర్పాటైనది. కాని ఐక్య రాజ్య సమితి ప్రధాన, ముఖ్యమైన గొప్ప ఉద్దేశము కూడ పూర్తి కాలేదని త్వరలోనే తేలిపోయినది." (ప్రపంచ సంక్షోభము-శాంతి మార్గము: పుట 74-75)

ఇలాగే 11 జూన్ 2013వ తేదీన పార్లమెంట్ హౌస్ లండన్‌లో చేసిన ఉపన్యాసములో వారిట్లు ప్రసంగించిరి.

"ప్రపంచ శాంతి, పరస్పరం సామరస్యము ఏర్పాటు అగుటకు చేయు కృషిలో భాగంగా అందరు ఇతరుల మతములన్నిటిని గౌరవించుట ఈ సమయపు ముఖ్యమైన అవసరము. లేనిచో భయంకరమైన ఫలితములు వెలువడును. ప్రపంచము ఒక భూగోళ గ్రామముగా మారిపోయినది. కావున పరస్పరం అమర్యాద వలన, శాంతిని ప్రోత్సహించుటకు పరస్పర ఐక్యత ఏర్పాటు కానిచో స్థానిక జనాభా లేదా నగరములకు లేదా ఏదేని ఒక్క దేశమునకు నష్టము వాటిల్లక మొత్తం ప్రపంచ వినాశనానికే ఇది దారి తీయును. గత రెండు ప్రపంచ యుద్ధముల భయంకర వినాశనము మనకందరికి మంచిగా తెలుసు. కొన్ని దేశముల విధానాల వలన మరొక ప్రపంచ యుద్ధము ముంచుకొస్తున్నది. ప్రపంచ యుద్ధము జరిగినచో సుదీర్ఘ కాలము వరకు కొనసాగే వినాశనకర ఫలితములతో పశ్చిమ దేశాలు కూడ ప్రభావితమగును. కావున తమను తాము ఈ వినాశనము నుండి రక్షించుకొనుటకు ముందుకు రండి. రాబోవు మన తరాలను యుద్ధపు విధ్వంసకర, వినాశనకర ఫలితముల నుండి రక్షించుకోందాం రండి. ఎందుకనగా ఈ యుద్ధము అణు యుద్ధమగును. ప్రపంచము వెల్తున్న దిశను చూసినచో నిశ్చయముగా ఇటువంటి మరొక యుద్ధము సంభవించే ప్రమాదము పొంచి వున్నది. ఈ భయానక ఫలితముల నుండి రక్షించుకొనుటకు న్యాయము, నీతి, నిజాయితిని అవలంభించవలెను. ప్రపంచ శాంతిని భంగపరచటుకు ప్రయత్నిస్తున్న పక్షములకు విరుద్ధంగా ఏకమై నివారించవలెను.

నా కోరిక మరియు హృదయపూర్వక ప్రార్థన ఏమనగా ఈ విషయములో పెద్ద శక్తులకు తమ బాధ్యతలు, విధులను అత్యంత న్యాయబద్ధంగా, మంచి పద్ధతిలో నిర్వర్తించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఆమీన్"

**ఖుల్ ఇన్ కుంతుం తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబుకు ముల్లాహ్** (ఆలే ఇమ్రాన్ : 32)

**అనువాదము:** నీవు ఇట్లనుము, ఒకవేళ నీవు అల్లాహ్ తాలాను ప్రేమిస్తున్నచో నీవు నన్ను అనుసరించుము, ఫలితముగా అల్లాహ్ మిమ్ము కూడ ప్రేమించును, మీ పాపములను క్షమించును, అల్లాహ్ అధికముగా క్షమించువాడు, పదే పదే కరుణించువాడు.

ఒకవేళ మనము అల్లాహ్ ప్రీతిని పొందదలచినచో, అల్లాహ్ తాలాతో మన దుఆలను ఆమోదింప జేసుకోదలచినచో, అల్లాహ్ అభిమానం మన హృదయాలలో జనింపజేసుకోదలచినచో అందుకు మనకు అల్లాహ్ తాలా ఒకటే మార్గంను సూచించడం జరిగినది. ఆ మార్గం ఏమనగా మీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు చూపిన మార్గదర్శమును అనుసరించినప్పుడే మీకు అది సాధ్యమగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించిన ఆ మార్గదర్శనమును మనకు చూచుటకు, మనం అర్థం చేసుకొనుటకు, దానికనుగుణముగా ఆచరించుటకు అతడు అనుచరణ వర్గం ద్వారా ఆ మార్గదర్శనమును మన వరకు చేరవేసి అల్లాహ్ తాలా మనపై ఎంతో ఉపకారం చేసెను. అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెల్పబడిన ప్రతి ఆదేశాన్ని ఆచరించి చూపేవారనే విషయమును కూడ మనము అర్థం చేసుకోవాలి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణలు, సుగుణాలు ఏ విధముగా ఉండేవని కొందరు అడిగిన ప్రశ్నకు హజ్రత్ ఆయిషా రజియల్లాహు అనుహా గారు కేవలం మూడు పదాలలోనే **కాన ఖులుఖుహు అల్ ఖుర్‌ఆన్** అనగా వారి (స) ఆచరణలు, సుగుణాలన్నియు పవిత్ర ఖురాన్‌లో పేర్కొన బడినట్లుగానే యుండేవని సమాధానం ఇచ్చిరి. నేటి కాలంలో అల్లాహ్ తాలా మనపై మిక్కిలి ఉపకారం చేస్తూ తన దూత మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడిని ఈ కాలపు మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్‌గా అవతరింపజేసి ప్రవక్తల ఉన్నత స్థాయిని, గౌరవమును ప్రత్యేకించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి మార్గదర్శనంను గూర్చిన సంపూర్ణ అవగాణ మనకు కల్పించెను.

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇట్లు తెల్పిరి: ప్రవక్తలు, సందేశహరులు, ధర్మస్థాపకులు ప్రపంచములో ఏ ఉద్దేశంతో వచ్చెదరు? అనే విషయమును అన్వేషించుకోవాలి. వారు తమను పూజింపజేసుకోవడం కోసం ప్రపంచములో అవతరించరు. వారు కేవలం ఏకేశ్వర ఆరాధనను స్థాపించడం కోసం వచ్చెదరు. అంతేగాకా ప్రజలను వారి బోధనలకు అనుగుణముగా సంపూర్ణముగా అనుసరింప జేయుటకు, వారి వలే ప్రజలు తీర్చిదిద్దబడుటకు, చూపరులకు వారివలే పరివర్తనం చెందారని అనిపించునంతగా వారిని అనుసరింప జేసుకొనుటకు అవతరించెదరు. కాని బాధకరమైన విషయమేమనగా కొందరు వారి అవతరణ ఉద్దేశమునే మర్చిపోతుంటారు. పైగా వారినే దేవునిగా భావిస్తుంటారు. ప్రజలు ఈ విధముగా వారిని గౌరవించడంను చూసి ప్రవక్తలు, సందేశహరులు, ధర్మ సంస్కర్తలు ఆనందించరు. ఏనాడు సంతోషించరు. వారి చర్యలను వారు ఆనందప్రాయముగా భావించరు. వారి సంతోషం కేవలం ప్రజలు వారిని పరిపూర్ణముగా అనుచరించడంలోనే ఉండును. మరియు నిజమైన దేవున్ని ఆరాధాంచుము, దైవ ఏకత్వంను విశ్వసించి, దానిపై స్థిరముగా యుండుమను వారి బోధనలను అచరించినప్పుడే వారు సంతోషపడుదురు. అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ ఆదేశాన్ని ఇవ్వడం జరిగినది. "**ఖుల్ ఇన్ కుంతుం తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబుకు ముల్లాహ్**" (ఆలే ఇమ్రాన్ : 32) అనగా ఓ ప్రవక్త! నీవు వారికి తెలుపుము. ఒకవేళ మీరు అల్లాహ్‌ను ప్రేమించుచున్నచో నన్ను అనుసరించుము. ఈ అనుసరణ ప్రతి ఫలముగా అల్లాహ్ మిమ్ము కూడ ప్రేమించును. అందుకే అల్లాహ్ ప్రియులుగా మారుటకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్చతతో అనుసరించినప్పుడే సాధ్యమవునని కూలకుశంగా అర్థమవుచున్నది. అందుకే గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ప్రవక్తలు, సత్యవంతులు, సత్కార్యులు ప్రపంచములో ఏకేశ్వరో పాసానంనకు ఉదాహరణగా నిలుచుటకు వచ్చెదరు. ఏ వ్యక్తి వారి నిర్దేశిత ప్రామాణికము ప్రకారం నడుచుకొనుటకు ప్రయత్నించకుండా కేవలం వారి సన్నిధిలో మోకరిల్లుచూ, వారినే ఆపదలు తీర్చువారిగా భావించుకొనునో అట్టి వారు దేవున్ని దృష్టిలో ఎన్నడు గౌరవమును స్థాపించుకోలేరు. పైగా వారి ఇమాం వారి పట్ల తీవ్ర అయిష్టతను వ్యక్తం చేయడంను వారు ప్రళయ దినమున చూసెదరు.

(మల్ఫూజాత్ 6, పుట 288-289, 1985,లండన్)

## సహాబాల జీవిత చరిత్ర రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్:-
## "ఆరంభకాలపు సహాబ హజ్రత్ ఇమాం హసన్ రజియల్లాహు అన్‌హు మరియు నేటి కాలానికి చెందిన ఖమరుల్ అన్బియా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గార్ల" ఆధారముగా

గౌరవనీయులైన శ్రోతలారా! ఈ భవదీయుడు నేడు " సహాబ రజియల్లాహ్ అన్‌హుంల జీవిత చరిత్రలలో నుండి ఆరంభకాలపు సహాబ హజ్రత్ ఇమాం హసన్ రజియల్లాహు అన్‌హు మరియు నేటి కాలానికి చెందిన ఖమరుల్ అన్బియా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గార్ల" కొన్ని ముఖ్యాంశాలను మీ ముందు ప్రస్తావించును.

**హజ్రత్ ఇమాం హసన్ రజియల్లాహ్ అన్‌హు:-**

ప్రవక్తుత్వపు గనికే అంధాకారంను దూరం చేయునట్టి జ్యోతిర్మయుడు, శాంతి ప్రధాత, అల్లరులు అలజడులను అంతచేయు గనుడు, ఇరులోకాల నాయకుడి శుభవార్తలను పూర్తిచేయు మహోన్నతుడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె కొడుకు. హజ్రత్ అలీ మరియు హజ్రత్ ఫాతిమతు జొహ్రాల ముద్దు బిడ్డ, హిజ్రి మూడవ సంవత్సరపు రమజాన్ మాసంలో మదీనాలో జన్మించారు. హుజూర్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి చెవిలో అజాన్ ను ఇచ్చారు.

హజ్రత్ అలీ రజి బిన్ అబూ తాలిబ్ ఇలా తెలిపారు: హజ్రత్ హసన్ జన్మించిన సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి వచ్చారు. ఆ బాలుడిని నాకు చూపించండి. మీరు ఆ బాలుడికి ఏమి పేరు పెట్టారు? అని అడిగారు. అందుకు నేను ఆ బాలుడి పేరు హర్బ్ అని నామకరణం చేశాను అని సమాధానం ఇచ్చాను. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బాలుడి పేరు హర్బ్ కాదు, అతని పేరు హసన్ అని నామకరణం చేయండి అని అన్నారు. (ఉసదుల్ ఘాబా, ఫి మాఅరుఫతుస్సహాబ అల్ అజీఉద్దీన్ బిల్ అసీర్ అబుల్ హసన్ అలీ బిన్ ముహమ్మద్ అజ్ జర్జి, సంపుటి 1, తజ్కిరహ్ హసన్ రజి బిన్ అలీ, పుట 556-557, దారుల్ ఫికర్ లిత్తబాఅతు వన్నషర్ వత్తౌజిఉ బేమ్‌రూత్ లిబ్నాన్ ప్రచురణ 2003)

**బాల్యం మరియు విద్య, శిక్షణ.**

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హసన్ రజిను గూర్చి ఇలా తెలిపారు. అల్లాహుమ్మ ఇన్ని ఉహిబ్బుహు ఫ అహబ్బిహు వ అహ్‌బిబ్ మన్ యుహిబ్బుహు అనగా ఓ అల్లాహ్ నేను ఇతని అభిమానిస్తున్నాను. నీవు కూడ ఇతన్ని అభిమానించుము, ఇతనిని అభిమానించువారిని కూడ నీవు అభిమానించుము.

(సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిలుస్సహాబ, బాబ్ మన్ ఫజాయిలుల్ అల్ హసన్ వల్ హుసైన్ రజియల్లాహు అన్‌హుమా, హదీస్ 4431, సంపుటి 13, పుట 51 అనువాదం, నూర్ ఫౌండేషన్)

**హుజూర్ (స) కరుణా మరియు ప్రేమాభిమానాలు.**

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా తెలిపారు. నేను ఒకసారి దైవ ప్రవక్తను చూశాను. ఆ సమయంలో హుజూర్ (స) హజ్రత్ హసన్ బిన్ అలీ రజిను తమ మెడపై కూర్చోబెట్టుకున్నారు. కథకుడు మరల ఇలా తెలిపారు. ఆ సమయంలో ఒక వ్యక్తి ఆ దృశ్యాన్ని చూసి ఓ బాలుడా నీ వాహనం ఎంతో గొప్పగా ఉన్నది అని పలుకగా, అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వాహనంపై ఉన్న వ్యక్తి కూడ ఎంత ముద్దుగా ఉన్నాడో చూడండి అని పలికారు.

(అల్ ముస్తద్రిక్ లిల్ హాకిం మఅరుఫతుస్సహాబ రజి, బాబ్ వ మన్ ఫజాయిలుల్ హసన్ బిన్ అలీ రజి, హదీస్ 4859, దారుల్ హర్మయిన్ లిత్తాబాఅతు వన్నషర్ వత్తౌజిఉ 1997)

హజ్రత్ బురైదహ్ రజిఇలా ఉల్లేఖించారు: ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను ఉద్దేశించి ప్రసంగించసాగారు. హజ్రత్ హసన్ మరియు హుస్సైన్ అలైహిమా అస్సలాంలు క్రిందపడుతూ, నిలబడుతూ అక్కడి చేరుకున్నారు, ఆ సమయంలో ఇరువురు ఎరుపు రంగు చొక్కాలను ధరించారు. వారిని చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మెంబర్ పై నుండి క్రిందికి దిగివచ్చారు. ఆ ఇరువురిని ఎత్తుకొని తమ ముందు కూర్చొబెట్టుకున్నారు. ఆపై ఇలా అన్నారు. అల్లాహ్ వాస్తవాన్ని తెలిపాడు. అనగా ఇన్నమా అమ్‌వాలుకుం వ అవ్‌లాదుకుం ఫిత్‌నతున్ (అత్తఘాబున్: 15) మీ ధనము మరియు మీ పిల్లలు మీ కొరకు ఒక పరీక్షలాంటి వారు. నేను ఈ ఇరువురు పిల్లలను చూశాను, వీరు నడుస్తున్నారు. వీరు క్రిందపడుతూ, నిలబడుతున్నారు. కావున నేను చూస్తు ఉండలేక పోయాను. అందుకే నా ఉపన్యాసాన్ని నిలిపి, ఆ ఇరువురిని ఎత్తుకున్నాను అని చెప్పారు.

(జామిఇ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ హులమా వ దఫఅ సల్లల్లాహు అలైహి వసల్లం అల్ హసన్ వల్ హుస్సైన్ బయినా యైదహి, హదదీస్ 3774, దారుస్సలాం లిన్నషర్ వ తౌజీఉ, అర్రియాజ్)

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. హసన్ రజి బిన్ అలీ రజి కంటే మరెవరు కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను పోలినట్లు లేరు.

(బుఖారి కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబు అన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం, బాబ్ మనాకిబుల్ హసన్ వల్ హుస్సైన్ రజియల్లాహ్ అన్‌హుమా, హదీస్ 3752)

అబూబకర్ రజి ఇలా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మెంబర్‌పై నుండి ప్రసంగించు చుండగా నేను విన్నాను. హసన్ రజి హుజూర్ (స) ప్రక్కన ఉన్నారు. అప్పుడప్పుడు హుజూర్ (స) ప్రజల వైపు చూసేవారు, అప్పుడప్పుడు హసన్ రజివైపు చూసేవారు. ఆ క్రమంలోనే హుజూర్ (స) ఇలా తెలిపారు. మా ఈ బాలుడు నాయకుడు అవుతాడు.

ఇతని వలన ముసల్మానులలో ఉన్నటు వంటి రెండు వర్గాలలలో అల్లాహ్ తాలా సందిని కుదుర్చుతాడని విశ్వసించుచున్నాను. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి (స), బాబ్ మనాకిబుల్ హసన్ వల్ హుస్సైన్ రజియల్లాహు అన్‌హుమా హదీస్ 3746)

మరొక అనుచరుడు ఇలా తెలిపారు: రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి నమాజ్ చదివిస్తున్నారు. ఆ క్రమంలో హుజూర్ (స) సజ్దా చేయుచున్నారు. చాలా సమయం వరకు సజ్దాను చేశారు. ఆ ఆలస్యాన్ని చూసి ఏదైన దుర్ఘటన జరిగిందా? అనే భయం నా మనస్సులో కల్గింది. కావున నేను తల ఎత్తి చూశాను. హజ్రత్ హసన్ రజి హుజూర్ (స) మెడపై గుర్రంపై కూర్చున్నట్లుగా కూర్చొని ఉన్నారు. ఆ దృశ్యాన్ని చూసి నేను వెంటనే మరల సజ్దాలోకి వెళ్ళిపోయాను. నమాజ్ పూర్తి అయినా తరువాత కొందరు అనుచరులు హుజూర్ (స)తో ఓ రసూలుల్లాహ్ సజ్దాలో ఏదైన దైవవాణి అవతరించినదా? మీరు చాలా సమయం వరకు సజ్దా చేయడం వలన మీకు ఏమి జరిగిందో అని మాలో భయం కల్గింది అని విన్నవించుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాపై ఎలాంటి దైవవాణి అవతరించలేదు. దేవుని దయ వలన నాకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదు. మా ఈ బాలుడు నా మెడపై కూర్చొని ఉన్నాడు. కావున కొంత సమయం కూర్చొనివ్వు, లేనిచో క్రిందపడిపోతాడు అని భావించాను అని సమాధానం ఇచ్చారు. (ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 18, పుట 633)

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిల ఖిలాఫత్ కాలంలో బాల్యంలో ఉండడం వలన ఇరువురు ఖలీఫాల ప్రేమానురాగాలను, ఆప్యాయతలను కూడ పొందారు. హజ్రత్ ఉస్మాన్ రజి కూడ తమ ఖిలాఫత్ కాలంలో వారి పట్ల ఎంతో ప్రేమగా, గౌరవనీయముగా వ్యవహరించారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలం నాటికి వీరు రజి నిండు యవ్వనంలోకి చేరుకున్నారు. తిరుగుబాటు దారులు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిని చుట్టుముట్టినప్పుడు హసన్ రజి మరియు వారి మిత్రుల బృందం ఎంతో ధైర్యసహసాలకు పాల్పడుతూ ఆయా భయానక స్థితిలో తిరుగుబాటు దారుల ఆగడాలను అడ్డుకున్నారు. పైగా తిరుగుబాటు దారులను హజ్రత్ ఉస్మాన్ రజి ఇంట్లోకి ప్రవేశించకుండ అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారు రజి గాయపడ్డారు కూడ. శరీరమంత రక్తంతో నిండిపోయింది.

(సీరస్సహాబరచయిత మోహియొద్దీన్ అహ్మద్ నద్వీ, సంపుటి 4, పుట 14-15, నాషిర్ఇదారాయే ఇస్లామియాత్ అనార్‌కలీ లాహోర్) (తారీఖుల్ ఖులఫా లిసుయూతి పుట 124, దారుల్ కుతుబుల్ అరబి బెహ్‌రూత్ లిబ్నాన్ 1999)

హజ్రత్ అలీ రజి మృతి చెందిన తరువాత హిజ్రి 40వ సంవత్సరంలో హసన్ బిన్ అలీ రజిను కూడ ఖలీఫాగా ఎన్నుకొని బైఅత్ చేశారు. కొన్ని నెలల తరువాత ముసల్మానులు రక్తపాతానికి గురికాకుండా అడ్డుకోవడానికి , అల్లరులు, అలజడులను అంతమొందించడం కోసం వారు రజి ఖిలాఫత్ నుండి వైదొలుగు తున్నట్లుగా ప్రకటించారు. ఆ బాధ్యతను ముఆవియా లాక్కున్నాడు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు:

" హజ్రత్ హసన్ రజి నా దృష్టిలో చాలా గొప్ప పని చేశారు. అనగా ఖిలాఫత్ నుండి వైదొలిగారు. అంతకు ముందే వేలాది ముసల్మానులు రక్తం చిందించారు. కావున ముసల్మానులు మరల రక్తాన్ని చిందించుటను వారు ఇష్టపడలేదు. అందుకే ముఆవియాకు అప్పగించారు. హజ్రత్ హసన్ రజి చేసిన ఈ పనికి షియ్యా వర్గీయులు బాధపడ్డారు. అందుకే ఇమాం హసన్ రజి చేసిన పనికి అందరు ఆమోదం తెలుపలేదు. కాని మేము ఇరువురిని అంకితభావంతో చూస్తాము. వాస్తవమేమనగా, ప్రతి ఒక్కరిలో వేరు వేరు సామర్థ్యములుంటాయి. హజ్రత్ ఇమాం హసన్ రజి ముసల్మానులు పరస్పరం యుద్ధాలు చేసుకోకూడదని, రక్తపాతాన్ని సృష్టించవద్దని భావించారు. వారు రజి కేవలం శాంతియుత వాతవరణాన్ని నెలకొల్పుటకే ప్రాధాన్యతనిచ్చారు. కాని ఇమాం హుస్సైన్ రజి మాత్రం ఒక మోసగాడి బైఅత్‌చేయుటకు ఇష్టపడలేదు. ఎందుకనగా అలా చేసినచో ధర్మం చెడిపోతుంది. ఇరువురి సంకల్పాలు పవిత్రమైనవే. ఇన్నమల్ ఆమాలు బిన్నియ్యాతి.(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 278-279)

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం మరల ఇలా తెలిపారు:

హజ్రత్ ఇమాం హుస్సైన్ మరియు హజ్రత్ ఇమాం హసన్ రజియల్లాహ్ అన్‌హుమాలు దేవుని ప్రియమైన దాసులని, మహత్యములు గలవారిని, గౌరవ ప్రదనీయులని, పవిత్రులని మరియు మార్గదర్శకులకు నాయకులని తెలియజేయుటలో ఎవరికి అభ్యంతరం ఉంటుంది?.

(తర్యాఖుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 15, పుట364 అనుబంధం)

**ప్రార్థనలు:**

హజ్రత్ హసన్ రజి గారి అత్యంత ప్రీతికరమైన కార్యము దైవారాధనయే. రోజులో అధిక భాగంను వారు ఈ కార్యము కొరకే ఖర్చు చేసేవారు.

అమీరే ముఆవియా ఒక వ్యక్తితో హజ్రత్ హసన్ రజి గారి దినచర్యకు చెందిన వివరాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు ఆ వ్యక్తి ఇలా తెలిపాడు. ఫజర్ నమాజ్ నుండి సూర్యోదయం వరకు వారు ముసల్లాపైనే కూర్చొని ఉంటారు. అప్పుడప్పుడు ఒరిగి కూర్చుంటారు. వచ్చిపోయేవారిని కలుస్తుంటారు. సూర్యుడు పూర్తిగా ప్రకాశించడం ప్రారంభించగానే చాస్త్ నమాజ్ సల్పేవారు. ఆ తరువాత ఉమ్మహాతుల్ మోమినీన్‌లకు సలాంలు తెలుపేవారు. ఆ తరువాత కూడ ఇంటికి వచ్చి మరల మస్జిద్‌కు వెళ్ళేవారు.

మక్కాలో ఉన్నప్పుడు వారు అసర్ నమాజ్ ఖాన కాబాలో సామూహికముగా చదువేవారు. నమాజ్ తరువాత ప్రదక్షణలు చేసేవారు. అబూ సయీద్ రజి ఇలా ఉల్లేఖించారు. హసన్ మరియు హుస్సైన్‌లు ఇమాంతో పాటు ఖాన కాబాలో నమాజ్ సల్పేవారు, ఆ తరువాత హజరే అస్వద్‌ను ముద్దు పెట్టుకునేవారు, 7సార్లు ప్రదక్షణలు చేసేవారు. ఆ తరువాత రెండు రకాతుల నమాజ్‌ను చదువేవారు. వారు ఇరువురు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుటుంబీకులని ప్రజలకు తెలిసిన రోజు నుండి వారి అభిమానులు వారిని మిరుగు పురుగుల వలే చుట్టు ముట్టేవారు. సమూహం వలన దారి నిండిపోయేది. హజ్రత్ హుస్సైన్ రజి ఆ సమూహంలో చిక్కుకునేవారు, హజ్రత్ హసన్ రజి వారిని ఇతరుల సహాయంతో సమూహం నుండి బయటికి తీసేవారు. హజ్రత్ హసన్ రజి ఒక కర్ర దిమ్మపై కఅఫ్ అధ్యాయాన్ని లిఖించారు. ప్రతి రోజు పడుకునే ముందు ఆ అధ్యాయాన్ని పఠించేవారు.

అన్ని రకాల ప్రయాణ జంతువులను అందుబాటులో ఉంచుకునేవారు. కాలి నడకన హజ్ చేసేవారు. ఇమాం నూవి ఇలా వ్రాసారు. ఇమాం హసన్ రజి చాలా హజ్ లను కాలి నడకనే చేశారు. వారు రజి ఇలా తెలిపారు: దేవున్ని కలవడానికి , అతని ఇంటిని చేరుకోవడానికి కాలి నడకన వెళ్ళనిచో నాకు దేవునికి మధ్య అడ్డుతెర ఉన్నట్లుగా అనిపిస్తుంది.

(సీరతుస్సహాబ, సంపుటి 4, పుట 38, రచయిత మొయినొద్దీన్)

**ఆర్థిక త్యాగం:**

హజ్రత్ ఇమాం హసన్ రజి మూడు సార్లు తమ సగం సగం సంపదను దైవ మార్గంలో ఖర్చు చేసినారు. ఈ క్రమంలో వారు ఎంత నిష్టాపరతను పాటించే వారనగా, వారికి ఉన్న రెండు చెప్పులలో ఒక చెప్పును కూడ దైవ మార్గంలో ఇచ్చేవారు. (ఉసదుల్ ఘాబా, ఫి మాఅరుఫతు స్సహాబఅజొద్దీన్ బిల్ అసీర్ అబూల్ హసన్ అలీ బిన్ ముహమ్మద్ జర్జి, సంపుటి 1, పుట 560, ప్రస్తావన హసన్ బిల్ అలీ రజి, ప్రచురణ దారుల్ ఫికర్ ల్లితబాఅతు వన్నషరు వ్వత్తౌజీఉ బేరూత్ లిబ్నాన్ ప్రచురణ 2003)

**హసన్ రజి దానగుణం:**

ఒకసారి ఒక సిరియా వ్యక్తి వారి రజి సన్నిధికి వచ్చి హజ్రత్ అలీ రజిను గూర్చి అసభ్యకరముగా మాట్లాడినాడు. అతడు ఒక సుదూర ప్రాంతానికి వెళ్ళవలసి ఉండెను కాని అతని వద్ద మార్గంలో తినడానికి కావలసిన ఆహార పదార్థాలు లేకుండెను. ప్రయాణించడానికి సాధనం కూడ లేకుండెను. ఈ క్రమంలో అతడు మదీనాకు చెందిన అనేక ప్రజలకు తన దీనస్థితిని గూర్చి విన్నవించుకున్నాడు. కాని ఎవరు కూడ సహాయం చేయలేదు. అప్పుడు ఒక వ్యక్తి అతనికి హజ్రత్ హసన్ రజిను గూర్చి తెలిపారు. ఆ వ్యక్తి హసన్ రజి సన్నిధికి చేరుకొని తన అవసరాలను గూర్చి వివరించుకున్నాడు. హజ్రత్ హసన్ రజి వెంటనే అతని కోసం ఒక ప్రయాణ జంతువును మరియు మార్గంలో భుజించడానికి ఆహార పదార్థాలను ఏర్పాటు చేశారు. ఆపై ఖర్చుల కోసం కొంత నగదును కూడ ఇచ్చారు. మీరు ఆ వ్యక్తికి ఎందుకు ఆయా సౌకర్యాలను సమకూర్చారు?, అతడు మీ తండ్రిని పట్ల అసూయను కల్గియున్నాడు కదా అని ప్రజలు అభ్యంతరాన్ని తెలిపారు. అందుకు వారు రజి నేను నా వంశ మర్యాదలను కాపాడుకోకూడదా? అని సమాధానం ఇచ్చారు.

(తారీఖే మదీనా దిమిష్కస్, ఇబ్నే అసాకిర్, సంపుటి 13, పుట 247, దారుల్ ఫికర్ బెహేరూత్ లిబ్నాన్ 1995)

ఒకసారి వారు రజి మదీనాలోని ఒక ఖర్జూరపు తోట ప్రక్క నుండి వెళ్ళు చున్నారు. ఒక నిగ్రోజాతి సేవకుని చేతిలో ఒక రొట్టే ముక్కను చూశారు. అతడు ఒక ముక్కను స్వయముగా తినేవాడు, మరొక ముక్కను ప్రక్కన ఉన్నటు వంటి కుక్కకు వేసేవాడు. అలా అతడు సగం రొట్టెను ఆ కుక్కకు వేసినాడు. ఆ దృశ్యాన్ని చూసి వారురజి ఆ వ్యక్తిని నీవు ఆ కుక్కను ఎందుకు వెళ్ళగొట్టలేదు? అని అడిగారు. అందుకు ఆ సేవకుడు ఒకవేళ నేను దానిని వెళ్ళగొట్టినచో నా కన్నులు దాని కన్నులను చూడడానికి సిగ్గుపడుతాయి అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు వారు రజి నీవు ఎవరివి? అని అడిగారు. అందుకు ఆ వ్యక్తి నేను ఆబాన్ బిన్ ఉస్మాన్ సేవకుడిని అని సమాధానం ఇచ్చాడు. మరల వారు రజి ఈ తోట ఎవరిది? అని అడిగారు. అందుకు ఆ వ్యక్తి ఈ తోట కూడ ఆబాన్‌దే అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు హజ్రత్ హసన్ రజి ఆ వ్యక్తితో నేను తిరిగి వచ్చేంత వరకు నీవు ఇక్కడి నుండి ఎక్కడికి వెళ్ళకుము అని చెప్పి వెళ్ళిపోయారు. కొంత సమయం తరువాత హజ్రత్ హసన్ రజి తిరిగి వచ్చి నేను నిన్ను కొనుగోలు చేశాను అని ఆ వ్యక్తికి చెప్పారు. అందుకు ఆ వ్యక్తి ఓ నా నాయకుడా! నేను అల్లాహ్ ప్రవక్త మరియు నా నాయకుని పట్ల విధేయత చూపుటకు సిద్ధముగా ఉన్నాను అని విన్నవించుకున్నాడు. అప్పుడు మరల వారు రజి ఇలా అన్నారు. నేను ఈ తోటను కూడ కొనుగోలు చేశాను. నీవు దేవుని మార్గంలో స్వతంత్రుడవు. ఈ తోటను నేను నా తరుపున బహుమానంగా ఇస్తున్నాను తీసుకో అని అన్నారు. అందుకు ఆ సేవకుడు ఓనా నాయకుడా! ఏ మార్గంలో నీవు నన్ను స్వతంత్రుడిని చేశావో ఆ మార్గంలోనే నేను ఈ తోటను కూడ అంకితం చేస్తున్నాను అని తెలిపాడు.

(తారీఖే మదీనతు దిమిష్కస్ ఇబ్నే అసాకిర్ సంపుటి 13, పుట 246, దారుల్ ఫికర్ బేహేరూత్ లిబ్నాన్ 1995)

**మానవ సేవ:**

ఒకసారి ఒక వ్యక్తి హజ్రత్ హుస్సైన్ రజి వద్దకు వచ్చి తమ అవసరాలను తీర్చమని వేడుకున్నారు. ఆ సమయంలో వారు రజి ఏతికాఫ్‌లో కూర్చున్నారు. కావున వారు రజి ఒకవేళ నేను ఏతికాఫ్‌లో లేకున్నచో తప్పకుండా నేను నీతో పాటు వచ్చేవాడిని నీ అవసరాలను తీర్చేవాడిని అన్నారు. ఆ సమాధానం విన్న తరువాత ఆ వ్యక్తి నేరుగా హజ్రత్ హసన్ రజి వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో వారు రజి కూడ ఏతికాఫ్‌లోనే కూర్చొని ఉన్నారు. కాని వారు రజి ఏతికాఫ్ నుండి బయటికి వచ్చి అతని అవసరాలను తీర్చినారు. కొందరు హజ్రత్ హుస్సైన్ రజి గారి మాటలను ప్రస్తావించారు. (అనగా హజ్రత్ హుస్సైన్ రజి ఆ వ్యక్తితో ఏతికాఫ్‌లో ఉన్నాను అని అన్నాడు) అందుకు హజ్రత్ హసన్ రజి ఇలా అన్నారు. దైవ మార్గంలో ఒక మిత్రుని అవసరాలను తీర్చడం ఒక మాసపు ఏతికావ్‌తో సమానం అవుతుంది.

మరొక రోజు వారు రజి ప్రదక్షణలు చేస్తున్నారు. ఆ సమయంలోనే ఒక వ్యక్తి వచ్చితన పని కొరకు రమ్మని వేడుకొనగా వారు రజి ప్రదక్షణలు చేయడం వీడి అతని వెంట వెళ్ళిపోయారు. వారు రజి అతని అవసరాలను పూర్తి చేసి రాగా ఒక అసూయ పరుడు అభ్యంతరం చెప్పాడు. అనగా ఓ అబూ ముహమ్మద్! నీవు ప్రదక్షణలు మధ్యలోనే వదిలి వేశావు, ఫలాన వ్యక్తితో వెళ్ళిపోయావు ఎందుకు? అని అడిగాడు. అందుకు హజ్రత్ హసన్ రజి ఒక వ్యక్తి తన ముస్లిం సోదరుడి అవసరాన్ని తీర్చుటకు వెళ్ళినచో, అతని అవసరాన్ని పూర్తి చేసి వచ్చినచో అలా పూర్తి చేసిన వ్యక్తికి ఒక హజ్ మరియు ఒక ఉమ్రా చేసిన పుణ్యఫలం లభిస్తుందని, ఒక పూర్తి చేయలేక పోయినా కూడ ఒక ఉమ్రా పుణ్యఫలం లభిస్తుందని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన తరువాత నేను ఎందుకు అతనితో వెళ్ళకూడదు ? అని

సమాధానం ఇచ్చారు. ఆపై ఇలా అన్నారు. నేను ఒక హజ్ మరియు ఒక ఉమ్రా పుణ్యఫలాన్ని పొందాను. ఆ తరువాత వారు రజి ప్రదక్షణలను పూర్తి చేశారు.

(తారీఖు మదీనతు దిమిష్క అజ్ ఇబ్నే అసాకిర్, సంపుటి 13, పుట 247, దారుల్ ఫికర్ బెహ్రూత్ లిబ్నాన్ 1995)

**దాతృత్వం, మృదుస్వభావం:–**

హజ్రత్ ఆయిషా సిద్ధీఖా రజి ఇలా తెలిపారు: ఒక వ్యక్తి సిరియా నుండి మదీనాకు వచ్చాడు. ఆపై ఇలా అడిగాడు. ఒకలేత అందమైన గుర్రంపై ఒక అరబి నవయువకుడు సవారిచేస్తూ వెళ్ళుచున్నాడు. నేను నా జీవితంలో అంత గొప్ప అందమైన ప్రయాణికున్ని చూడలేదు. అతని మృదు స్వభావపు నడక నా మనస్సును అతని వైపు ఆకర్షించడమే గాకుండా, అతని గుర్రపు నడక చప్పుడు నా ఆత్మను చలింపజేసింది. ఆ వ్యక్తి ఎవరై ఉంటారు ? అని ప్రజలను అడుగగా, అందుకు ప్రజలు ఆ యువకుడు హజ్రత్ హసన్ రజి బిన్ అలీ రజి అని సమాధానం ఇచ్చారు. మరల ఆ వ్యక్తి ఇలా అన్నాడు. వారి పేరు వినగానే నాలో ఆవేశం కట్టలు తెంచుకున్నది. అసూయ నా అరికాళ్ళ నుండి తల వరకు చేరుకొని నన్ను కాల్చి బూడిదను చేసింది. ఆలీ రజి కుమారుడు ఇలా ఉన్నాడా? అని అనిపించింది. వెంటనే నేను నా సవారి సహాయంతో దారి పట్టుకొని వారి వద్దకు చేరుకొని వారి గుర్రపు కళ్ళేమును పట్టుకున్నాను. ఆపై ఓ సవారి! నీవు అలీ కుమారుడవా? అని అడిగాను. అందుకు హజ్రత్ హసన్ రజి అవును అని సమాధానం ఇచ్చారు. మరల ఆ వ్యక్తి ఇలా తెలిపాడు. అప్పుడు నేను హజ్రత్ అలీ రజిను గూర్చి చాలా చెడుగా మాట్లాడినాను. కాని వారు రజి మాత్రం ఎంతో ఓర్పుతో ఆ మాటాలను వింటూ భరించుతూ వచ్చారు. నేను హజ్రత్ అలీ రజిను దూషించుచున్నా కూడ వారు రజి మాత్రం మౌనంగానే వింటూ ఉన్నారు. వారిని చూసి నాకే సిగ్గు వేసింది. నేను నా దూషణలను ఆపిన తరువాత వారు రజి చిరునవ్వు చిందిస్తూ ఇలా అన్నారు. బహుశా నీవు బాటసారివై ఉండవచ్చును. సిరియా నుండి వస్తున్నావు అనుకుంటాను అని అన్నారు. అందుకు నేను అవును అని సమాధానం ఇచ్చాను. అప్పుడు వారు రజి పదా ముందుకు ఇంటికి రండి, నేను నీకు ఆతిధ్యంను ఇచ్చేదను. నీకు కొంత నగదును ఇచ్చి నీ అవసరాన్ని పూర్తి చేస్తాను అని అన్నారు. ఆ మాటలు విని నేను ఇంకా సిగ్గుతో తల దించుకున్నాను. హజ్రత్ హసన్ రజి సుగుణాలను, ఉత్తమ లక్షణాలను, అలవాట్లను చూసి నేను ఆశ్చర్యపోయాను. వారి మాటలు నన్ను ఎంతగా కలిచి వేశాయనగా, నేను అదుపు చేసుకోలేక పోయాను. అసాధారణ రీతిలో నేను వారి చేతిపై బైఅత్ చేశాను. ఆ తరువాత నుండి నేను అన్నింటికన్న ఎక్కువగా నేనువారినే అభిమానించసాగాను. (సాఅదతుల్ కోనైన్, ఫి ఫజాయిలుల్ హుస్నైన్, రచయిత ముఫ్తి ముహమ్మద్ కరామ్మద్దీన్ పుట 84, ఖాదిరి రిజ్వీ కుతుబ్ఖాన లాహోర్ 2010)

**హజ్రత్ హసన్ రజియల్లాహ్ తాలా అన్హు గారి క్షమాగుణం:–**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "చెప్పుకోవడం జరుగుతుందేమనగా, ఇమాం హసన్ రజియల్లాహ్ అన్హు వద్ద ఒక సేవకుడు ఉ ండేవాడు. అతడు ఒకసారి ఒక టీ కప్పును తీసుకవచ్చాడు. అతని నిర్లక్ష్యం వలన ఆ టీ కప్పు వారి రజితలపై పడిపోయింది. వారు రజి బాధతో ఆ సేవకుడి వైపు కన్నేర చేసి చూశారు. ఆ సేవకుడు చాలా నెమ్మదిగా వల్ కాజిమీనల్ ఘైజ (ఆలే ఇమ్రాన్:135) చదివాడు. ఆ సూక్తిని విని ఇమాం హసన్ రజియల్లాహ్ అన్హు కజ్జమ్తు అని అన్నారు. ఆ సేవకుడు మరల వల్ ఆఫీన ఇనిన్నాసి (ఆలే ఇమ్రాన్: 135) అని చదివాడు. కజమ అనగా మానవుడు కోపాన్ని అణిచి వేసుకుంటాడు, దానిని బయటికి కనపడనివ్వడు. కాని మనస్సు మాత్రం సంతృప్తి చెందదు. అందుకే అఫూ అనే నిబంధనను విధించడం జరిగింది. అందుకు హసన్ రజి నేను క్షమించాను అని అన్నారు. అప్పుడు ఆ సేవకుడు వల్లాహు యుహిబ్బుల్ ముహ్సినీన్ అనగా తమ కోపాన్ని అణిచివేసుకొని, క్షమించిన తరువాత సత్కార్యము చేయువారే దేవుని ప్రీతి పాత్రులకు అర్హులవుతారు అని చదివాడు. అందుకు హజ్రత్ హసన్ రజి వెళు ్ళము నేను నిన్ను వదిలి వస్తున్నాను అని అన్నారు. సన్మార్గులు ఇలాంటి ఆదర్శాలనే ప్రదర్శిస్తుంటారు. ఒక టీ కప్పు తలపై పడవేసి స్వతంత్రతను పొందుతారు. కావున ఇప్పుడు చెప్పండి ఈ ఆదర్శం శ్రేష్టమైన విధానాలను అనుసరించడం వలన కలుగలేదా?." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 115, ప్రచురణ రబ్వా)

**హసన్ మరియు హుస్సైన్‌ల దార్శనికంతోనే జమాఅత్ అభ్యునతి సాధ్యం:–**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా ఇలా తెలిపారు " గత ప్రవక్తల జమాఅత్‌లు చేసినట్లుగా త్యాగాలు చేయవలసి ఉంటుందని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు కూడ అల్లాహ్ తాలా పదే పదే తెల్పుచూ వచ్చాడు. ఈ క్రమంలోనే హుజూర్ (అ) ఒక దివ్య స్వప్నంను చూసి ఇలా తెలిపారు. నేను నిజామొద్దీన్ ఇంట్లోకి ప్రవేశించుచున్నాను. నిజామొద్దీన్ అర్థమేమనగా ధర్మపు వ్యవస్థ. ఆ దైవ స్వప్నపు అర్థమేమనగా చివరికి ఒక రోజు తప్పకుండా అహ్మదియ్య జమాఅత్ ఒక పటిష్టమైన వ్యవస్థ గల ధర్మముగా మారుతుంది. ప్రపంచపు అన్ని వ్యవస్థలపై ఆధిక్యతను చూపుతుంది. కాని ఈ ఆధిక్యత ఎలా చేకూరుతుంది?. దానిని గూర్చి ఆ దైవ స్వప్నంలోనే ఇలా తెలిపారు. మేము ఆ ఇంట్లోకి కొన్ని హసన్ విధానాల ద్వారా మరికొన్ని హుస్సైన్ విధానాల ద్వారా ప్రవేశించెదము. (తజ్కిరహ్, ఎడిషన్ 2, పుట 788–789) హజ్రత్ హసన్ రజి సంధి ద్వారా విజయాన్ని సాధించారని, హజ్రత్ హుస్సైన్ రజి వీరమరణం ద్వారా విజయాన్ని సాధించారని ఈ ప్రజలందరికి తెలుసు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ముందుగానే తెల్పడం జరిగింది. అదేమనగా, ధార్మిక వ్యవస్థ స్థాయికి జమాఅత్ చేరుకుటుంది. కాని కొంత మేరకు సంధి చేసుకుంటూ, ప్రేమానురాగాలతో మరి కొంత మేరకు త్యాగాలు వీరమరణాల ద్వారా చేరుకుంటుంది. కావున మనలో ఎవరైన ఒడంబడికలు, ప్రేమానురాగాలు లేకుండానే మన జమాఅత్ అభివృద్ధి చెందుతుందని భావించేవారు తప్పుగా ఆలోచిస్తున్నారు. అదే విధముగా త్యాగాలు, వీరమరణాలు లేకుండా ఈ జమాఅత్ అభివృద్ధి చెందుతుందని భావించేవారు కూడ తప్పుగా ఆలోచిస్తున్నారు. మనం అప్పుడప్పుడు సంధితో, పరస్పర ప్రేమానురాగాలతో మరి కొన్ని సందర్భాలలో హుస్సైన్ రజి విధానాలను అనుసరించ వలసి ఉంటుంది. అనగా కొన్ని సందర్భాలలో మనం శత్రువుల ముందు చనిపోవుటకు సిద్ధముగా ఉండాలి కాని వారి షరతులను అంగీకరించ కూడదు. ఈ రెండు విధానాలు మన జీవితంలో ఉన్నాయి. అంతేగాని కేవలం మసీహ్ విధానం గాని, కేవలం మహ్ది విధానం గాని కావు. ఒక మధ్య మార్గమును మనం అనుసరించాలి. ఒక విజయం శాంతి ఒడంబడికలు, ప్రేమాను రాగాలద్వారా లభించును, మరొక విజయం త్యాగాలు ద్వారా లభించును. ఆ తరువాతయే జమాఅత్ నిజామొద్దీన్ ఇంట్లోకి ప్రవేశించును. అప్పుడే నిజమైన విజయం లభించును." (తఫ్సీరే కబీర్ , సంపుటి 7, పుట 583)

**సీరత్ హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి:–**

హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి దైవ వాణి మేరకు ఖమరుల్ అన్బియాగా పిలువడుచున్నారు. 20 ఏప్రిల్ 1893లో వీరు రజి జన్మించారు. మరియు 2 సెప్టెంబర్ 1963లో మృతి చెందారు. ఈ ముప్పాతిక శతాబ్ద కాలంలో వారు రజి ప్రవక్తలు అలైహిముస్సలాంల వైభవస్థాపన కోసం, వారి తేజస్సును అనుసరింపజేస్తూ, వ్యాపింపజేస్తూ దాని ఆధారముగా కష్టజీవులకు జాబిల్లి చల్లదనాన్ని అందిస్తూ వాస్తవ రూపంలో తాము ఖమరుల్ అన్బియా అని నిరూపించుకున్నారు.

ఖమరుల్ అన్బియా అనగా ప్రవక్త తేజస్సును పొందువారని అర్థం.వారి వైభవాన్ని, సుగుణాలను విస్తరిపంజేయువారని, వారి తేజస్సులో జీవితాన్ని జీవించు వారని అర్థం. కావున వారు రజి కూడ అలాగే జీవించారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రి గారి నిష్టాపరత ఎన్నో కోణాల నుండి ఎంతో స్పష్టముగా బహిర్గతం అవుతుంది. వినయ, విధేయతలు, నిస్వార్థరముగా, స్వీయప్రీతికి దూరంగా, ఆహారం, పానియాలు, దుస్తువులు, అన్ని ఒక ఆకర్షనీయమైన సాధారణతకు ఉదాహరణ. ఈ ప్రాపంచిక జీవితాన్ని కేవలం పరలోకం కొరకే జీవించడం. ధార్మిక సేవకోసం అంకితం చేయడం, బాధలను సంతోషంతో భరించడం, సహనం, నిశ్చలత్వంనకు ఉన్నత ఆధర్శముగా నిలవడం. మానవజాతిపట్ల సానుభూతితో నిండిఉండడం. దైవ స్మరణను ఆహార్యముగా మల్చుకోవడం, దైవాభిమానంతో నిండుగా నిండి ఉండడం. ఈ నిష్టాపరత అంతయు అల్లాహ్ మహత్యము వలనే వారిలో కనువిందు చేసేవి.

హజ్రత్ మియాఁ సాహెబ్ గారి పవిత్రమైన జీవితాన్ని ఆధ్యాయణం చేసినచో ఎంతో స్పష్టముగా తెలియునట్టి విషయమేమనగా, హజ్రత్ మియాఁ సాహెబ్ గారు తమ జీవితపు ప్రతి క్షణంను మరియు దేవుడు అందించిన సామర్థ్యాలన్నింటిని కేవలం ధార్మిక సేవ కోసమే అంకితం చేశారు. వారి ధార్మిక సేవలు తమలో ఒక తేజస్సును కల్గియున్నాయి. విజ్ఞానపరంగా రెండు పదలు సంఖ్యలో పుస్తకాలు, సంచికలు, అమూల్యమైన ఆధ్యాత్మిక మరియు అద్వితీయమైన విజ్ఞానంతో నిండి యున్నాయి. అవన్నియు వారి పెన్ను యొక్క మహత్యములు. జమాఅత్ సభ్యుల శిక్షణ కోసం పత్రికలలో చిన్న చిన్న ఆంశాలను నిరంతరం వ్రాసేవారు. నవ యువకులను, మరియు జమాఅత్ సభ్యులను ఇరు పక్షాల వారిని సామూహికముగా ధార్మిక సేవ చేయమని, ప్రత్యేకించి రచన పరమైన సేవలందించాలని ప్రోత్సహించే

వారు. తమ విలువైన సూచనలను, సలహాలను వారికి ఇచ్చేవారు. ప్రతి ఒక్కరి జీవితంలో ప్రత్యేక ఆసక్తిని చూపిస్తు ఎంతో ప్రేమతో, అభిమానంతో ఇలా అనేవారు. ధార్మిక సేవ చేయని సేవకునికి ఏ మాత్రం విలువ ఉండదు. మొత్తానికి వారుతమ సామర్థ్యాలన్నింటిని తమ సమయం మొత్తాన్ని ధర్మము మరియు దేశం, జాతికి అన్ని విధాలుగా సేవ చేయుటకు అంకితం చేశారు, మానవ సమాజం పట్ల సానుభూతిని ప్రదర్శించారు.

నవ యువకుల కోసం, సేవకుల కోసం, జీవిత సమర్పితుల కోసం వారు ఒక సజీవ చిత్రం లాంటివారు. అనారోగ్య కారణాలు న్నప్పటికి, జబ్బు వలన బాధ ఉన్నప్పటికి వారు ఎంతో అభిమానంతో సేవ చేయడంలో నిమగ్నమై ఉండేవారు. రాబోవు తరాల వారి కోసం వారు రజి ఒక ఆదర్శవంతమైన ఉదాహరణ. శిక్షణ విషయంలో హజ్రత్ మియాఁ సాహెబ్ గారు ఎక్కువగా సాధారణ భాషను ఉపయోగించేవారు. ఖమరుల్ అన్బియా బిరుదులోకూడ ఇటువైపు సంకేతం గలదు.

**దైవాభిమానంను వ్యక్తీకరించు విధానం**(బిస్మిల్లాహ్ వ్రాయాలని సూచించడం, ప్రతి పనిని అల్లాహ్ పేరుతో ప్రారంభించాలని సూచించడం):

ముకర్రం ముఖ్తార్ అహ్మద్ హాష్మి గారు నజారత్ ఖిద్మతే దర్వేషాన్ గారు ఇలా వ్రాసారు: ఒకసారి నేను హజ్రత్ మియాఁ సాహెబ్ రజియల్లాహు అన్హు గారి ఇంటికి కార్యాలపు లేఖలను తీసుకొని వెళ్ళాను. వారు రజి పనిని ముగిస్తున్న సమయంలో ఇలా అన్నారు. నా పెన్ను ముక్కు చెడిపోయింది. కావున మీరు వెళ్ళి బాజార్ నుండి నీ కోసం ఒక క్రొత్త పెన్నును తీసుకొని రమ్ము అని అన్నారు. కావున నేను బాజార్నుండి రెండు మూడు పెన్నులను తీసుకవచ్చాను. వారు రజి వాటిలో నుండి ప్రతి పెన్నుతో ఒకదాని తరువాత మరొకటితో ఒక పేపరుపై ఏదో వ్రాసారు. ఆ తరువాత ఒక పెన్నును ఇష్టపడ్డారు. ఆ తరువాత వారు రజి ఆ పెన్నుతో వ్రాసిన పదాలను కూడ చూపించారు. నేను ఆ కాగితాన్ని చూడగా అందులో ఎన్నో సార్లు బిస్మిల్లాహ్ అని వ్రాసి ఉన్నది. ఆపై వారు రజి ఇలా అన్నారు. నేను ఎప్పుడు పెన్నును కొనుగోలు చేసిన ఎప్పుడు ముందుగా బిస్మిల్లాహ్ అనియే వ్రాస్తాను. ఒక పెన్నును కొనుగోలు చేసినప్పుడు, అది ఎలా వ్రాస్తుందో చూడాలను కున్నప్పుడు మరేదో వ్రాసేబదులు, అనవసరముగా గీతలు గీసే బదులు, అల్లాహ్ పేరుతో ప్రారంభించడం మంచిదే కాదా! అని తెలిపారు. అదే విధముగా ఖాదియాన్ బృందాలను గూర్చి ప్రభుత్వ కార్యాలయాలకు లేఖలు వ్రాయునప్పుడు కూడ ముందుగా బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం , నహ్మదుహూ వ నుసల్లి అలా రసూలిహిల్ కరీం అని వ్రాయండి అని కూడ కార్యాలయానికి చెందిన సిబంద్ది మొత్తానికి మార్గదర్శకాలు ఇచ్చారు.

**రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల అభిమానం:-**

ఒకసారి హజ్రత్ మియాఁ సాహెబ్ గారు నాకు ఒక అంశంను గూర్చిన పీఠికను తయారు చేయమని చెప్పారు. అందులో ఒక వాక్యము హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నేను త్వరలో సల్లల్లాహు అలైహి వసల్లం వ్రాయడానికి బదులుగా కేవలం సల్లం అని వ్రాసాను. మియాఁ సాహెబ్ గారు సంతకం చేసేటటప్పుడు సల్లం అని వ్రాయడం సరికాదు. ఇంత పెద్ద వ్యాసాన్ని వ్రాసినప్పుడు కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు ముందు ఈ సంక్షిప్త అక్షరాలు ఎందుకు ? అని తెల్పుచూ స్వయముగా తమ పెన్నుతో పూర్తిగా సల్లల్లాహు అలైహి వసల్లం అని వ్రాసారు. ఆ తరువాత నేను ఎన్నడు కూడ సల్లం అని వ్రాయలేదు. ఆ సందర్భములో మియాఁ సాహెబ్ గారు మరల ఇలా తెలిపారు. ముహమ్మద్ అనే పేరును ఆంగ్లంలో సంక్షిప్తముగా ఎంఎచ్డి అని వ్రాయడం కూడ ఇష్టం లేదు. ఇలా ఎంఎచ్డి వ్రాసినట్లుగా చూసినచో నాకు చాలా బాధ కల్గుతుంది. ఇలాంటి దుర్భర సాంస్కృతిని ఎవరు ప్రారంభించారో తెలియదు. సంక్షిప్త పదాలన్నికేవలం ముహమ్మద్ పేరుకే చాలా ఎక్కువగా వాడుతుంటారు అని అన్నారు.

ఒకసారి హజ్రత్ మియాఁ సాహెబ్ గారు పాకిస్తాన్ గాకుండా బయటి దేశాలకు చెందిన ముబల్లిఘ్లకు కార్యాలయము ప్రచురించిన లేటర్ ప్యాడ్లో గాకుండా తెల్లటి పేపరులో ఉత్తరం వ్రాయించారు. నేను ఆ ఉత్తరంను బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం , నహ్మదుహూ వ నుసల్లి అలా రసూలిహిల్ కరీం వస్సలాతు వస్సలాము అలా అబ్దిహిల్ మసీహుల్ మౌవూద్ అని ప్రారంభించాను. సంతకం చేసేటప్పుడు నాతో ఇలా అన్నారు. మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు స్వలాతు మరియు సలాం రెండు పదాలను వ్రాసారు. కాని హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కు కేవలం స్వలాతు అని మాత్రమే వ్రాసారు. ఈ పద్ధతి సరికాదు. వారు యజయాని, వీరు సేవకులు. ఈ ప్రాంతంలో కేవలం వ అలా అబ్దిహిల్ మసీహిల్ మౌవూద్ అని వ్రాసినచో సరిపోతుంది అని అన్నారు. ఒకవేళ వేరుగా ఎక్కడైన వ్రాసినచో అప్పుడు వస్సలాతు వస్సలాం అని వ్రాయడంలో ఎలాంటి అభ్యంతరం లేదు అని కూడ అన్నారు.

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ పట్ల అభిమానం:-**

ముఖ్తార్ హాష్మి గారు మరల ఇలా తెలిపారు: మియాఁ సాహెబ్ గారు తమ స్వంత ఇంటిని అల్ బుష్రా ను నిర్మించినప్పుడు వారు సదర్ అంజుమన్ అహ్మదియ్యా క్వార్టర్ను వదిలి వేసి అక్కడికి వెళ్ళిపోయారు. ఆ సమయంలో ఇలా అన్నారు: నేను ఈ ఇంట్లోనే ఉండాలని నా మనస్సు కోరుకుంటుంది. ఇక్కడి నుండి మేము హజ్రత్ గారికి సమీపంలో ఉంటాము. అక్కడి నుండి దూరంగా ఉంటాము . ఇది ఒక చిన్న వాక్యమే అయినప్పటికి హజ్రత్ మియాఁ సాహెబ్ గారికి హజ్రత్ అమీరుల్ మోమినీన్ పట్ల ఎంతటి అభిమానం ఉన్నదో, ఈ కొద్ది పాటి దూరం కూడ వారికి ఎంతటి భారంగా ఉన్నదో మనం అర్థం చేసుకోవచ్చును.

**జీవిత చరిత్రకు చెందిన కొన్ని అంశాలు:**

మరొక ముఖ్యమైన విషయమేమనగా, ఖమరుల్ అన్బియా హజ్రత్ సాహెబ్జా మిర్జా బషీర్ అహ్మద్ గారి తలుపులు ఆపదలో ఉన్నవారికి, నిస్సహాయుల కొరకు ఎల్లప్పుడు తెరిచి ఉండేవి. చాలా మంది పేద విద్యార్థులు పుస్తకాల కోసం, ఫీజుల కోసం తమ అభ్యర్థనలను తీసుకవచ్చేవారు. హజ్రత్ మియాఁ సాహెబ్ గారు తగిన స్థాయిలో సహకారం అందించేవారు.

పాకిస్తాన్లో ఖాదియాన్లో ఉన్నటు వంటి దర్వేషుల కుటుంబీకుల కోసం వారు తండ్రిలాగా వ్యవహరించేవారు. ఒకవేళ ఏ దర్వేష్ పిల్లలైనా వారి సన్నిధికి వచ్చి తమ సమస్యలను వెళ్ళబుచ్చినచో వారి కష్టాలను విని మియాఁ సాహెబ్ గారి హృదయం కరిగిపోయేది. వారు రజి వారి సమస్యలకు పరిష్కారంను కూడ చూపేవారు. అందుకోసం దుఆలు చేసేవారు. తద్వారా వారి పెదరికం కూడ దూరమయ్యేది.

**హజ్రత్ ఖమరుల్ అన్బియా మరియు జీవిత సమర్పితులు:**

ముహతరం మౌలానా ముహమ్మద్ మునవ్వర్ సాహెబ్ ఆఫ్రీకా ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు: నవంబర్ 1952లో నేను సెలువులపై పాకిస్తాన్కు వెళ్ళినప్పుడు అనుకోకుండా మస్జిద్ ముబారక్ రబ్వా సమీపంలోనే హజ్రత్ మియాఁ సాహెబ్ గారిని కలుసుకున్నాను. ఆ సమయంలో కరాచలనం చేయుభాగ్యం లభించినది. ఆపై వారితో నేను తూర్పు ఆఫ్రికాలో నాలుగు సంవత్సరాలు జమాఅత్ సేవ చేసిన తరువాత ఇప్పుడు పాకిస్తాన్కు వచ్చాను అని విన్నవించుకున్నాను. నా మాట వినడంతోనే హజ్రత్ మియాఁ సాహెబ్ గారు నన్ను ఆలింగనం చేసుకున్నారు. మంచి చెడులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో లభించిన ఆలింగనపు మాధుర్యం వర్ణణాతీతం. బహుశా హజ్రత్ మియాఁ సాహెబ్ గారికి నేను తెలిసి ఉండదు. నా తల్లిదండ్రులు కూడ ఎలాంటి ప్రత్యేకమైన ధార్మిక సేవ చేయలేదు. అందువలనే హజ్రత్ మియాఁ సాహెబ్ గారికి నేను తెలియదు. అదే విధముగా వీధిలో కనిపించిన వారందరిని ఆలింగనం చేసుకొనే అలవాటు కూడ హజ్రత్ మియాఁ సాహెబ్ గారికి లేదు. వారి వ్యక్తిత్వ ప్రభావం వలన నేను కూడ త్వరగా వారిని ఆలింగనం చేసుకోవడానికి ప్రయత్నించలేదు. కాని నేను నాలుగు సంవత్సరాలుగా ఆఫ్రీకాలో జమాఅత్ సేవ చేస్తున్నాను అని తెలుపగానే వారు నన్ను ప్రోత్సహిస్తూనే ఒక విధముగా నాపై దేవుని ప్రీతి కొరకు అభిమానంను వ్యక్తపరిచారు. ఈ అభిమానం నా జీవితపు జీవనాధారంగా మారిపోయింది. ధార్మిక సేవ చేయు యువకులందరి పట్ల మన ప్రియమైన మియాఁ సాహెబ్ గారికి చాలా ప్రేమాభిమానాలు ఉన్నాయి. వారి కొరకు దుఆలు కూడ చేస్తారు.

మరల ముహ్తరం మౌలాన ముహమ్మద్ మునవ్వర్ గారు ఇలా వ్రాసారు: ఆగష్టు 1960లో ఈ భవదీయుడు 8 సంవత్సరాల తరువాత మరల రబ్వాకు వచ్చినప్పుడు హజ్రత్ అఖ్దస్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి చేతిని ముద్దాడిన తరువాత హజ్రత్ మియాఁ సాహెబ్ గారిని పలకరించడానికి వెళ్ళాను. వారి సేవకుడు అజీజం ముహమ్మద్ షరీఫ్ సాహెబ్ ఆఫ్ దేరోవాల్ గారు వారికి సమాచారాన్ని అందించారు. ఆపై హజ్రత్ మియాఁ సాహెబ్ గారి ఆరోగ్యం బాగా లేదు కావున ఈ రోజు పలకరించడం కుదరదు అనే సందేశాన్ని తీసుకవచ్చారు. నేను తిరిగి వెళ్ళుతున్నాను. నేను సరిగా నాలుగు అడుగులు కూడ వేయలేదు. అంతలోనే మరొక సేవకుడు పరుగెత్తుకుంటూ వచ్చి హజ్రత్ మియాఁ సాహెబ్ మిమ్ములను గుర్తుచేసుకుంటున్నారు అని అన్నాడు. నా సంతోషానికి హద్దులు లేవు. లోనికి వెళ్ళిచూడగా హజ్రత్ మియాఁ సాహెబ్ గారు అనారోగ్యంతో మంచంపై పడుకొని ఉన్నారు. ఎరుపు పసుపు మిశ్రమ రంగులో ఉన్నారు. ముఖము వాడిపోయి,

చింతలో ఉన్నట్లుగా ఉన్నారు. తమ ప్రక్కనే కూర్చొమని అనుమతించారు. ఆపై ఇలా అన్నారు. “ రాత్రి వేళ ఉమ్మే ముజఫర్‌కు దెబ్బ తగలడం వలన రాత్రి మొత్తం నిద్రపోలేదు. వారి ఆందోళన కారణంగా నాకు కూడ నిద్ర పట్టలేదు. ఒక వృద్ధాప్యం మరొక ప్రక్క ఆందోళన. ఆ పదాలు వినడంతో నాకు చాలా సిగ్గు వేసింది. అనవసరంగా వారి విశ్రాంతికి భంగం కల్గించాను అని అనుకున్నాను. వాస్తవానికి ఆ ఘటన గూర్చి నాకు తెలియనే తెలియదు. తరువాత అల్ ఫజల్‌లో ప్రచురించిన కథనము ద్వారా తెలిసిందేమనగా, స్నానాల గదిలో కాలు జారి పడిపోవడం వలన కాలు విరిగింది. అల్లాహ్ అల్లాహ్ నేను ఎక్కడ బాధ పడుతానో అని వారు తమ బాధను మర్చిపోయారు. నిజానికి ఆ సమయంలో పలకరింపు లేకపోయిన బాగుండేది. ఆ రోజు కాకపోయినచో 10 సార్లు వారి ఇంటికి వెళ్ళిన నాకు ఎలాంటి బాధ , ఇబ్బంది ఉండేది కాదు. ఆ పలకరింపు తరువాత నేను వారికి ఒక చిన్న బహుమానంను అందించగా వారు మీరు ధార్మిక సేవకులు అని దీనిని నీ వద్దనే దాచుకో అని తిరిగి ఇచ్చారు.

**ఉర్దూలో గొప్ప వ్యాసకర్త:-**

హ్రజత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారి విజ్ఞాన సంపద నుండి అనుగ్రహాన్ని పొందునట్టి జమాఅత్ ఎంత గొప్ప దిగ్గజ రచయితలకు జన్మనిచ్చిందనగా వారు ఈ మైదానంలో వారి బాధ్యతలను నూటికి నూరు శాతం నెరవేర్చారు. అట్టి దిగ్గజ రచయితల పేర్లలో హ్రజత్ మియాం బషీర్ అహ్మద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి శుభప్రదమైన పేరు కూడ గలదు. వారు తమ జ్ఞాపకార్థంగా ఉర్దూకు చెందిన అనేక రచనలు చేసి చిరస్థాయిగా మిగిలిపోయే లిటరేచర్స్‌ను వదిలి వెళ్ళారు. వారి పెన్ను ద్వారా “ సీరత్ ఖాతముస్నబియ్యీన్ (స)” ను రచించారు. ఎంతో చారిత్రాత్మక గ్రంథము ఇది. అదే విధముగా ఎంతో విలువైన ఇతర ఉర్దూ రచనలను కూడ వారు రచించారు. హ్రజత్ మియాం సాహెబ్‌కు అల్లాహ్ తాలా ఒక ప్రత్యేక నేర్పును అనుగ్రహించాడు. వారి రచనలను రంగు రంగుల పూలు గల ఒక బృంధావనంగా పోల్చవచ్చును. పదాల కలయిక, రచనల శైలి, అనార్గళ సరళి, ఉచ్చరణల పరంపర అంకితం. పదాల అందమైన అమరిక, ఇష్టమైన క్రమబద్ధీకరణ, సామేతలు, ఉదాహరణలు వంటివి వారి రచనల ప్రత్యేతలు.

సయ్యదినా హ్రజత్ బానియే సిల్‌సిలా అహ్మదియ్య గారు మృతి చెందిన సమయంలో జమాఅత్‌పై ఒక కొండ పడినట్లుగా ఉన్నది. అట్టి క్లిష్ట పరిస్థితులో జమాఅత్ సభ్యుల మనోభావాలను పదిల పరుస్తూ హృదయాలను హత్తుకునే పదాలలో ఇలా తెలిపారు:

“ఈ వార్త జమాఅత్ సభ్యులను నిస్సందేహముగా బాధలోకి నెట్టి వేసింది. వారి దృష్టిలో ప్రపంచం అంధాకారంలో మునిగిపోయింది. ఒక విధముగా చూసినచో ప్రతి సభ్యుడి గుండె పగిలినంత పని అయింది. ప్రతి ఒక్కరి కన్నులు తమ ప్రియతమ నాయకుని మరణ వార్త వలన కన్నీరు కార్చాయి. దూరమైన బాధతో ప్రతి ఒక్కరి మనస్సులు తల్లడిల్లిపోతున్నాయి. ”

భావాల ప్రపంచం మూడు జ్ఞానేంద్రియాలకే ముడిపడి ఉన్నది. మనస్సు, కన్నులు, గుండె. వారు ఆ ముడింటి పరిస్థితిని ఎంత గొప్పగా, ఎంత సంక్షిప్తముగా , ఎంత అద్భుతముగా వివరించారో చూడండి. మరల వారు ఇలా తెల్పుచున్నారు.

“ప్రజలలో అధికులు పసి పిల్లల వలే ఎక్కిఎక్కి పడి ఏడ్చారు. కొందరు మాత్రం వారి ప్రియతమ నాయకుడు, ఇమాం, కంటి వెలుగు, హృదయ తేజస్సు, జీవిత సహాయకుని మరణంను తట్టుకోలేక పోయారు. వారి ఉనికిని ప్రకాశింపజేయు నక్షత్రం వారి నుండి నిజంగా దూరమైంది.”

ప్రియమైన ఇమాం, ప్రీతికరమైన నాయకులు, వర్ణాల తేజస్సు, మనో మాధుర్యం, జీవన ప్రధాత, ప్రకాశించు నక్షత్రం వంటి పదాలు ఇమాం జమాఅత్ పట్ల వారికి ఉన్నటు వంటి, ఉండునట్టి వారి వర్ణణాతీతమైన అభిమానంను బహిర్గతం చేస్తున్నాయి. ఎక్కడి నుండి ఆ పదాలను తీసుకవచ్చారో, ఏ విధముగా వాటిని అమర్చినారో , ఏ విధముగాఅవి ఆధ్యాత్మిక పరమైన మాధుర్యాన్ని సృష్టించాయో చూడండి.

మరల ఈ దృశ్యాన్నే మరొక కోణంలో చూపుతూ ఇలా తెలిపారు:

“ హ్రజత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం మరణ వార్త శత్రవులకు తెలిసినప్పుడు……… వారు మా ముందుర నిలబడి సంతోషంతో పాటలు పాడినారు. ఆనందంతో గంతులేశారు. శోక పూరిత నినాదాలు చేశారు, కల్పిత జనాజను తయారు చేసి విధి విధి ప్రదర్శనలు చేసి, ర్యాలీలు తీశారు. ”

ఈ పదాలు ఆ నాటి దృశ్యాలను పూర్తి స్థాయిలో పాఠకుల మేధస్సులో కదలాడుతాయి. ఇదే ఒక గొప్ప రచయిత యొక్క ప్రత్యేకత.

మరల వారు జమాఅత్‌కు హితబోధ చేస్తూ ఇలా అన్నారు: “ మన దు:ఖ భరిత కన్నులు ఆయా దృశ్యాలను చూశాయి. మన గాయపడిన కాలేయాలు యదలో రక్తంలా కరిగి గడ్డకట్టుకపోయాయి. అయినా కూడ మనం వారి దౌర్జన్యాలను సహనంతో భరించాము……..మనం రాబోవు తరాల వారికి కూడ తెల్పునదేమనగా, వీరు ఆ తరాల వారే, నిశ్చయముగా వీరి తలలపైనే చక్రవర్తుల కిరీటంను ధరింప జేయబడును. అల్లాహ్ తాలా మీకు ప్రపంచంలో అధికారంను అప్పగించినప్పుడు , మీరు మీ శత్రువుల తలలను కాళ్ళ క్రింద నలుపు అవకాశం లభించినప్పుడు, మిమ్ముల అడ్డుకునే శక్తి ఎవరికి లేకునప్పుడు మీరు మీ పూర్వికులపై చేయబడిన దౌర్జన్యాలను గుర్తుచేసుకొని మీ రక్తాన్ని మరిగించుకోకుము. మనం బలహీన స్థితిలో ఉన్నప్పుడు ఎలా ఉన్నామో గుర్తు తెచ్చుకోండి. తద్వారా శత్రువులు వీరు బలహీనంగా ఉన్నప్పుడు అణిగిమణిగి ఉండేవారు, కాని వీరికి బలం చేకూరినప్పుడు ప్రతీకారం తీర్చుకోవడానికి ముందుకు వస్తున్నారు అని అనుకోకూడదు. మీరు ఆ సమయంలో కూడ సహనంను పాటించుము. మీ ప్రతికారాన్ని అల్లాహ్‌కు అప్పగించుము. మనం మన తరలవారికి దేవుని స్వచ్ఛమైన మసీహ్ యొక్క కరుణా, దయానుగ్రహాలతో కూడిన సందేశాన్ని అందించాము అని ఆకాశం ఎల్లప్పుడు మీకు సాక్షిగా నిలవాలి.

హ్రజత్ చౌద్రీ ముహమ్మద్ జఫరుల్లాహ్ ఖాన్ గారు ఇలా వ్రాసారు: ఈ భవదీయుడు ఈ కొన్ని మాటలనే వ్రాస్తున్నాడు. హ్రజత్ సాహెబ్జాదహ్ సాహెబ్ గారు చేసిన ఒక గొప్ప సేవను గూర్చి సంక్షిప్తముగా తెల్పుచున్నాను. హ్రజత్ సాహెబ్జాదహ్ గారు తమ జీవితం మొత్తంను మానవ సేవకు, ఇస్లాం మరియు జమాఅత్ సేవకే అంకితం చేశారు. ఏదో ఒక విధముగా వారికి సేవ చేయు భాగ్యమును అల్లాహ్ అనుగ్రహించాడు. అట్టి భాగ్యం నుండి పూర్తి ప్రయోజనాన్ని పొందుతూ ఎంతో ఉత్సాహంగా, ప్రాణం పెట్టి ఇస్లాం మరియు అహ్మదియ్యత్ పటిష్టత కొరకు ఎన్నో గొప్ప గొప్ప అరుదైన సేవలను అందించారు. వాటిలో విద్య, విజ్ఞానం, శిక్షణలు, సుగుణాల అనుగ్రహం ఎల్లప్పుడు కొనసాగుతూనే ఉంటాయి. ఇవియే వారి నిజమైన జ్ఞాపకాలు. కాని వాటి అన్నింటికన్న చాలా ముఖ్యమైన ప్రధానమైన సేవ త్యాగం ఏమిటినగా, హ్రజత్ అమీరుల్ మోమినీన్ అల్ ముస్లేహ్ మౌవూద్ రజి అనారోగ్యంగా ఉన్న సమయంలో ఏ విధమైన సహాయాన్ని కోరిన ఎంతో ఉత్తమముగా, నిస్వార్థముగా, పూర్తి మహత్యముతో పూర్తి చేశారు. ఈ కాలం జమాఅత్ కొరకు మరియు స్వచ్ఛత గల సేవకుల కొరకు అందరిని మించి హ్రజత్ సాహెబ్జాదహ్ గారి కొరకు సహనం పాటిస్తూ, బాధను దిగ మింగుకొని, నిస్వార్థతతో దైవ ప్రీతిని ఆశిస్తూ ఉన్నారు. ఈ మధ్య కాలమంతయు వారు తమ శరీరాన్ని, తమ ఆత్మను, తమ శక్తి సామర్థ్యాలను, తమ తెలివి తేటలను, తమ సౌకర్యాలను, తమ సమయాన్ని, తమ సంకల్పాలను, తమ ఆరోగ్యాన్ని, తమ జీవితాన్ని దేవునికి అప్పగించారు. ఇది వారి ప్రత్యేకతే. ఇలాంటి ప్రత్యేకత మరెవరికి సొంతం కాదు. హ్రజత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అనారోగ్యం,బాధ, నొప్పి, తల్లడింపు ఒక వైపు అయితే, జమాఅత్ యొక్క బాధలు, సమస్యలు, ప్రతి ఒక్కరి బాధ, భావాలు, ప్రతి ఒక్కరిని ఓదార్చడం, బాధను దూరం చేయడం, ధైర్యం చెప్పడం, మరోవైపు జమాఅత్ ప్రగతి, అభివృద్ధి, జమాఅత్ యొక్క విభిన్నశాఖల నివేధికలు, కార్యక్రమాలను గూర్చిన సలహాలు, సూచనలు, బాధ్యతలు. మూడవ వైపు భయంకరమైన పరిస్థితులు. ఆందోళన కర ఆలోచనలను దూరం చేయడం. నాలుగవ వైపు మనస్సు, మేధస్సు, చింతన, ఆత్మ అన్నింటిపై దైవాధిక్యమే కొనసాగింది. స్వీయ ఆలోచనలే లేకుండెను. నిజం చెప్పదలచినచో దైవేచ్ఛయే తమ ఇచ్చగా మారిపోయింది. శిరస్సు, శరీరం అన్ని అతనికే అంకితమైపోయాయి. అతనిలోనే కలిసిపోయాయి. మనస్సు ఏడ్చేది, కన్నీరు కార్చేది. కాలేయం రక్తమయ్యేది. కాని మేము ఏమిమాట్లాడము అన్ని మా దేవుడు ఇష్టానుసారమే నడుస్తాయి అన్న స్థితికి చేరుకున్నది. తమ పవిత్రమైన తండ్రి అలైహిస్సలాతు వస్సలాం గారి ఆదేశం అన్నింటిలో కనిపించేది.

మియాం బషీర్ అహ్మద్ గారు తమ ఆచరనలు, తమ నడవడిక ద్వారా ఒక వాస్తవాన్ని నిరూపించి చూపారు. ఎల్లప్పుడు ప్రాణాలను అర్పించుతూ, చిరునవ్వు చిందించేవారు, మరల ప్రాణాలను అర్పించేవారు. అర్పిస్తూనే వెళ్ళారు. చివరికి తో చివరి సారిగా తమ ప్రాణాలను అతనికి అప్పగించి తన బాధ్యతలన్నింటి నుండి స్వతంత్రను పొందారు.

(హయాతే బషీర్, పుట 6-7)

సమాప్తం

## ఆర్థిక త్యాగాల ప్రాధాన్యత:- ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారి అనుచరుల జీవిత చరిత్ర ఆధారముగా

గౌరవనీయులైనా సభాధ్యాక్షులు మరియు సభకు విచ్చేసిన అతిథులందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు. ఈ భవదీయుడు "ఆర్థిక త్యాగపు ప్రాధాన్యత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారి అనుచరుల జీవిత చరిత్ర ఆధారముగా " అనే శీర్షికపై ఉపన్యసించనున్నాడు.

అల్లాహ్ తాలా ఖుర్ఆన్ మజీద్‌లో ఆర్థిక త్యాగపు ప్రాధాన్యతను గూర్చి మరియు దాని శు భములను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపాడు:

مَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ فِيْ سَبِيْلِ اللّٰهِ كَمَثَلِ حَبَّةٍ اَنْۢبَتَتْ سَبْعَ سَنَابِلَ فِيْ كُلِّ سُنْۢبُلَةٍ مِّائَةُ حَبَّةٍ ؕ وَاللّٰهُ يُضٰعِفُ لِمَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ

అనువాదము: తమ సంపదను అల్లాహ్ ఆశయము కొరకు వినియోగించు వారిని ఒక ధాన్య బీజముతో పోల్చవచ్చును. ఒక ధాన్య బీజము ఏడు కంకులై, ఒక్కొక్క కంకి నూరు ధాన్యపు గింజలకు కారణమగును. అల్లాహ్ తనకు ప్రీతి పాత్రుడైన వానికి అధికాధికమైన ఫలితమును అందించును. అల్లాహ్ సర్వ వర ప్రదాత, సర్వజ్ఞుడు. (బఖ్రాహ్: 262)

وَمَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمُ ابْتِغَآءَ مَرْضَاتِ اللّٰهِ وَتَثْبِيْتًا مِّنْ اَنْفُسِهِمْ كَمَثَلِ جَنَّةٍۢ بِرَبْوَةٍ اَصَابَهَا وَابِلٌ فَاٰتَتْ اُكُلَهَا ضِعْفَيْنِ ۚ فَاِنْ لَّمْ يُصِبْهَا وَابِلٌ فَطَلٌّ ؕ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ

అనువాదము: అల్లాహ్ ప్రీతిని కోరుచు, తమ ఆత్మలను శక్తి వంతములను చేసుకొనుటకు (తమ సంపదను) వినియోగించువారి స్థితి ఎత్తైన ప్రదేశము నందున్న ఉద్యానవనము వంటింది. ఆ తోటపై పెనువాన కురిసినప్పుడు అది అధికాధి ఫలములను అందించెను. పెను వాన కాక మంచు కురిసినను చాలు. మీరు చేయునదంతయు అల్లాహ్ చూచును. (బఖ్రాహ్: 266)

ఈ రెండు సూక్తులలో అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా తెలిపిన విషయమేమనగా, అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చుచేయడం వలన ఎవరు కూడ ఎలాంటి నష్టాన్ని గాని, అప్రయోజనాన్ని గాని పొందరు. వాస్తవానికి వారి సంపదకు అసాధారణమైన శు భములు చేకూరును. ఏ విధముగానైతే ఒక విత్తనంను భూమిలో విత్తినప్పుడు దాని నుండి ఏడు కంకులు పుట్టుకొచ్చును. ఆ ఏడు కంకులలో ప్రతి ఒక్క కంకికి నూరు ధాన్యపు గింజలు వచ్చును అలా ఏడు వందల ధాన్యపు గింజలు వచ్చును. అంతేగాకా ఒకవేళ అల్లాహ్ ఇంకా ఎక్కువగా ఇవ్వదలచినచో అంతకు మించికూడ ఇవ్వవచ్చును. నేటి పరిశోధనలు కూడ ఒక ధాన్యపు గింజనుండి కొన్ని వందల ధాన్యపు గింజలను తీయవచ్చునని నిరూపించింది కూడ.

కావున అల్లాహ్ తాలా కూడ విశ్వాసులకు నమ్మకాన్ని కల్గిస్తున్నాడు. ఒకవేళ మీరు అల్లాహ్ ప్రీతిని కోరుతూ ఏ సత్కార్యము కొరకైన మీ ధనమును ఖర్చు చేసినచో దాని ఫలితముగా మీ ధనము ఎన్నడు తరిగిపోదు, ఎన్నడు వృధా కాదు. మీరు దేవునితో చేయునట్టి ఇట్టి వ్యాపారం కూడ వృధాకాదు, మీకు ఎలాంటి నష్టము కూడ వాటిల్లదు. పైగా మీ పనులన్ని ంటిలో అసాధారణమైన శుభములు జోడించబడుతాయి.

خدا سے وہی لوگ کرتے ہیں پیار
جو سب کچھ ہی کرتے ہیں اس پہ نثار
اسی فکر میں رہتے ہیں روز وشب
کہ راضی وہ دلدار ہوتا ہے کب
اسے دے چکے مال وجاں بار بار
ابھی خوف دل میں کہ ہیں نابکار

గౌరవనీయులైన శ్రోతలారా! ఆరంభకాలపు విశ్వాసులు ఆర్థిక త్యాగపు ప్రాధాన్యతను అర్థంచేసుకొని పైన తెల్పబడిన ఆ రెండు సూక్తులలో సంక్షిప్తముగా తెల్పబడిన ఆయా శుభముల నుండి ప్రయోజనాన్ని పొందారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సహాబా కరాం రజీయల్లాహు తాలా అన్హుంలు తమ ఆసాధారణమైన త్యాగాలు, అంకిత భావాలు, స్ఫూర్తి మరియు అమితమైన ప్రేమాభిమానాల ధ్వార అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అంకితమైపోవునట్టి స్థానాన్ని పొంది ప్రపంచంలో చిరకాలం కొరకు అసాధారణమైన ఆదర్శాన్ని నిలిపారు. అంతేగాకా తమ ఆచరణల ద్వారా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం వాస్తవానికి కూడ ఎంతో విప్లవాత్మక అద్భుతమైన చారిత్రక కాలమని నిరూపించారు. ఎందుకనగా ఈ సహాబా కరాంలే అల్లాహ్ తాలా యొక్క పిలుపును **యా అయ్యుహల్లజీన ఆమనూ కూనూ అన్సారల్లాహ్** అనగా ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ ధర్మంకొరకు సహాయకులు కండి! అనే పిలుపును వినడంతోనే మేము అల్లాహ్ ధర్మం కొరకు సహాయకులము అని ప్రకటిస్తూ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అడుగు జాడలో తమ జీవితాలనే అర్పించారు.

ఆర్థిక త్యాగపు ప్రకటన ఎప్పుడు చేసినా కూడ సహాబాలు పరుగెత్తుతూ తమ ఇంట్లో ఉన్నటు వంటి సంపదను తీసుకవచ్చి హుజూర్ (స)కు అప్పగించేవారు. ఇట్టి సత్కార్యంలో ఒకరు మరొకరికంటే ముందుండాలి అని పోటి పడేవారు. ఒక సందర్భములో హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు మరియు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు లు కూడ ఇళ్ళనుండి సంపదను తీసుకవచ్చినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఓ ఉమర్! నీవు ఏమి తీసుకవచ్చావు? అని అడిగారు. అందుకు వారు ఓ రసూలుల్లాహ్ ! నేను నా సంపదలోని సగ భాగాన్ని తీసుకవచ్చాను అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను కూడ ఆ విధముగానే అడిగారు. అందుకు వారు ఓ రసూలుల్లాహ్ ! నేను నా ఇంట్లో ఉన్న సంపదనంతయు తీసుకవచ్చాను, ఇంట్లో మాత్రం అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నామ ప్రస్తావనను వదిలి వచ్చాను అని సమాధానం ఇచ్చారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ రజి వద్ద చాల తక్కువ ఆస్థి ఉండేది. ఎంతో కష్టముగా తన భార్య పిల్లలను పోషించుకునేవాడు. కాని ఒకానొక సమయంలో ఇస్లాం కోసం చాలా ధనము కావలసి వచ్చింది. ఆ ధనమును జమా చేయడం కోసం చందాల కొరకు ప్రోత్సహించడం జరిగింది. హజ్రత్ అబ్దుల్లాహ్ రజి వద్ద ఆస్థి కొద్దిగానే ఉన్నప్పటికి మనస్సులో మాత్రం విశ్వాసం చాలా ఎక్కువగా, ఉత్సాహంగా ఉ ండెను. ఫలితముగా వారి వద్ద ఉన్న ఆస్థిని మొత్తాన్ని తీసుకవెళ్ళి దేవుని మార్గంలో ఖర్చుచేయుటకు అప్పగించారు. వారి తండ్రి వచ్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఫిర్యాదు రూపంలో ఆ విషయాన్ని ప్రస్తావించారు. అందుకు హుజూర్ (స) వారిని పిలిపించి " అల్లాహ్ తాలా నీ త్యాగాన్ని స్వీకరించాడు. కాని ఇందులో నీ తండ్రి ఆస్థి కూడ ఉన్నందున నేను దీనిని నీకు తిరిగి ఇస్తున్నాను దీనిని స్వీకరించుము" అని అన్నారు.

హజ్రత్ తల్హా రజి 17 మరియు 18 సంవత్సరాల వయస్సులో ఇస్లాంను స్వీకిరంచారు. బదర్,ఉహద్ యుద్ధాలలో తమ ప్రాణాలను అడ్డువేస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను శత్రువుల దాడుల నుండి కాపాడినారు. అంతేగాక ఆర్థిక త్యాగాలలో కూడ వారురజి ఏ మాత్రం వెనుకడుగు వేయలేదు. యుద్ధాల అవసరాల కొరకు తమ ధనమును సమర్పించుతాము అని వాగ్దానాలు చేశారు కావున ఆ వాగ్దానాలను ఎంతో పటిష్టముగా, విశ్వాస బద్ధముగా నెరవేర్చినారు. తబూక్ యుద్ధ సమయంలో కూడ ముసల్మానులు చాలా బాధలను, ఇబ్బందులను ఎదుర్కొన్నారు, యుద్ధ సామాగ్రిని సమకూర్చడం కొరకు చాలా కష్టాలను అనుభవించారు. అట్టి సమయంలో కూడ వారు చాలా మొత్తాన్ని సమర్పించారు. ఆ సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి రజికు ఫయాజ్ అనే భిరుదును ఇచ్చారు.

ఖుర్ఆన్ కరీంయొక్క సూక్తి **మినల్ మూమినీన రిజాలున్ సదఖూ మా ఆహదూల్లాహ్ అలైహి ఫమిన్ హుం మ్మన్ ఖజా నహబహు వ మిన్‌హుం హ్మన్ యన్‌తజిరు అనగా కొంత మంది దేవునితో చేసిన వాగ్దానాలను అక్షరం తప్పుపోకుండా నెరవేర్చినారు.** అవతరించినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తల్హా నీవు కూడ వారిలో ఒకరివి అని తెలిపారు. అదే విధముగా **లన్ తనాలూల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్** అనే సూక్తి అవతరించినప్పుడు ఇతరులకు ఆదర్శవంతగా నిలుస్తూ తనకు అత్యంత ఇష్టమైన బీరాఅ అనే ఖర్జూరపు తోటను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో బహుకరించారు.

హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి యుక్త వయస్సులో ఇస్లాంను స్వీకరించారు. వారు రజి చాలా పెద్ద వ్యాపారస్థులు. చాలా సంపన్నులు. కాని ఎన్నడు సంపదను ప్రేమించలేదు. ఆ సంపదను దైవ మార్గంలో ఖర్చుచేయడంలోనే తన సంతృప్తిని వెదుక్కునేవారు. ఒకసారి వారి వ్యాపార బృందం మదీనాకు వచ్చింది. ఆ బృందంలో 700ల ఒంటెలుపై గోదుమలు, పిండి, ఇతర అహార పదార్థాలు ఉన్నాయి. ఇది చిన్న విషయం కాదు. అందుకే మదీనా ప్రజలందరు ఈ విషయాన్ని గూర్చి చర్చించుకోసాగారు. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ రజి స్వర్గంలోకి మోకాళ్ళపై పాకుతూ ప్రవేశిస్తారని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా హ్రజత్ ఆయిషా రజి తెలిపారు. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ రజి వరకు ఈ విషయం చేరింది. వారు రజి వెంటనే హ్రజత్ ఆయిషా రజి సన్నిధికి చేరుకొని మీరు సాక్షిగా ఉండండి. నేను ఈ వ్యాపార సామాగ్రి మొత్తాన్ని చివరికి ఒంటెలపై ఉన్నటు వంటి త్రాళ్ళతో సహా అన్ని దైవ మార్గంలో సమర్పించుతున్నాను అని ప్రకటించారు.

వారు రజి మృతి చెందుటకు కొన్ని రోజుల ముందుకూడ 50వేల దీనారులు మరియు ఒక వెయ్యి గుర్రాలను దైవమార్గంలో సమర్పించుతున్నట్లుగా వసియ్యత్ చేశారు. ఇవియే గాకుండా ఆనాటి వరకు బద్రీ అనుచరులలో ప్రాణాలతో ఉన్న అనుచరులందరికి 400ల దీనారుల చొప్పున చెల్లించాలని వసియ్యత్ చేశారు. ఆనాటి వరకు వంద మందికి పైగా బద్రీ అనుచరులు ప్రాణాలతో ఉన్నట్లుగా చెప్పుకోవడం జరుగుతుంది. అందరు అట్టి వసియ్యత్ నుండి పూర్తిగా ప్రయోజనాన్ని పొందినట్లు తెలుస్తుంది. చివరికి హ్రజత్ ఉస్మాన్ రజి కూడ తమ భాగాన్ని తీసుకున్నట్లుగా పేర్కొనబడింది.

హ్రజత్ ఉస్మాన్ రజి 34 సంవత్సరాల వయస్సులో ఇస్లాంను స్వీకరించారు. వారు చాలా సంపన్నులు. మక్కా నుండి ముసల్మానులు ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్న తొలి రోజులలో మంచినీళ్ళకు చాలా ఇబ్బంది ఎదురయ్యేది. కేవలం ఒకే ఒక బావి (బైరే రోమా) ఉండేది. దాని నీళ్ళు చాల తియ్యగా, బాగుగా ఉండేవి. కాని ఆ బావి యూదుల ఆధినంలో ఉండేది. అతడు ఆ మంచి నీళ్ళను డబ్బులకు అమ్ముకునే వాడు. ఇటు వైపు అనుచరుల ఆర్థిక స్థితి అంత బాగా లేకుండెను. కావున వారు డబ్బులు ఇచ్చి మంచి నీళు ్ళ కొనుగోలు చేయలేక పోయారు. అందుకని హ్రజత్ ఉస్మాన్ రజి ఆ బావిని ఆ యూదుడి నుండి 20వేల దిర్హములకు కొనుగోలు చేసి ముసల్మానుల కొరకు అంకితం చేశారు.

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం కోసం ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్న తరుణంలో ఆర్థిక పరంగా చాలా ఇబ్బందులు ఉండెను. యుద్ద సామాగ్రిని సమకూర్చుకోవడానికి కూడ చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉండెను. కావున హుజూర్ (స) అనుచరులకు ఆర్థిక త్యాగం వైపు ప్రేరేపించారు. ఆ సమయంలో హ్రజత్ ఉస్మాన్ రజి 10వేల మంది సైనికులను తన ఖర్చుతో సిద్ధం చేశారు. వారి కోసం చిన్న చిన్న వస్తువులను కూడ కొనుగోలు చేసి వారిని పటిష్టం చేశారు. ఇవియే గాకుండా 1000 ఒంటెలను, 70 గుర్రాలను, ప్రయాణంలో భోజన ఏర్పాట్ల వంటి వాటి కోసం 1000 దీనారులను చెల్లించారు.

శ్రోతలారా! ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులే గాకుండా అనుచరురాళ్ళు కూడ ఆర్థిక త్యాగంలో పాలుపంచుకున్నారు. వారు తమ గుండె ముక్కలైన కుమారులను ఇస్లాం వైభవాన్ని చాటి చెప్పడానికి అంకితం చేయడమే గాకుండా తమ ప్రియమైన వస్తువులను కూడ అనగా ధనమును, ఆభరణాలను కూడ దైవ మార్గంలో ఎలాంటి మొహమాటం లేకుండా అర్పించినారు. ఉమ్ముల్ మోమినీన్ హ్రజత్ సౌదహ్ రజి గారిని గూర్చి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ విధముగా తెలిపారు. పొడుగు చేతులు గలవారు స్వర్గంలో అందరి కంటే ముందుగా నన్ను కలుస్తుంది అని అన్నారు. అనగా దైవ మార్గంలో ఖర్చు చేయువారు. దీని ద్వారా కూడ తెలియునదేమనగా దైవ మార్గంలో ఖర్చు చేయువారు అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమీపంలో, సాన్నిహిత్యంలో ఉంటారని అర్థమవుతుంది.

గౌరవశ్రోతలారా! ఈ త్యాగ స్ఫూర్తి అనుచరులు మరియు వారి అనుకరులలో ఉన్నంత కాలం ఇస్లాం మరియు ముసల్మానులు ప్రగతి పథంలో నడిచారు. అల్లాహ్ తాలా సహాయ సహకారాలు కూడ వారికి అందాయి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన 300ల సంవత్సరాల తరువాత నుండి ఒక అంధాకార కాలం ప్రారంభమైనది. దాని అంధాకారాలు 1000 సంవత్సరాల పాటు తీవ్ర రూపాన్ని దాల్చుతూనే పోయాయి. ఆం హ్రజత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం గారి భవిష్యవాణుల ప్రకారం ఇస్లాం కేవలం పేరుకు మాత్రమే మిగిలి పోయింది. త్యాగ స్ఫూర్తి కనుమరుగైంది. నిజమైన విశ్వాసం ప్రపంచం నుండి మాయమైపోయి కృతికా నక్షత్రంనకు చేరుకున్నది. అప్పుడు అల్లాహ్ తాలా ఉత్సాహం పొంగి పొర్లింది. పవిత్ర ఖుర్ఆన్‌లోని ముహమ్మద్ అధ్యాయంలో ఎంతో స్పష్టముగా పేర్కొనబడిన భవిష్యవాణి ప్రకారం **వ ఇన్ తతవల్లౌ యస్తబ్‌దిల్ ఖౌమన్ ఘరకుం సుమ్మ లా యకూను అమ్‌సాలకుం** అనగా ఓ ముసల్మానులారా! ఒకవేళ మీరు ఇస్లాం జీవనం కోసం త్యాగాలు చేయకుండా వెనుదిరిగినచో అల్లాహ్ తాలా మీకు బదులుగా మరొక జాతిని తీసుకవచ్చును. వారు మీ వలే త్యాగాల కోసం ముఖం చాటు వేసుకోరు. ఈ స్పష్టమైన భవిష్యవాణి ప్రకారం అల్లాహ్ తాలా 14వ శతాబ్ధపు ఆరంభంలో ఆ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాంను ప్రపంచంలో అవతరించారు. వారి ద్వారనే ఇస్లాం యొక్క అంతర్జాతీయ విజయం ముడిపడి యున్నది. వారు అవతరించిన సమయంలో ప్రపంచం నలువైపుల అంధాకారం, మార్గభ్రష్టంతో నిండియున్నది. అసత్య శక్తులు ఇస్లాంను బలహీన పర్చుటకు అన్ని రకాలుగా ప్రయత్నించ సాగాయి. లక్షలాది ముసల్మానులు, క్రైస్తవం మరియు ఇతర మతాల రంగును పులుము కోసాగారు. హ్రజత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తేజస్సు ద్వారా ప్రపంచ మొత్తాన్ని ప్రకాశింపజేయునట్టి ఇస్లాం ధర్మమును అంత మొందించుటకు ప్రయత్నించారు. ఇలాంటి భయానక పరిస్థితులలో ఖాదియాన్ వంటి పేరు తెలియని నగరంలో హ్రజత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియమైన శిష్యుడు, వారిపై అందరి కంటే ఎక్కువ దరూద్ షరీఫ్‌ను పంపువారు, సయ్యదినా హ్రజత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్‌ను అవతరింపజేశాడు. వారికి అల్లాహ్ తాలా ఈ శుభవార్తను అందించాడు. నీ పేరును ఎంతో గౌరవంగా గుర్తుచేసుకొను విధముగా ప్రపంచంలో వ్యాపింపజేస్తాను. ఫలితముగా చక్రవర్తులే నీ దుస్తువుల నుండి శుభములను అన్వేషించెదరు. పైగా ఈ దైవకార్యాన్ని పూర్తి చేయడం కోసం ప్రాణాలు అర్పించు, త్యాగాలు చేయునట్టి ఒక సమాజాన్ని ఏర్పాటు చేస్తాను అని శుభవార్తను అందించాడు. ఆపై అల్లాహ్ తాలా మరొక శుభవార్తను ఈ విధముగా అందించాడు. వేము ఎవరి హృదయాలను ప్రేరేపించుదుమో వారు నీకు సహాయం చేయుదురు.

ముబారక్ వో జో ఈమాన్ లాయా
సహాబసే మిలా జబ్ ముక్‌కో పాయా

సత్య స్వభావ స్ఫూర్తి కల్గినటు వంటి హ్రజత్ మౌలాన హకీం నూరొద్దీన్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు అందరి కంటే ముందుగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి బైఅత్ చేసి అహ్మదియ్యా జమాఅత్‌లో చేరినారు. ఆ తరువాత వారు తమ అసాధారణమైన స్వచ్ఛత మరియు త్యాగ సూర్తి వలన ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి గా ఎన్నికయ్యారు. వారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిదిలో ఈ విధముగా వ్రాసి పంపారు.

“నేను మీ అడుగుజాడలో నడుచుటకు అంకితమైపోయాను. నా వద్ద ఉన్నదందయు అది నాది కాదు, మీది. హ్రజత్ పీర్ వ ముర్షిద్! నేను పూర్తి స్వచ్ఛతతో తెల్పుచున్నాను. నా సంపద మరియు ధనము ఒకవేళ ధార్మిక వ్యాప్తి కొరకు ఖర్చు చేయబడినచో నేను నా జీవిత పరమార్థాన్ని పొందినవాడిని అవుతాను. ” (ఫతహ్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 36)

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని అభినందిస్తూ ఈ విధముగా లేఖ వ్రాసారు:

“ వారు ధర్మబద్ధమైన విధముగా సంపాదించిన ధనముతో ఇస్లాం వైభవాన్ని చాటి చెప్పడం కోసం వారు చేస్తున్నటు వంటి కొన్ని ధార్మిక సేవలను చూసి ఆశ్చర్యపోతున్నాను. ఆ సేవల భాగ్యము నాకు కూడ దక్కినచో ఎంత బాగుండెది. ...... వారు నా కోసం ధనమును అర్పించారు. పైగా ప్రాణాలను, గౌరవాన్ని కూడ లెక్క చేయడం లేదు.”

(ఫతహ్ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట35)

హ్రజత్ మౌలాన నూరొద్దీన్ గారి వలే ధార్మిక సేవ చేయునట్టి అనేక మంది మహోన్నతులు జమాఅత్ ఉన్నారు. వారందరి కోరిక ఆకాంక్ష కూడ ఒక్కటే.ఏదో విధముగా వారి సంపద మరియు ధనమును ధార్మిక సేవ కొరకు ఖర్చుచేసినచో బాగుండును.

ఈ విషయాన్నే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ఇలా తెలిపారు:

“నేను ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను, సుమారు ఒక లక్ష మంది నాపై మనస్ఫూర్తిగా విశ్వాసంను తీసుకవచ్చినవారు, సత్కార్యములను ఆచరించు వారు నా జమాఅత్‌లో ఉన్నారు. ...... నా జమాఅత్ సత్కార్యములలో, సామార్థ్యములలో చెందిన అభివృద్ధిని చూసినచో ఒక అద్భుతముగానే

గోచరిస్తుంది. వేలాది మంది మనస్పూర్తిగా అంకితమైపోయారు. ఒకవేళ నేడు వారితో మీరు మీ సంపదను వదిలి వేయండి అని పిలుపునిచ్చినచో వారు దైవ మార్గంలో వదిలి వేయుటకు సిద్ధముగా ఉన్నారు".

(సీరతుల్ మహ్ది భాగం 1, పుట 150, కథనము 157)

కావున అహ్మదియ్య చరిత్రలో చూసినచో ఇలాంటి అసంఖ్యామైన త్యాగాల ఉదాహరణలు మనకు కనిపిస్తుంటాయి. వారందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పిలుపుకు సమాధానంను ఇస్తూ అన్ని రకాల ధార్మిక ప్రయోజనాలను పూర్తి చేయడం కోసం తమ సర్వస్వాన్ని హుజూర్ అలైహిస్సలాం పాదాల చెంత పర్చినారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు ఒక కథనములో ఈ విధముగా పేర్కొన్నారు. ఒకానొక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు లుధియానలో ఒక ముఖ్యమైన ప్రకటనను ప్రచురింపజేయుటకు 60 రూపాయల అవసరం పడింది. ఆ రోజులలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి గొప్ప అనుచరులు హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ రజియల్లాహ్ తాలా అన్‌హు లుధియానకు వచ్చారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని పిలిపించి, ఇప్పుడు ఈ ముఖ్యమైన పని చేయవలసి ఉన్నది. కావున ఇందుకు మీ జమాఅత్ వారు ఏమైన సహాయం చేస్తారా? అని అడిగారు. అందుకు వారు హజ్రత్ ఇన్షా అల్లాహ్ తప్పకుండా చేస్తుంది అని సమాధానం ఇచ్చారు. ఆపై నేను వెళ్ళి నగదును తీసుకవస్తాను అని బయలు దేరినారు. వారు రజి వెంటనే కపూర్తలకు చేరుకున్నారు. కాని జమాఅత్‌కు చెందిన ఏ వ్యక్తికి ఏమి చెప్పకుండానే తన భార్య ఆభరణాలను విక్రయించి 60 రూపాయలను తీసుకొని మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి చేరుకున్నారు. (అస్‌హాబే అహ్మద్, సంపుటి 4, పుట97, భావం సంక్షిప్తంగా)

ఈ కథనము చాలా పెద్దదిగా ఉన్నది . మున్షి జఫర్ అహ్మద్ గారు ఈ సేవను ఒక్కరే చేశారు. జమాఅత్ సభ్యులకు ఈ విషయాన్ని తెలియజేయలేదు. కాని తరువాత ఈ విషయంను గూర్చి తెలిసినప్పుడు ఆ జమాఅత్‌కు చెందినటు వంటి మున్షి అరోడే ఖాన్ గారు సుమారు 6 నెలల పాటు మున్షి జఫర్ అహ్మద్ గారితో మీరు మమ్ములను ఆర్థిక త్యాగంలో పాల్గొనకుండా చేశారు అని మాట్లాడలేదు. ఇలాంటి అంకిత స్వభావులను హజ్రత్ మసీహ్ మౌవూద్ గారికి అనుగ్రహించబడడం జరిగింది.

హజ్రత్ అమ్మాజాన్ సయ్యాదా నుస్రత్ జహాం భేగం సాహెబా రజి గారిని గూర్చి కూడ ఇలా గలదు. వారు రజి మినారతుల్ మసీహ్ నిర్మాణం కొరకు వెయ్యి రూపాయల వాగ్దానంను వ్రాయించి, దిల్లిలో తమ పూర్వీకుల ద్వారా వచ్చిన ఇంటిని విక్రయించి ఆ నగదును చెల్లించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మినారతుల్ మసీహ్ నిర్మాణం కొరకు ప్రకటన చేయగా, హజ్రత్ మియాం షాది ఖాన్ సియాల్కోట్ రజి గారు తమ మంచాలతో పాటు ఇంట్లో ఉన్నటు వంటి సామాగ్రి మొత్తాన్ని విక్రయించగా వచ్చిన 300ల రూపాయలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధిలో సమర్పించారు. అందుకు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు హర్షాన్ని వ్యక్తపరుస్తూ ఇలా అన్నారు: "మీరు హజ్రత్ అబూబకర్ రజి ఆదర్శాన్ని నెలకొలిపారు. " ఈ మాటలు వినగానే వెంటనే వారు ఇంటికి తిరిగి వచ్చి మిగిలిన మంచాలను కూడ విక్రయించి వచ్చిన డబ్బును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అందించారు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 147)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " సియాల్కోట్‌కు చెందిన కర్ర వ్యాపారి మియాం షాది ఖాన్ గారు ఒక ధర్మకార్యం కోసం 150 రూపాయలను చెల్లించారు. మరల ఇప్పుడు మరొక కార్యం కోసం 200 రూపాయలను పంపించారు. వీరు ఎంత గొప్పగా దేవునిపై నమ్మకాన్ని పెంచుకున్నారనగా ఒకవేళ వారి ఇంట్లో ఉన్న వస్తువులన్నింటిని చూసినచో అన్ని కలిపి సుమారు 50 రూపాయల విలువ చేస్తుంద వచ్చును. వారు తమ ఒక ఉత్తరంలో ఈ విధముగా వ్రాసారు: కరువు కాటకాలు ఉన్నాయి, ప్రాపంచిక వ్యాపారంలో నష్టమే స్పష్టముగా కనిపిస్తుంది. కావున ఎందుకు ధార్మిక వ్యాపారం చేయకూడదని భావించి నా వద్ద ఉన్నటు వంటి కొంత నగదును మీకు పంపిస్తున్నాను ' ఇలా వారు వాస్తవానికి హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు చేసిన త్యాగాన్ని చేశారు." (మజ్మూఅ ఇష్తిహారాత్, సంపుటి 3, పుట 749, ప్రచురణ ఖాదియాన్ 2019)

హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు హజ్రత్ డాక్టర్ ఖలీఫ రషీదొద్దీన్ రజియల్లాహ్ అన్‌హు గారిని గూర్చి ఈ విధముగా తెల్పినారు: వారి ఆర్థిక త్యాగాలు ఏ స్థాయికి చేరాయనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వారికి మీరు జమాఅత్ కొరకు ఎంతగా త్యాగాలు చేశారనగా ఇక మీదట మీరు త్యాగం చేయకున్న పర్వాలేదు అని వ్రాతపూర్వక పట్టాను ఇచ్చారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆ కాలం నాకు ఇంకా గుర్తున్నది. గుర్దాస్ పూర్‌లో వారి (అ)పై వ్యాజ్యం నడుస్తున్నది. ఆ సమయంలో డబ్బుల అవసరం పడింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మిత్రులకు సమాచారాన్ని అందించారు. ఖర్చులు పెరుగుతున్నాయి, లంగర్ ఖానా రెండు చోట్ల కొనసాగుచున్నది. ఒకటి ఖాదియాన్‌లో మరొకటి గుర్దాస్‌పూర్‌లో. ఇవియే గాకుండా వ్యాజ్యం కూడ నడుస్తున్నది. కావున మిత్రులు ఆర్థిక సహాయం కోసం ముందుకు రండి అని పిలుపు నిచ్చారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ లేఖ హజ్రత్ డాక్టర్ ఖలీఫా రషీదొద్దీన్ రజిగారికి చేరుకోగా, దైవికంగా ఆ రోజే వారికి 450 రూపాయలు జీతం వచ్చింది. వచ్చిన ఆ జీతం మొత్తాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిధికి పంపించారు. ఒక మిత్రుడు హజ్రత్ డాక్టర్ గారికి ఈ మీ ఇంటి ఖర్చుల కోసం మీరు కొంతైన దగ్గర పెట్టుకోండి అని సలహా ఇచ్చాడు. అందుకు డాక్టర్ గారు దేవుని మసీహ్ ధార్మిక అవసరాలున్నాయని లేఖ వ్రాసారు. అలాంటప్పుడు నేను ఎవరి కోసం దాచుకోను? అని సమాధానం ఇచ్చారు.

(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 9, పుట 403)

అదే విధముగా హజ్రత్ సాహెబ్జాదహ్ పీర్ మంజూర్ అహ్మద్ గారిని గూర్చి హజ్రత్ మిర్జా అబ్దుల్ హఖ్ అడ్వకేట్ గారు ఈ విధముగా వ్రాసి పంపారు. " హజ్రత్ సాహెబ్జాదహ్ పీర్ మంజూర్ అహ్మద్ గారు యస్సర్నల్ ఖుర్‌ఆన్ ను రూపొందించారు. ఆ పుస్తకానికి చాలా ఆధరణ గలదు. ఆ కాలంలో కొన్ని వందల రూపాల ఆధాయం వారికి వచ్చేది. కాని వారు ధార్మిక సేవ కొరకు ఎంతగా తపించేవారనగా కేవలం నెలవారి ఖర్చుల కోసం 30 రూపాయలను తమ వద్ద దాచుకొని మిగిలిన ఆధాయం మొత్తాన్ని వారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారి సన్నిధికి ఖుర్‌ఆన్ కరీం మరియు ధార్మిక ప్రచార అవసరాల కోసం పంపించేవారు. 1940 తరువాత ధరలు పెరగడం వలన నెలవారి ఖర్చుల కోసం 40 రూపాయలను దాచుకునే వారు. అలా వారు ఒక సంవత్సరంలో 10,000ల రూపాయలను ధార్మిక సేవకు అందించారు. "

(అన్సారుల్లాహ్ మాస పత్రిక, రబ్వా ఏప్రిల్ 1969)

శ్రోతలారా! చాలా క్లిష్టమైన, సమస్యాత్మక పరిస్థితులలో మనో వాంచనలను త్యాగం చేయడం, దేవుని మార్గంలో అర్పించడం సాధారణ విషయం కాదు. ఇలాంటి అసాధారణ ఉదాహరణలు కూడ అహ్మదియ్య చరిత్రలో కోకొల్లలుగా ఉన్నాయి. హజ్రత్ ఖాజి ముహమ్మద్ యూసూఫ్ పేషావరి రజి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలం నాటి ఒక సంఘటనను ఈ విధముగా తెలిపారు:

" వజీరాబాద్‌కు చెందిన షేక్ కుంటుంబానికి చెందిన ఒక నవయువకుడు మృతి చెందాడు. ఆ యువకుని తండ్రి అతని శవ వస్త్రం కోసం 200 రూపాయలను జమా చేసుకున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లంగర్ ఖాన యొక్క ఖర్చులు పెరిగిపోతున్న విషయాన్ని గూర్చి లేఖల ద్వారా తెలియజేయగా, ఒక లేఖ వారికి కూడ అందినది. వారు వెంటనే తన వద్ద ఉన్న ఆ డబ్బును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు పంపించిన తరువాత ఒక లేఖను ఇలా వ్రాసారు. నా యవ్వపను కుమారుడు మృతి చెందాడు. నేను అతని జనాజ మరియు శవ వస్త్రం కోసం 200 రూపాయలను జమా చేశాను. వాటిని మీ సన్నిధికి పంపుతున్నాను. నా కుమారుడిని ఆ దుస్తువులతోనే సమాధి చేస్తున్నాను. "

(జహూర్ అహ్మద్ మౌవూద్, పుట 70-71, ప్రచురణ 30 జనవరి 1955)

హజ్రత్ యాకూబ్ అలీ ఇర్ఫానీ రజియల్లాహ్ అన్‌హు గారు ఈ విధముగా వ్రాసారు: " నేను ఆ దృశ్యాన్ని మర్చిపోలేదు. మర్చిపోను కూడ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మృతి చెంది కొన్ని నెలలే అవుతున్నాయి. ఒకరోజు బయటి నుండి నన్ను ఎవరో పిలిచారు. సేవకురాలు లేదా బాలుడు బహుశా నాతో గుమ్మం వద్ద ఎవరో నిలబడి ఉన్నారు, వారు మిమ్ములను పిలుస్తున్నారు అని చెప్పారు. నేను బయటికి వెళ్ళి చూడగా హజ్రత్ మున్షి అరోడే ఖాన్ రజి గారు నిలబడి ఉన్నారు. వారు చాలా తొందరగా ముందుకు వచ్చి నాతో కరాచలనం చేశారు. ఆ తరువాత వారు తమ జేబులో నుండి ........ రెండు లేదా మూడు పొండ్లను బయటికి తీసి నాకు ఇస్తూ వీటిని అమ్మా

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 07-14 JUL 2022 Issue No. 27-28.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

జాన్ రజికు ఇవ్వండి అని అన్నారు. ఈ విషయాన్ని తెల్పుచూ వారు ఎంతగా ఏడ్చారు అనగా ఎక్కిలు పట్టాయి. వారి ఏడుపు ఏ విధముగా ఉన్నదనగా కోతకు తీసుకవెళ్ళుచున్న మేక వలే ఉన్నది. వారు ఎందుకు ఏడుస్తున్నారో అని నేను ఆశ్చర్యపోయాను. అందుకు కారణంను అడిగి తెలుసుకోవాలనుకున్నాను. అందుకే నేను కొంత సమయం వరకు మౌనంగా నిలబడి ఉన్నాను. వారు ఏడవడం ఆపినచో అందుకు కారణంను అడిగి తెలుసుకోవచ్చునని భావించాను. .... ఆ తరువాత వారు ఏడవడం ఆపిన తరువాత, ఉపశమనం పొందిన తరువాత ఏడవడానికి కారణంను అడిగి తెలుసుకోగా వారు ఇలా తెలిపారు. నేను పేదవాడిని. కాని నాకు ఎప్పుడు సెలువు దొరికినా కూడ నేను కాలి నడకన ఖాదియాన్‌కు వెళ్ళేవాడిని. తద్వారా కొంతైన డబ్బును పొదుపు చేసి జమాఅత్ అవసరాల కోసం చెల్లించవచ్చునని భావించేవాడిని. అయినా కూడ నా ప్రయాణం కొరకు ఒక రూపాయి లేదా రూపాయి న్నర ఖర్చు అయ్యేది. నేను ఇక్కడికి వచ్చినప్పుడు సంపన్నులు జమాఅత్‌కొరకు చేస్తున్న ఆర్థిక త్యాగాలను చూసి నా వద్ద కూడ డబ్బు ఉన్నచో నేనుకూడ ఆర్థిక త్యాగాన్ని చేసేవాడిని కదా! అని ఆలోచించేవాడిని. అప్పుడు నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధిలో వెండికి బదులుగా బంగారపు నాణెములను సమర్పించవచ్చునని భావించాను. ఈ క్రమంలోనే నా జీతం కూడ పెరిగింది. ( ఆ కాలంలో వారి జీతం సుమారు 20 నుండి 25 రూపాయలకు పెరిగి ఉండవచ్చును) కావున నేను ప్రతి నెల కొంత నగదును జమా చేయడం ప్రారంభించాను. నేను అనుకున్నంత నగదు జమా చేసిన తరువాత వాటిని పౌండ్ రూపంలో మార్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిధిలో సమర్పించాలని నిశ్చయించు కున్నాను. .... పౌండ్‌ను నేను జమా చేశాను.... ఆ తరువాత మరల వారు ఏడ్వడం మొదలు పెట్టారు. అక్కడి వరకు వారు చెప్పగానే వారికి ఒక్కసారిగా మరల ఏడుపు వచ్చింది. అందువలన వారు మరల బిగ్గరగా ఏడ్చారు. చివరికి వారు ఏడుస్తూనే ఈ పదాలను చెప్పారు. అనగా పౌండ్ నా వద్ద జమా అయ్యాయి కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందారు.

ఈ స్వచ్ఛత ఎంత గొప్పదో చూడండి. ఒక వ్యక్తి చందా చెల్లిస్తాడు. త్యాగాలు చేస్తుంటాడు. ప్రతి నెలలో ఒకసారి కాదు, రెండు సార్లు కాదు మూడు మూడు సార్లు జుమా నమాజ్ సల్పడానికి ఖాదియాన్‌కు వెళ్ళుతుంటాడు. జమాఅత్‌కు చెందిన పుస్తకాలను, పత్రికలను కొనుగోలు చేస్తుంటాడు. ఒక సాధారణ జీతం ఉన్నప్పటికి , నేడు అంతకు ఎన్నో రెట్లు ఎక్కువ జీతాలను తీసుకునేవారు వారు చేసిన త్యాగాలలో 10వంతు గాని 20వ వంతుగా కూడ త్యాగం చేయడం లేదు. అతని మనస్సులో మాత్రం సంపన్నులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి బంగారంను సమర్పించుతున్నారు. నేను ఎందుకు వారి కంటే వెనుక ఉండాలి అనే కోరిక బలంగా ఉంటుంది. ఆ కోరికను నెరవేర్చుకోవడం కోసం తనకు వస్తున్న తక్కువ జీతంలోనే మరల కొంత నగదును జమా చేస్తూంటారు. కొంత కాలం వరకు జమా చేస్తూ ఉంటారు. ఆ మధ్య కాలంలో వారు తమ ఇంట్లో ఎలాంటి ఇబ్బందులను, కష్టాలను ఎదుర్కొన్నారో ఎవరికి తెలియదు. మొత్తానికి వారు వాటినన్నింటిని సంతోషంగా భరించారు. అది కూడ కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నధిలో అష్రఫీలను సమర్పించాలనే ఉద్దేశంతో. కాని అతని కోరిక నెరవేరు సమయం వచ్చే సరికి అల్లాహ్ తాలా అతడు ఏ విధమైన సంతోషాన్ని పొందాలను కున్నాడో ఆ విధమైన సంతోషం నుండి అతన్ని దూరం చేస్తాడు.

(అస్‌హాబే అహ్మద్, సంపుటి 4, పుట 74-76)

సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కు చెందిన నేటి కాలంలో ఆర్థిక త్యాగం కూడ ఒక జిహాదే. ఎందుకనగా ఆ త్యాగం లేకుండా ఇస్లాంను కాపాడుకోవడానికి లిటరేచర్స్‌ను ప్రచురించలేము, ఖుర్ఆన్ కరీంను వివిధ భాషలలో అనువాదించలేము. అనువాదించ బడిన వాటిని ప్రపంచ నలు మూలలకు వ్యాపింపజేయలేము. మిషన్ హౌజ్‌లను నిర్మించలేము, మురబ్బీలను, ముబల్లిఘ్‌లను తయారు చేయలేము. మురబ్బీలను, ముబల్లిఘ్‌లను వివిధ ప్రాంతాలకు పంపించలేము. మస్జిద్‌లను నిర్మించలేము. పాఠశాలలు, కళా శాలలను నిర్మించలేము, పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించలేము. ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు వైద్యంను అందించలేము. మానవ సేవ చేయలేము. ప్రపంచ నలు మూలల వైపు, నలు మూలలో ఉన్నటు వంటి ప్రతి వ్యక్తి వద్దకు ఇస్లాం సందేశాన్ని చేరవేయలేము. పేదల అవసరాలను తీర్చనంత వరకు ఈ ఆర్థిక జిహాద్‌కొనసాగుతూనే ఉంటుంది. కావున తమ స్థోమతను, సామార్థ్యంను అనుసరించి ప్రతి అహ్మదీయుడు ఈ జిహాద్‌లో తన వంతు గా భాగస్వామి కావలెను.” (జుమా ప్రసంగం 31 మార్చి 2006)

పాస్ హెూ మాల్ తో దో ఉస్ సే జకాత్ వ సద్కా
ఫికర్ మిస్కీ రహే తుం కో ఘమే అయ్యామ్ నా హెూ

గౌరవ శ్రోతలారా! అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. వ అన్‌ఫిఖూ ఖైరన్ ల్లి అన్‌ఫుసికుం వమన్ య్యూఖ షుహ్హా నఫ్‌సిహీ ఫ ఉలాయిక హుముల్ ముఫ్లిహూన్ (తఘాబూన్:17) అనగా తమ ప్రయోజనం కోసం కూడ ఖర్చు చేసుకోండి. కాని ఎవరి మనస్సు అయితే అత్యాశ లేకుండా ఉంటుందో వారే నిశ్చయముగా విజేయంను పొందువారు.

శ్రోతలారా! ఈ సూక్తిలో మనం మన అవసరాల కోసం ఖర్చు చేసుకోవచ్చును. దేవుడు స్వయంభుడు. అతనికి ధనము, ఆస్తుల అవసరం ఏమి ఉండదు. అల్లాహ్ తాలా మనకు దైవ మార్గంలో ఇతరు కంటే ఎక్కువగా ఖర్చు చేయు భాగ్యమును అనుగ్రహించుగాకా!, దాని ప్రతిఫలముగా మనకు ఆర్థిక త్యాగాల అనుగ్రహాలను, శుభములను అందించుగాకా! ఆమీన్.

---

(2వ పేజి తరువాత) (అంతేగాని సాధారణ సమయములో అలా జరిగి ఉండేది కాదు.)

ఒక సందర్భములో వారు తీవ్ర అస్వస్థతకు గురి అయినను, ఈ విషయము వారి అనుచరులు వారి శారీర స్థితిని బట్టి గుర్తు పట్టినను హుజూర్ (స) ఇట్లు తెల్పిరి: “ఈ రోజు నేను అనారోగ్యముగా ఉన్నా కూడ పెద్ద పెద్ద సూరాలను పఠించితిని.”

(కన్‌జూలుల్ ఆమాల్ సంపుటి 2, పుట 133, హదీస్ 4069)

తమ సమాజీకులు స్వచ్ఛమైన ఆరాధికులు కావలెనని, తమ దైవం ఎదుట భక్తితో మోకరిల్ల వలెననే అంశంపైనే వారి (స) ఆరాధనలు, దుఆలు ఉండేవి. వారి (స) అనుచరులు కూడ వారి భక్తిని గ్రహించిరి, వారి అనుబంధముతో ప్రభావితులై, వారి నడవడికను ఆదర్శముగా చేసుకొనిరి, గతంలో అన్యారాధన చేయువారందరు రాబోవు తరాల వారికి మార్గదర్శకంగా నిలుచునట్లుగా ఏకేశ్వర వాదులుగా పరివర్తనం చెందిరి. వారిలో ఒక విప్లవం ఏర్పడెను.

ఈ అంశంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: “ నేను నిశ్చయముగా తెల్పునదేమనగా, ఎటు వంటి శత్రువులైనా, క్రైస్తవులైనా, ఆర్యులైనా, మరేవరైనా వారందరు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు పూర్వము గల అరబ్ పరిస్థితులను, వారి అవతరణ తరువాత వారి బోధనల వలన , వారి నడవడిక ప్రభావం వలన మారిన పరిస్థితులను పరిశీలించినచో నిసంకోఛముగా వారి సత్యతకు సాక్ష్యమిచ్చెదరు. పవిత్ర ఖుర్ఆన్ సాధారణ రూపంలో ఆయా పరిస్థితులను ఈ విధముగా చిత్రీకరించినది. “ **యాకులూన కమా తాకులూన అన్‌ఆమ్**” (ముహమ్మద్ :13)

(జుమా ప్రసంగం, 28 డిసంబర్ 2016)

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz